**FRIENDS**
**PRAISE BAND**
Presents

# యేసే ప్రేమమయం

"I will sing
unto the Lord
as long
as I live"

Nycil
Gospel Singer

Copies :
2010 - 3000
2011 - 3000
2012 - 2000
2013 - 2000
2014 - 2000
2015 - 2000
2017 - 2000

Printed : 2017

DTP
**Nycil K.K.**

Published by :
**Friends Praise band**
Kovvur, W.G.Dist India

Copies Contact :
**K.K. Nycil,** Gospel Singer
2-6-10, Kovvur - 534 350,
W.G.Dist
Cell : 9441653899
E-mail :nycilkk@gmail.com

Designing & Printing:
**FRESH IDEAS PRINTERS**
Gallavari Street, Taal Music Backside, Gandhinagar
Vijayawada - 520003, Andhra Pradesha
7416 233444, 9491956125

అ

అంకితం నా జీవితం......... 5
అంజూరపుచెట్టు .......... 158
అందరికీ రక్షకుడు.......... 22
అన్ని కాలంబులనున్న..... 76
అమ్మా ! ఇతడే........... 107
అనుదినము ప్రభుని...... 134
అలసిన వారిని........... 163
అతి త్వరలో.............. 176
అన్ని నామములకన్న..... 209
అభిషేకమా ఆత్మాభి....... 210
అభిషేక వీరులు........... 213

ఆ

ఆరాధనకూ యోగ్యుడా.......27
ఆరాధన స్తుతి ఆరాధన... 224
ఆశ్చర్యకరుడు యేసు..... 226
ఆశతీర నా యేసు ......... 61
ఆదరణకర్తవై... ............ 78
ఆత్మ నింపుమా............105
అనందమగు ............. 139
ఆదియు నీవే..............164
ఆరాధనా....................161

ఇ

ఇదే మా స్వాగతం...........49
ఇశ్రయేలు చేయు.............94

ఈ

ఈ లోకంలో..................38
ఈషూ లాయహె...........137
ఈ చిన్న వారి.............150
ఈ గాలి వానలోన.......185

ఉ

ఉన్న వాడ అను వాడ.........44
ఉన్నత.......................101
ఊహకు అందని.......... 264

ఎ

ఎనలేని.........................70
ఎదలోమెదిలే............. 266
ఎంతగానో ................156

ఏ

ఏ పాట పాడినా..............67
ఏపాట పాడను .......... 268
ఏ చోట. .................. 68
ఏధేను తోటలో............106
ఏముఖంబు .............. 138
ఏపాటిదో................. 145
ఏ రీతి నీ ఋణం.. ...... 191
ఏ నాటిదో ఈ............182

ఒ

ఒక్కడవై .......................83
ఒక్క పుణ్య..................133

ఓ

ఓ మానవా. ................ 18
ఓ బాటసారి............ .. 159
ఓ దివినేలే.. ............. 142
ఓ మరణమా.. ........... 146
ఓహో ప్రేమమయా ...... 147
ఓ యవ్వన జనమా... ... 166

క

కలవర పడకు................39
కంటి పాపను.................42
కల్యాణ సన్నాయి.............50
కళ్యాణ రాగాల.... ....... 225
కలములతో ............... 123
కలలా ఉన్నది............ 124
కన్నులెత్తి ................. 136
కనురెప్ప పాటైన. ........ 193
కన్నీరేలమ్మా కరుణించే... 194
కాలములేదిక. ........... 255
కారు మొయిలు..............99
క్రీస్తు లోకానికి.................9
క్రీస్తు సైనికుడా.............195
క్రీస్తు పుట్టెను...............114
కోటి కిరణముల.............88
కూర్చుందును...............151
కాచి కాపాడినావు.........167

కరములు ................ 181
కొనియాడెదన్..............256
కోయిలనై నీ............... 184
కలువరి సిలువలో........ 204

**గ**

గగనాన ఓ తార.............37
గాయాలతో..................96
గాఢాంధకారములో.........248
గడ్డిపువ్వలాంటిది.........179

**ఘ**

ఘనుడవు నీవు...........183
ఘనభవదు.................247

**చ**

చేరితి ప్రభువా...............43
చేయి పట్టుకో...............169
చాటించుదాము...........187
చాలయ్యా నాకు........ .200

**జ**

జయ జెండాలు..............95
జీవనదిని...................118
జీవితమంటే ............... 177
జుంటెతేనె కన్నా.......... 197
జయం జయం ........... 212
జైజైజై యేసయ్య........... 258
జ్వలితభాను ............... 235

**త**

తండ్రీ పరమ.................26
తండ్రీ వీరేమి................108
తొలకరి వాన..................31

**ద**

దయామయా ................ 8
ద్రాక్షావల్లివి ................ 60
దొరకును ................ 116
దేవుని సన్నిధి .............. 11
దేవా నీ సాక్షిగా............ 41
దేవ దేవ దేవాది ............ 47
దేవా నిన్నుపాడే..............75
దేవా నా మొర................81
దేవా నా దేవుడవు............97
దేవరనీ......................115
దేవా దృష్టించు........... 155
దేవా నీవే.................186

**న**

నడచి రా.................... 77
నవ్వండి ................... 175
నాకెన్నో .................... 10
నామములకన్న పై. ...... 220
నా యేసు రాజ్యము ....... 14
నాలో రాగము .............. 46
నాప్రాణం సర్వం ........... 48
నాకు జీవమై................ 54
నా జీవిత గమ్యం ........ 192
నా జీవితం .................. 73
నా రాజా .................. 127
నా ప్రాణమా................ 90
నా పాప భారమ ......... 227
నాయేసయ్య నీకు ........ 140
నా యేసుతోనే............ 149
నా మంచి దేవా .......... 171
నాలో ఉన్న ఆనందం .... 189
నా జీవిత కాలమంతా.....239
నా తుది శ్వాస ........... 267
నిన్న నేడు ..................... 6
నిదుర పో.................... 28
నిశ్శబ్దం...................... 82
నీతో మాట్లాడుట ........... 19
నీ వాక్యం .................. 20
నీవే నీవే నా ............... 24
నీవుంట .................... 32
నీ కృప చాలును ......... 222
నీ కృప లేని క్షణము ..... 228
నీ మంచి చెడులు ........ 230
నీకిష్టమై ..................... 52
నీ దయలో .................. 58

నీచరణములే................ 62
నీ జీవితం.................. 63
నీవులేని రోజు ............. 71
నీవు నాతోడు వున్నా..... 233
నీవే ద్రాక్షవల్లి ............... 80
నీదు ప్రేమకు.............. 89
నీ ప్రేమయే నాకు ....... 240
నీరాజనం వందనం .......196
నీలాల కన్నుల్లో............ 98
నీ శిలువను ............. 100
నీఅడుగు................. 104
నీ ప్రేమను గూర్చి..........125
నీవే ఆశ.................. 128
నీచిత్తమే నాలో .......... 132
నీ రాజ్యం శాశ్వత ........ 253
నీతి సత్యము ............ 260
నీవే నాదేవుడవు .......... 261
నీ దయలో నేను ......... 262
నీలో నిలవాలని .......... 265
నీ పాదముల ............ 135
నీ దయలో............... 144
నీవే నీవే నన్ను.............148
నీ కోసమే నా కోసమే ... 162
నేపాడు ప్రతి ............... 55
నేనును నాయింటి ....... 246
నే బ్రతుకు దినము....... 234
నూతన పరచుము ....... 168
నీ అరచేతిలో .......... 178
నా ప్రాణమా ఏలనే. ... 199
నమ్మదగిన దేవుడా .... 203
నీ కృప నా తోడై ...... 208

ప

పరలోక ...................... 2
పరిశుద్ధ .................... 85
పక్షిరాజువలె ............. 223
పదములు చాలని ........ 109
ప్రతి క్షణం ............... 259
పాపభరిత .................... 3
పాడెదన్ స్తుతి ........... 238
పెదవులే.....................69
ప్రాణంలో. .................. 1
ప్రభు యేసు ................. 4
ప్రేమా యేసు............... 12
ప్రేమా దేవుని ............... 13
ప్రేమా స్వరూపుడా ......... 21
ప్రభువా ఈఆనందం ....... 53
ప్రేమే జగతికి ............... 84
ప్రేమా ప్రేమా ............. 92
ప్రేమామయా నా ........ 165
ప్రేమపంచే.............. 174
ప్రభు సన్నిధిలో ............ 23
ప్రియమైన యేసయ్యా.....205
ప్రభు యేసు క్రీస్తు..........219

బ

భలేవింతైనది ............... 16
బలపరచుము ............... 35
బంగారం ................. 112
బ్రతుకు బాటలో .......... 252
భజియింతుము .......... 113
బెత్లహేములో ............ 117
భారతదేశమా ప్రియ ..... 211

మ

మన పాపభారం.......... 190
మంచిని పంచే.............221
మరువలేనయా ............. 15
మహా ఘనుడవు.......... 157
మట్టివిరా వట్టివిరా ....... 172
మనిషినిచేసిన............ 160
మధుర మధురం ........... 86
మన మధ్యనే ఉన్నది ..... 254
మార్గమై ఉన్న యేసు .... 263
మాయలోకం ............... 59
మార్గముచూపుము ....... 131
మృత్యువు .................. 74
మాటే చాలయ్యా ......... 206

మానవుడా కారణ ........ 207
మధుర భావ ........... 218
మేలుకో నేస్తమా ....... 251
మేఘాలపై ............. 257

**య**

యేసు రక్షకా ............... 17
యేసోఎంత వరాల ......... 45
యేసుని నామములో ...... 51
యెహోవా మహిమ ........ 57
యెహోవా నీ నామము .. 243
యేసేనా ఆనందం ......... 87
యేసయ్యా నీ ............... 91
యెహోవా బహుమానం.. 152
యేసు రక్తమే ............. 153
యూదా ఓ................ 103
యేసయ్యా ప్రేమ.......... 170
యేసు నామమే శరణ ... 214
యేసయ్యా నామంలో ..... 215

**ర**

రారే రారే..................... 7
రాజా నీ భవనములో ...... 66
రాజులకు రాజు........... 249
రక్షకుండుద............... 120
రండియుత్సాహించి ...... 121
రోజంతా నీ పాద...... 202
రారాజు వస్తున్నాడో ...... 217

**ల**

లెక్కించలేని....................79

**వ**

వందనం ................. 129
విడువని నేస్తమా ......... 188
విడవచినావయా.......... 242
విశాలమైన .................. 29
విలువైన..................... 36
వివరించ .................... 40
విశ్వాసి ఓ................. 111
వినవా మనవి ........... 141
వందిత శుభ .............. 143

**స**

సృష్టి కర్తా .................. 25
సమయము పోనీయక... 237
సన్నుతింతు యేసు ....... 241
సుదినం .................... 30
స్తుతియించెదం ............ 56
సిద్ధపడుదాం ................ 64
స్తుతి నైవేద్యం............... 65
స్తుతించుమా ................ 72
సువార్తసునాదము........ 110
స్తుతికి పాత్రుడ ........... 130
స్తుతి మధుర గీతము .... 231
స్తుతి స్తోత్రముల్.......... 250
స్తుతించి పాడెదం ........ 154
స్తుతియు ఘనతయు..... 119
స్తోత్రము చేసెదను ....... 198
స్తోత్రగానము చేసింది .... 236
సంతోష వస్త్రం ........ 180
సంతోషమే నిండిన.... 201

**శ**

శిలువధారి ............... 102
శాశ్వతమా నీదేహం ...... 245
శతకోటి వందనాలు...... 232
శ్రీకరుండా ............... 122
శుద్ధా హృదయం ......... 173

**హ**

హల్లెలూయ హల్లెలూయ. . 33
హల్లెలూయ హోసన్న....... 34
హల్లెలూయహల్లెలూయ .. 229
హల్లెలూయ స్తోత్రం ...... 244
హల్లెలూయ ఆరాధన ...... 93
హృదయ పూర్వక ........ 126

**క్ష**

క్షణమైన గడువదు.......216

## పాట - 1

ప. ప్రాణంలో ప్రాణమా ఓదార్చే దైవమా
దేవుడా దేవుడా దారి చూపే దేవుడా
ఏ చేయూత లేని శూన్యంలో

1. ఏ తోడు లేని నాజీవితంలో నీ ప్రేమ నాకు తోడాయెనా
ఏ నీడలేని నా గమనమందు నీ జ్ఞాపకాలే ఆలంబనం
మనిషిగా పుట్టినా మచ్చలేని దేవుడా
నీ..........ప్రేమలోనే నా జీవితం

2. నీ ప్రేమ నాకు కరువైన నాడు అల్లాడి పోదా ఈ జీవితం
శిలలైన నన్ను కళతోటి నింపి మలిచావు దేవా నీ రూపుగా
ప్రేమగా జాలిగా ఆదరించే దైవమా
నీఆజ్ఞలందే నా జీవితం

## పాట - 2

ప. పరలోకమందున్న దేవుడు భువికై దిగివచ్చెను
పాపాత్ములందిరికై ఆయన ప్రాణాన్ని అర్పించెను

1. ప్రేమ జాలి నాకై చూపించెను
పాపం దోషం బాపి విడిపించెను
నాపాపం తీసెను నా భారం మోసెను
నను శుద్ధుని చేసెను

2. దయను కరుణ నాపై కురిపించాడు
మదిలో ఎదలో నాలో నిలిచున్నాడు
నాకోసం వచ్చెను నను రక్షించెను నాకై మరణించెను

## పాట - 3

ప. పాప భరిత సంద్రాన చిక్కిపోయాము
కన్నీరు కార్చినాము మన్నించుము దేవా
మా చింతలు బాపి కరుణించు ప్రభువా
ఓ ప్రభూ యేసు రావయ్యా సుందర జ్యోతిగ రావయ్యా

1. చిటికెలోనె చితికిపోయే బుడగ బ్రతుకులం
దోషాలను చేసేటి దురిత జీవులం
అహం పెరిగి అపజయాల్లో కూరుకుంటిమి
కరుణాల సారధి కరుణించవయా

2. నీప్రేమ పొందలేక బ్రతికే వ్యర్ధజీవులం
నీరూపం చూడలేని అంధ బ్రతుకులం
నీ అద్భుత కార్యాలను కానకుంటిమి
వరదాతావందనం దిగిరావయ్యా

## పాట - 4

ప. ప్రభుయేసు మనతో ఉండగా అనుదినము మనకు
పండుగ పరమందున తండ్రిని చూడగా పరవశుడై
పొంగిపోవాలిక జీవవాక్యమును కలిగిన మనము
సువార్త చాటుచు చివరకు మనము క్రీస్తుకు సాక్షిగా
సాగే మనము జ్యోతులమైనాము

1. ఓ మనిషీ నీ ఆయువు అతి స్వల్పములే
ఏ రోజది ముగిసిపోవునో నీవెరుగవులే
నీ దినములు నీటిపైన గాలిబుడగలే
నీ బ్రతుకు ఎగసిపోయే ఆవిరే కదా
స్థిరముగానే నీవు పరలోకం చేరాలిలే

2. కష్టాల కలిమినీడలో క్రీస్తుని చూడు
ఆపదలో విసుగు చెందిన భక్తుడు లేడు
ప్రభు కోసం నీవు పోరాడాలి
వధకోసం గొర్రెవు నీవని గమనించాలి
మన తండ్రైన దేవుని ఘనపరచి కీర్తించుమా

## పాట - 5

ప. అంకితం నా జీవితం అర్పింతును నా సమస్తం
పరలోకంలో నీ చెంతకు నను చేర్చుమా
దేవా .......దేవా

1. వేదనలో రోదనతో ఉన్నాను నేను
శోధనలో బాధలలో కృంగి పోయాను
మనసే అవిసిపోయింది బ్రతుకే భారమయ్యింది
నీ రాజ్యంలో నా పేరును గుర్తుండనీ

2. నీ ప్రేమకు మరిదూరం అయ్యాను నాడు
మరణాంధకారములో ఉన్నాను నేడు
మ్రానై ఎండిపోయాను మోడై మిగిలిపోయాను
నీ ప్రేమలో లేలేతగా చిగురించనీ దేవా

## పాట - 6

ప. నిన్న, నేడు ఏక రీతిగా ఉన్నవాడు విడువని దేవుడు
నా దేవుడు అబ్రహామును పిలిచిన వాడు
ఇస్సాకును ఇచ్చిన వాడు యాకోబును మార్చిన వాడు
నా దేవుడు నా దేవుడు యేసు నా దేవుడు

1. దావీదు చేసిన స్తుతులను అంగీకరించెను
ఈనాడు నా స్తుతి బలులపై ఆసీనుడాయెను
నా ప్రాణ ప్రాణుడు నా యేసు దేవుడు - అన్ని
వేళలా నాకు తోడై ఉండును

2. హన్నా చేసిన ప్రార్ధన అంగీకరించెను
ఈనాడు నా మనవులకు సమాధాన మిచ్చెను
వాగ్దాన పూర్ణుడు నా యేసు దేవుడు
ఎల్లవేళలా నాకు తోడై యుండును

## పాట - 7

ప. రారే, రారే ఓ జనులారా వేగమే రారండోయ్
సక్కనైనా బాలయేసుని సూతము రారండోయ్
పాపాలు బాపునంట రోగాలు తీర్చునంట
లోకాన పండగంట ఓ...........

1. మనుజుల పాపము బాప మహిమనే వీడాడంట
మడిసిగా పుట్టేటందుకు ధరణికి వచ్చాడోయ్
మహిమ రాజ్యమునాడు మనకీయ బుట్టెనులే
మహిమా స్వరూపుడు మరణానికి తలవొగ్గాడే

2. రాజుల రాజుగ యేసు రాజ్యమే మనకీయగను
పాపపు దాస్యమునుండి విడుదల నిచ్చుటకు
పాప భారము మోసి మరణకోరలు విరిచి
శాశ్వత జీవమునివ్వగా మరణము గెలిచాడోయ్

## పాట - 8

ప. దయామయా నరులకు తోడా
మరియ తనయా నీకు వందనం
మహిమగలా నీ రాజ్యము నొదిలి
పాపులమైన మాకొరకు భువికరుదెంచిన

1. నీ వాత్సల్యం నీ బాహుళ్యం
నీ కృప కనికరం చూపిన దేవా
నీ జ్ఞానము నీ సత్యము మాకు నేర్పుము దేవా
మరియ తనయా

2. గొరియ పిల్లగా వచ్చిన నీవు ఉగ్రరూపుడై తిరిగొస్తావని
ఆ దినమున మేము నీతో కూడా నిలిచే భాగ్యం
దయచేయుమయా

## పాట - 9

ప క్రీస్తు లోకానికి ఎందుకు వచ్చాడు
శరీర ధారిగా ఎందుకు జన్మించాడు
తెలుసుకో నీవు తెలుసుకో బ్రతుకులో అన్వయించుకో

1 పాపుల రక్షించుటకు పరిచారము చేయుటకు
ప్రవచనాల నెరవేర్పుకు పరలోక వార్త ప్రకటనకు
నశించినది వెదకుటకు సత్యము ప్రకటించుటకు
శరీర ధారిగా అవతరించెను అపవాది క్రియలను
లయము చేయను క్రీస్తు లోకానికి అవతరించెను

2. లోక పాపమును మోసి లోబడుటను నేర్పించి
సమస్తమును తెలియ జేసి తండ్రి చిత్తము నెరవేర్చి
లేఖనాల నెరవేర్పు సత్యముకై సాక్ష్యమీయ
శరీర ధారిగా అవతరించెను మంచి కాపరై
ప్రాణమును వీడెను

## పాట - 10

ప. నా కెన్నో శ్రమలు వచ్చినా బ్రతుకు భారమైపోయినా
నీ ఆత్మతో నను నింపితివి నీ ఆదరణలో పెంచితివి
నీ ప్రేమతో నన్ను కాచితివి

1. ఎన్ని మారులు నేను పడిపోయినా
నిన్నెన్నో మార్లు నే దూషించినా
కొంతైనా నాపై విసుగక
నీసన్నిధిలో స్థిరపరచితివి

2. బలహీనతలో నేనుకృంగిపోయినా ఇరుకులో ఇబ్బందిలో
కుమిలిపోయినా నా బాదలు కొరతలు నీవు తీర్చి
నీ ప్రేమ కౌగిలిలో నను దాచితివి

## పాట - 11

ప. దేవుని సన్నిధిలో సంపూర్ణ సంతోషం
ఆ సిలువ నీడలో సంపూర్ణ క్షేమము
నా యేసులో దొరుకునులే నిత్య జీవము
నా క్రీస్తులో దొరుకునులే నిత్యానందము

1. రాజులను అధికారులను నమ్ముకొనుట కంటే
నా యేసుని నమ్ముటలో నా జీవిత ధన్యకరం
నా యేసు సన్నిధి అదే నాకు పెన్నిధి
తోడుగా నీడగా నను నడిపించునులే
జీవము జీవ కిరీటము నా యేసులో దొరుకునులే

2. కునుకడు నిద్రపోడు నా దేవుడు ఎన్నడూ
కంటికి రెప్పవలే నను కాచి కాపాడును
నా మంచి కాపరి నా యేసయ్యా
నీవే నా ఊపిరి నా మెస్సయ్యా
కరువైనా కారు చీకటైనా భయమిక లేదులే
కరుణించి తన కృపజూపి నను నడిపించునులే

## పాట - 12

ప. ప్రేమ యేసు ప్రేమ నా యేసు నాధుని ప్రేమ
వర్ణింప తరమా వివరింపతరమా నాయేసు నీ దివ్య ప్రేమ
తల్లి తండ్రులకన్నా బంధుమిత్రులకన్నా ప్రేమించె
నా యేసు ప్రేమా నన్ను కరుణించె నాక్రీస్తు ప్రేమ

1. దారి తప్పిన నన్ను దరి చేర్చుటకై
వెంటాడి వెంటాడి దరిచేర్చు ప్రేమ
పాపినైన నన్ను శుద్ధునిగ చేయ రక్తమును కార్చిన ప్రేమ
నాకై కల్వరిలో బలియైన ప్రేమ

2. సియోను నగరిలో సీయోను రాజుతో
పరలోక పౌరునిగా నివసింప జేయ
దివినుండి భువివరకు దిగివచ్చినావా
శిలువ మరణము వరకు తగ్గించుకొనగా
నిత్య రక్షణ నిచ్చినావా నన్ను నీ సొత్తుగా చేసినావా

## పాట - 13

ప. ప్రేమ దేవుని ప్రేమా శాశ్వతమైనది మత్సర పడనిది
డంబములేనిది ప్రేమా దేవుని ప్రేమా
1. శోధన కాలమునా వేదన పాలైనా
కాదనక వెంటాడునది కలుషములన్నీ కడుగునది
కన్నీటిని తుడుచునది మన కన్నీటిని తుడుచునది
2. ప్రభు యేసు క్రీస్తు బోధించినది ప్రవక్తలందరూ
ప్రవచించినది పాపపు స్త్రీని మన్నించినది
త్యాగానికే ఆదర్శమైనది పరిపూర్ణమైనది ఇహపరములలో
3. అదిగదిగో కనబడుచున్నది అదియే కల్వరిగిరి
లోక పాపములు పరిహరించుటకు ప్రేమతో క్రీస్తుని
శరీరము పాపయాగపు బలిపశువై సిలువలో వ్రేలాడినది
తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక
వీరల క్షమించమని వేడినది ప్రేమ

## పాట - 14

ప. నా యేసు రాజ్యము అందమైన రాజ్యము
అందులో నేను నివసింతును
సూర్య చంద్రులు అక్కరలేని రాజ్యం ప్రభు క్రీస్తే
వెలుగై ఉన్న రాజ్యం
1. అవినీతియే ఉండని రాజ్యము ఆకలి దప్పికలు లేని
నిత్యరాజ్యం ఇక కరువు,కష్టం వ్యాధి,బాధ లేని రాజ్యం
ఇక,లంచం,మోసం,మోహం,ద్వేషం లేని రాజ్యం

2. హల్లేలూయా  స్తుతులున్న రాజ్యం
యేసే సర్వాధిపతియైన సత్య రాజ్యం
ప్రేమ,శాంతి,సమాధానం,నిత్యం ఉన్న రాజ్యం
నీతి,న్యాయం,ధర్మం,సంతోషం ఉన్న రాజ్యం

**పాట - 15**

ప. మరువలేనయా నీదువేదనా సిలువవేదనా

1. పాపినైన నన్ను గావ శాప రూపివై
పావనుండ సిలువలోన మరణమైతివా
జీవజలము నాకొసంగ చేదుచిరకను
ప్రేమ తోడ త్రాగినావా  నావిమోచకా

2. రుధిరము స్వేదములు కలిసి కారునంతగా
తండ్రి సన్నిధానమందు వేడినావయా
పాడలేను దేవనీ త్యాగగీతిక
వేడుకొందు నీదు పాదములను వీడక

3. నాదు హృదయమందు నీ ప్రేమరూపము
చెరిగిపోదు మాసిపోదు జీవితాంతము
ఓడిపోయి జీవితాన నిన్నుచేరితి
ఆత్మ శక్తి నొసగి నన్ను చేరదీయుమా

**పాట - 16**

ప. భలే వింతైనదీ జీవితం ఇల యేసునకే అంకితం
విలువైన ప్రాణం ఆ దేవునీ వశం కలువరి శ్రమ ప్రేమకై స్తోత్రం

1. నా మదిలో నీ కోసం ఒక స్థలముందిలే
ఏ జగమైనా ఎద నింపలేదులే
మదిలో ఉన్న ఆశతీరు నీ మాటవల్లే

**పాట - 17**

ప. యేసురక్షకా శతకోటి స్తోత్రం  జీవనదాతా శతకోటి స్తోత్రం
భజియించి పూజించి ఆరాధించెదను

1. సౌర్యుడు నా ప్రాణ ప్రియుడు నన్ను రక్షింప
నరరూపమెత్తాడు ఆశిల్వమోసి నన్ను స్వర్గలోకం
ఎక్కించాడు చల్లని దేవుడు నా చక్కని యేసుడు
2. పిలిచినాడు నీవేనాసొత్తన్నాడు ఎన్నటికినీ ఎడబాయనన్నాడు
తనప్రేమ చూపనాకు నేలదిగినాడు
నా సేద దీర్చి నన్ను జీవింపజేసాడు

**పాట - 18**

ప. ఓమానవా నీపాపం మానవా
యేసయ్య చెంతచేరి నీబ్రతుకు మార్చవా
పాపములోనే బ్రతుకుచున్నచో చెడును నీ దేహము
పాపములోనే మరణించినచో తప్పదు నరకము
1. ఎంతకాలము పాపములోనే బ్రతుకుచుందువు
ఎంతకాలము శాపములోనే కొట్టబడుదువు
ఎంతకాలము వ్యసనపరుడవై తిరుగుచుందువు
ఎంతకాలము దుఖ:ములో మునిగియుందువు
యేసుని నమ్మి పాపము నుండి విడుదల పొందుము
యేసయ్య తన రక్తముతో నీ పాపముకడుగును.
2 ఎంతకాలము దేవుని విడిచి తిరుగుచుందువు
ఎంతకాలము దేవుడు లేక బ్రతుకుచుందువు
ఎంతకాలము దేవుని మాటను ఎదిరించెదవు
ఎంతకాలము దేవుని నీవు దుఖ:పరతువు
యేసయ్యే నీ పాపము కొరకు ప్రాణము పెట్టెను
యేసయ్యే నిన్ను రక్షించి పరమున చేర్చును

**పాట - 19**

ప. నీతో మాట్లాడుట నేర్పయ్యా
నిను ఘనపరచుట నేర్పయ్యా నీ ఉపకారములను
మరువకుండ స్తుతియింప నేర్పయ్యా...

1. కనులుండియు పలుమారులు నినుచూడక నేనుంటిని
ఆత్మీయకన్నులను నాకుదయచేయుము యేసయ్య
2. నినునమ్మియు ఇహమందున నిన్నువిడచి నేనుంటిని
ఆత్మీయ జీవితము నాకుదయచేయుమో యేసయ్యా..

## పాట - 20

ప. నీ వాక్యం నాదీపం నన్ను నడిపించెను
నీ వాక్యం నాజీవం నన్ను బ్రతికించెను
నా బాధలో నావేదనలో నెమ్మది నాకిచ్చెను
నా శోధనలో నావేదనలో నెమ్మది నాకిచ్చెను ...
1. అడుగు అడుగునా శోధనలే ఎటు వెళ్ళినా వేదనలే
దేవా కృపచూపితివే ప్రభువా కరుణించితివి
2. తల్లిదండ్రులే విడచిననూ బంధుమిత్రులే మరచినను
దేవా దరిచేర్చితివే ప్రభువా ఆదరించితివే...

## పాట - 21

ప. ప్రేమా స్వరూపుడా నాయేసయ్యా
నా పూర్ణ ఆత్మతో నీప్రేమ పాడెద
ఆహా... హల్లెలూయా ఓహో.... హోసన్నా .....
1. పాపమే శాపమై ఆ.... నేమోయుచుండగా
నా స్థితి చూసి భువికి ఏతెంచితివే.....
నీదు ప్రేమా ఇది యేసు నీదు జాలి ఇదీ .....
2. నూతన మార్గంలో .... హా ..... నేజీవించగా
శాశ్వత రక్షణ దయచేసితివే..... నీదు

## పాట - 22

ప. అందరికీ రక్షకుడు యేసుదేవుడు
అందరికీ కావాలి యేసురక్షణ
పేదోళ్ళమి గొప్పోళ్ళమి అందరికీకావాలి యేసురక్షణ

1. ఎన్నెన్నో కష్టాలు ... తొలగిపోవును
ఎన్నెన్నో నష్టాలు ... విడిచిపోవును
యేసుద్వారనే ప్రభుయేసు ద్వారానే....

2. ఎన్నెన్నో పాపాలు తొలగిపోవును
ఎన్నెన్నో రోగాలు విడిచిపోవును యేసు...

**పాట - 23**

ప. ప్రభు సన్నిధిలో ఆనందమే ఉల్లాసమే అనుదినం
ప్రభు ప్రేమలో నిస్వార్ధమే వాత్సల్యమే నిరంతరం
హల్లేలూయా హల్లేలూయా ఆమెన్ హల్లేలూయా

1. ఆకాశముకంటే ఎత్తైనది మనప్రభుయేసుని కృపాసన్నిధి
ఆసన్నిధే మనకు జీవమిచ్చును గమ్యమునకు
చేర్చి జయమిచ్చును

2. దు:ఖించువారికి ఉల్లాసవస్త్రములు ధరియింప జేయును
ప్రభుసన్నిది నూతనమైన ఆశీర్వాదముతొ
అభిషేకించును ప్రేమ నిధి

**పాట - 24**

ప. నీవే నీవే నాసర్వం నీవే సమస్తము నీవే
నీవే నీవే నాజీవం నీవే సహాయము నీవే
నీ స్నేహం కోరి ఎదురు చూస్తున్నా

1. అనుక్షణం నిను చూడనిదే క్షణమైనా వెడలనులే
హృదయములో నీకోసమే నిను గూర్చిన ధ్యానమే
అణువణువున ఎటుచూచిన నీరూపము మది నిండెనే
నీ స్నేహం మది కోరెనే

2. ఒంటరినైన నీ స్పర్శలేనిదే బ్రతుకే లేదులే
అనుదినం నీఆత్మలో నినుచూసే ఆనందమే
అణువణువున ఎటుచూచిన నీరూపము మది నిండెనే
నీ స్నేహం మది కోరెనే

## పాట - 25

ప. సృష్టికర్తా యేసుదేవా సర్వలోకం నీ మాట వినును
సర్వలోకానాధా సకలంనీవేగా సన్నుతింతును అనునిత్యము

1. కానాన్ వివాహములో అద్భుతముగా నీటిని
ద్రాక్షారసము చేసి కనలేని అంధులకు చూపునొసగి
చెవిటి మూగల బాగు పరచితివి నీకసాధ్యమేదీ లేనే
లేదు ఇలలో ఆశ్చర్యకరుడా గొప్పదేవుడవు సర్వ
లోకానాధా సకలం నీవేగా సన్నుతింతును అనునిత్యము

2. మృతుల సహితము జీవింపచేసి మృతినే గెలిచితిరిగి
లేచితివి నీ రాజ్యములో నీతోవసింప కొనిపోవా త్వరలో
రానుంటివే 'నీ కసాధ్యమేదీ'

## పాట - 26

For his eye is on the sparrow
oh...oh....and i know he watches me

ప. తండ్రీ పరమతండ్రీ నీవే మా ప్రియ తండ్రీ
నీవే సమస్తం రక్షణకేడెం ఆశ్రయస్థానం రక్షణశృంగం

1. కష్టకాలములో ఆదరించునాధా కృంగినవేళలో ఆదుకొనుదేవా
నా హృదయముతో స్తుతియించెదను నీకృపనిరతం
తలపోయుదును కరములెత్తి స్తుతియించెదను

2. ఊహించలేని ఈవులనొసగి కంటిపాపలా కాపాడు
తండ్రీప్రేమతో పిలిచి స్థిరపరచితివి విడువని కృపతో
ఆదరించితివి కలువరి నాధా స్తుతియించెదనూ

## పాట - 27

ప. ఆరాధనకూ యోగ్యుడా నిత్యము స్తుతియించెదను
నీ మేలులనూ మరువకనే ఎల్లప్పుడు స్తుతిపాడెదను
ఆరాధనా (4) నీ మేలులకై ఆరాదనా నీ దీవెనకై

1. దినమెల్ల నీ చేతులుచాచి నీకౌగిలిలో కాపాడుచుంటివే
నీ ప్రేమ నీజాలి నీకరుణకై నాపూర్ణ హృదయముతో
సన్నుతింతును ఆరాధనా ఆరాధనా
నీ ప్రేమ కై ఆరాధనా నీ జాలికై ఆరాధనా
2. ధనవంతులుగా చేయుటకూ దారిద్ర్యతననుభవించినావు
హెచ్చించి ఘనపరచిన నిర్మలాత్ముడా
పూర్ణాత్మ హృదయముతో సన్నుతింతును ఆరాధనా 4
నీ కృప కొరకై ఆరాధనా ఈ స్థితి కొరకై ఆరాధనా

## పాట - 28

ప. నిదురపో మాఅయ్య చిన్ని యేసయ్యా
కలతలను మోసినీవలసినావయ్యా జో......
1. ఆకశమ్మున చంద్రుడదిగో నిదురించే
గొర్రెపిల్ల తల్లిఒడిని నిదురించే
నినుగన్న మరియమ్మ నిదురించెనో అయ్య
జోసఫ్ జ్ఞానులు ముందే నిదురించిరి
2. పాపులను రక్షింప పయనమై వచ్చిన
నీ కన్ను పాపలకు నిదురరాదా
ఆ నిదురనంతటినీ దీనులకు అందించి నందుకే
నీకనుల నిదురలేదా ఒక్క నిమిషము నీవు
నిదురించుమోఅయ్య జీవితాంతము మమ్ము మేల్కొపగా

## పాట - 29

ప. విశాలమైన లోకమా ఇకనన్ను వేధించకుమా
అశాశ్వతమైన దేహమా ఇకనన్ను శోధించకుమా
భ్రమలో తిరిగితి శ్రమలో ఒరిగితి అలసితి నేను సొలసితి
నీలో ఇకనన్ను శోధించకుమా ఇకనన్ను వేధించకుమా
1. కరుణించు దేవా శరణంటి రావా నలిగితి లోలోపల
విరిగిన మనసే అర్పింతు నీకే నన్నుత్రోసి వేయకుమా

2. ఓ ప్రేమ మూర్తి నాదివ్యదీప్తి నను నీవు కరుణించవా
నీ చేయి చాపి నను చేరదీసి చిరజీవ మందిచవా

## పాట - 30

ప. సుదినం సర్వజనులకు సమాధానం సర్వజగతికి ప్రభు
యేసుని జననమానాడు వికసించెను మదినీ నేడు

1. చీకటి మరణంబుల మయము ఈమానవ జీవిత మార్గం
పరముకు పదమై అరుదెంచె వెలుగై యేసుడు ఉదయించె

2. కన్నీటితో నిండిన కనులకు ఇడుములనన్నిటినీ తుడువను
ఉదయించెను కాంతిగ నాడు విరజిమ్మెను శాంతిని నేడు

3. వచ్చెను నరుడుగా ఆనాడు తెచ్చెను రక్షణ ఆనాడే
త్వరలో వచ్చును ఆతేడు స్థిరపరచుమా ఇక ఈనాడు

## పాట - 31

ప. తొలకరి వానా దీవెనలు కురిపించు వానా
పరిశుద్ధాత్మ వానా ప్రభు వర్షించు నీ జీవితానా

అ॥ప. అది నూతన పరచును ఫలియింప చేయును
సమృద్ధి నిచ్చును సంతోషపరచును

1. ఎడారివంటి బ్రతుకును సారముగా చేయును
జీవజలముతో నింపి జీవింప చేయును
ఆకు వాడక ఫలమిచ్చునట్లు సమృద్ధితో నింపును

2. సత్య స్వరూపి శుద్ధాత్మా నీలో వశియించును
పాప బ్రతుకు తొలగించి నూతన జీవిత మిచ్చును
యేసుకొరకు నిజసైనికునిగా సజీవ సాక్షిగ నిలుపును

## పాట - 32

ప. నీవుంటే నాకు చాలుయేసయ్యా
నీవెంటే నేను ఉంటానేసయ్యా
నీ మాట చాలయ్యా నీ చూపుచాలయ్యా
నీ తోడు చాలయ్యా నీనీడ చాలయ్యా

1. ఎన్ని బాధలున్ననూ ఇబ్బందులైననూ
ఎంత కష్టమొచ్చినా నిష్ఠూరమైననూ
2. బ్రతుకు నావ పగిలినా కడలి పాలైననూ
అలలు ముంచివేసినా ఆశలు అణగారినా
3. ఆస్తులన్నీ పోయినా అనాధగా మిగిలినా
ఆప్తులే విడనాడినా ఆరోగ్యం క్షీణించినా
4. నీకు ఇలలో ఏదియూ లేదు అసాధ్యము
నీదు కృపలో నాకేదియూ కాదిలసమానము

## పాట - 33

ప. హల్లేలూయా హల్లేలూయా పాడనా హల్లేలూయా
ప్రభునే స్తుతించి ఆత్మలో ధ్యానించి తాళాలే మ్రోగించి
సంతోషం పొంగించి మరణంగెలిచిన యేసయ్యకే
1. ఈ ఘోర పాపులకై భువికేంతెచెను
భువికే శాపమైన ధు:ఖాన్ని బాపెను
కొరడా దెబ్బలొందిస్వస్థత నిచ్చెను ప్రాణాన్ని బలిచేసి
మోక్షము నొసగెను రక్త ధారలు నాకై కార్చెనే
2. నమ్మకమైన వాడు ఫలములు పొందును రానై ఉన్నవాడు
త్వరగా వచ్చును – మేఘాల బండిపై నను గొనిపోవును
వధువుగ నన్నుచేసి తానే వరుడగున్ ఆ బంధం
యుగయుగములు నిలుచులే

## పాట - 34

ప. హల్లెలూయా హోసన్నాహో..
జయ జయ విజయమహో..
వ్యూహిత సైన్యమహో సమభీకర రూపిణహో
మనసున భావమా మదినిలా ధ్యానమా సుమములా
హారమా పరిమళ హొమమా

1. జన్మతో పాపిని నా క్రియలతో దోషినైతి
మరువని మమకారం సిలువలో ఆప్రేమ త్యాగం
ఆ జీవం సంపూర్ణం నా జననము పరిపూర్ణం
ఆత్మలో హర్షమా నీ మహిమలో తేజమా
నీతియు మహిమయు కలిగెగా క్రీస్తులో
కరుణయు కృపయును విరిగ దొరికెనిలలో

2. అనుదిన జీవితం మా అనుక్షణ బలియాగం
అమరుని అనురాగం దైవాత్మ పూర్ణాభిషేకం
వాక్యమే ఆధారం రక్తమే పరిహారం

**పాట - 35**

ప. బలపరుచుము స్థిరపరచుము నా ప్రార్ధనకూ
బదులీయుము లోకాశలవైపు చూడకుండా లోకస్తులకు
జడయకుండా నీ కృపలో నేను జీవించుటకు

1. నా మాటలలో నా పాటలలో – నీ సువార్తను
ప్రకటించెదను నేనడచు దారి ఇరుకైననూ నే నిలచు
చోటు లోతైననూ నే జడియక నిను కొలుతును

2. ధ్యానింతును కీర్తింతును – నీ వాక్యమును అనునిత్యము
అపవాది నన్ను శోధించినా – శ్రమలన్నీ నాపై
సంధించినా నే జడియక నిను కొలుతును

**పాట - 36**

ప. విలువైన ప్రేమలో వంచన లేదు
కల్వరి ప్రేమలో కల్మషం లేదు
మధురమైన ప్రేమలో మరణం లేదు
శాశ్వత ప్రేమలో శాపం లేదు
యేసయ్య ప్రేమలో ఎడబాటు లేదు
అద్భుత ప్రేమలో అరమరిక లేదు

1. వాడిగల నాలుక చేసిన గాయం
శోధన సమయం మిగిల్చిన భారం
అణచివేయబడెను ఆశ్చర్య ప్రేమలో
నిలువనీడ దొరికెను నిజమైన ప్రేమలో
2. నా దోషములను మోసిన ప్రేమ నాకై శిలువను కోరి ప్రేమ
పరిశుద్ధ పాత్రగా మార్చిన ప్రేమ
ఆశీర్వదించిన ఆత్మీయ ప్రేమ.

## పాట - 37

ప. గగనాన ఓ తార కనిపించె జ్ఞానులకు యేసు పుట్టుకను
ప్రకటించుచు దివ్య మహిమతో జన్మించే రారాజు
మన హృదయాలు వెలిగించే ఈ రోజు
1. సర్వోన్నతుడైన దేవునికే మహిమ భువిపై మనకు
సమాధానము అని ప్రకటించిరి దూత గణములు
ప్రవచనవాక్కు నెరవేర్పుగా
2. మానవుల యెడల మన తండ్రి ప్రేమ నెరవేర్చుటకై
భువికేతెంచే దేవ దేవునికి ఏకైక కుమారునిగా
తండ్రి చిత్తమును జరిగించగా

## పాట - 38

ప. ఈ లోకంలో జీవించెదను నీ కొరకే దేవా
నా ప్రియ యేసూ నాకులేరు ఎవ్వరూ నీలా
ప్రేమించేవారు నీవే నా ప్రాణ ప్రియుడవు
1. తల్లి తండ్రి బంధువులు నన్ను విడిచి పోయినా
విడువనని నాకు వాగ్ధానమిచ్చావు ఎంతో లోతైనదీ
నీప్రేమ నిన్ను విడచి నే బ్రతుకలేను
3. అరచేతిలోనే నన్ను చెక్కుకొంటివే
నీ కంటి పాపలా నన్ను కాయుచుంటివే
నీ దృష్టిలో నేనున్నాగా ఇలలో నేజడియను

## పాట - 39

ప. కలవరపడకు కన్నీళ్ళు రానీయకు గతమే వెతకకు
గాయాలనే రేపకు తొందర పడకు సహనాన్ని పోనీయకు
వాక్యము విడువకు వాగ్ధానములను నీవు మరువకు

1. పగవాడు ఎపుడూ తన మూర్ఖపు తలపులలో
హింసను ద్వేషమునే యోచించును
ఏదినీవు విత్తెదవో అదే నీవు కోసెదవు
ఏది ఆలోచించెదవో అదే పొందెదవు

2. నీలోని కోపం నిన్నే దహియించును
ఎన్నో జగడములకు తావిచ్చును
ప్రేమ మూర్తినీకోసం సిలువలో మరణించగా
ఆప్రేమ సారాంశం గ్రహియించవా

## పాట - 40

ప. వివరించలేనివి దేవుని కార్యములు
వర్ణించగలమా దేవుని మహత్యములు
ఆహా ఎంత ఆశ్చర్యం ఓహెూ ఎంత అద్భుతం
కొనియాడెదం కీర్తించెదం ప్రభుయేసు కార్యములన్

1. ఐగుప్తునుండి ఇశ్రాయేలీయులను విడిపించినవాడు
ఎర్రసంద్రమును ఆరిన నేలగా చేసినవాడు
శత్రు సైన్యములను చెదరగొట్టెను బానిసత్వము నుండి
విడిపించెను దేవుని కార్యములు ఆలస్యమైనా ఆశ్చర్యమే

2. అరణ్యములలో మార్గమును చూపించి
నడిపించినవాడు ఎడారులలో నదులను ఏర్పరచి
ప్రవహింప జేయువాడు కానాను ఊరిలో నీళ్ళు
ద్రాక్షారసమాయెను తన మహిమను బయలు పరిచెను
దేవుని కార్యములు ఆలస్యమైనా ఆశీర్వాదమే

## పాట - 41

ప. దేవా నీ సాక్షిగా నేనుండట ఈ మంటికి భాగ్యము
జాలిగా మనుజాళికై కలువరిలోని ఆ యాగము

1. నాలాంటి నరమాత్రుని చేరుట నీవంటి పరిశుద్ధుని
కేలనో ఏ మేధావికీ విదితమే కాదిది కేవలం నీ కృపే
దీనికాధారము ఈ సంకల్పమే నాసౌభాగ్యమే
నా బ్రతుకంతా కొనియాడుట

2. నా ఊహకందని మేలుతో నా గుండెనిండింది ప్రేమతో
నా కన్నీటిని మార్చి పన్నీరుగా నాట్యము చేయు
అనుభవమిచ్చావుగా ఈ శుభవార్తను చాటు సందేశము
నేను ఎలుగెత్తి ప్రకటించెదా

## పాట - 42

ప. కంటి పాపను కాయు రెప్పలా నను కాచెడి యేసయ్యా
చంటి పాపను సాకు అమ్మలా దాచెడి మా అయ్యా
నీవేగా నీడగా తోడుగా నీతోనే నేనును జీవింతు
నీకన్నా మిన్నగా ఎవరయ్యా నాకు నీవే చాలయ్యా

1. మార్పులేని మత్సర పడని ప్రేమ చూపించినావు
దీర్ఘకాలం సహనము చూపే ప్రేమ నేర్పించినావు
ఇది ఎవరూ చూపించనీ ప్రేమా ఇదిలాభం ఆశించనీ
ప్రేమా ఇది ఎవరూ ఎడబాపనీ ప్రేమా
ఇది మరణం వరకూ కరుణను చూపిన ప్రేమా

2. డంభము లేని హద్దులెరుగని ప్రేమ చూపించినావు
నిర్మలమైన నిస్వార్ధప్రేమను మాపై కనుపరచినావు

## పాట - 43

ప. చేరితి ప్రభువా నీసన్నిది పూజలు చేయగా నాపెన్నిది
పాడి స్తుతింతును నీదివ్య నామం వరములు చిందే
ఈ దివ్య బలిలో

1. చీకటి ముసిరిన బ్రతుకులలో వేదన నిండిన ఎడదలలో
వెలుగునునింపే జ్యోతివినీవు నీకృప మాపై ప్రసరించు దేవా
2. శోధన బాదలు కలిగినవేళ నీశిలువే మా ఆశ్రయ దుర్గం
నూతన బలమును ఒసగుము దేవా నీ కనుసన్నల
దాచుము ప్రభువా

## పాట - 44

ప. ఉన్నవాడా అనువాడా అల్ఫా ఓమేగా ఆదిఅంతమా
ఆరాధనా నీకే స్తుతి ఆరాధనా నీకే
1. ఇరుకులో విశాలత దయ చేయువాడా
అంధకారమందునా వెలుగునిచ్చువాడా
అద్వితీయుడ నీవే ఆరాధ్యదైవము నీవే
2. పాపిని పరిశుద్ధునిగా చేయువాడా
దు:ఖమును ఆనందముగా మార్చువాడా
జీవదాతవు నీవే దీర్ఘశాంతము నీవే

## పాట - 45

ప. యేసో ఎంత వరాల మనసో నీది
సిత్రా సిత్రాలుగా ఇన్నానయ్యా ఊసూ
ప్రభువా హైలెస్సో నీ మహిమే హైలెస్సో
1. గాలి వానొచ్చి నడియేటిలోనా నావ అల్లాడగా
నీవే కాపాడినావే హో.........
కంట జూడంగా గాలాగిపోయే అలలేసల్లారెనే మహిమ
సూపించినావే నిన్ను పొగడంగా నేనెంతవాడ
నీటి మడుగుల్లో సేపంటివాడా నాదారి గోదారిలో
బతుకే హైలెస్సో యేసో పలికే నీ దాసో ......
2. దిక్కు లేనట్టి దీనార్తులంటే నీవు కురిసేదయా
నాడే తెలిసిందయా ఓ.....
జంతు బలులిచ్చే మూఢాత్ములంటే నీలో కరిగేసొదా

కరుణే ఎదజల్లగా నీవే రేవంటా ఏనావకైనా
నీవే కడలంటా ఏ వాగుకైనా ఉప్పొంగు నీ ప్రేమలో
నడిసే హైలెస్సో... మడిసే నీ దాసో

**పాట - 46**

ప. నాలో రాగము సాగే ధ్యానము జీవన మార్గము భావన
సంగీతము కోరిన హృదయములో జీవము
మారిన మనసుల్లో ఉజ్జీవము
ప్రేమ స్వరూపుని నామము

1. నా స్వరము నా సర్వస్వము నీకే దేవా
నా మదిని నీకు గుడిగా చేసాను దేవా
నా చెంతను నీవుండగా నాలో పలికే రాగం
ఆనాదం గీతాలే నాలో జీవం పలికించే ....

2. లోకాన అన్నీ వ్యధలే భారాలే దేవా
గాఢాంధకారమైన శాపాలే దేవా
నాఅనుదిన పయనములో వెలిగే దీపం నీవై
ఆ వెలుగుకు ప్రతిరూపం వాక్యం నీవై నడిపించే.....

**పాట - 47**

ప. దేవ దేవ దేవాది దేవుడవు యేసయ్యా
జీవించుచున్న యేసయ్యా జీవాధిపతివి యేసయ్యా
క్షమియించు యేసు రక్షించు యేసు
ప్రేమించు యేసు జీవింపజేయు యేసు

1. నీతి సూర్యుడవు మహిమ తేజుడవు నీతిరాజువు నీవే
దేవ సత్యదేవుడవు నిత్యమహిమవు సర్వశక్తుడవు నీవే
సకల యుగములలో రాజైయుండి అక్షయలగు మద్రుశ్యులు
అగుటకు అద్వితీయ దేవునికే మహిమా ఘనతా
యుగయుగములు కలుగును గాక

2. జీవ జలములు జీవవాక్కులు జీవమిచ్చు దేవుడవు దేవ
ఆది అంతమును మొదటి వాడవు కడపటి వాడవు నీవే
సర్వశక్తి సర్వాంతర్యామి సర్వజ్ఞాని సర్వోన్నతుడగుప్రభు
అద్వితీయ దేవునికే మహిమ ఘనత
యుగయుగములు కలుగును గాక

## పాట - 48

ప. నా ప్రాణం సర్వం నీవే దేవా నాలో సమస్తం నీవే దేవా
జీవనాధారం నీవే దేవా సకల స్తోత్రం నీకే దేవా
ప్రేమించు తల్లి నీవే నా ప్రియ స్నేహం నీవే
నే పొందే దానికన్నా మిన్న యైన ప్రేమ నీదే
హృదయ సరాగం పాడింది స్తుతిసంగీతం సదయుడ
నీకై వేచింది ప్రతి నిరతం
కలకు అందని ఆనందం ఇల మదిలో నిండెను నా దైవం

1. విరిసిన సుమముల పరిమళమే నాదుజీవితం వెలలేని
నీదు ప్రేమయే తెలిపెగా నిజం
నీ మధుర మధురమౌ నామమే నాదుగానము ధ్యానము
నీ నీడలోనే సాగెదా నీవేగా నా గమ్యము

2. పరమున ప్రభు నిను గాంచితినే ఎంత రమ్యము
ఇహ లోకపు త్వరిత పయనమే క్షణ జీవితము
కనులారా నినుచూచు క్షణముకొరకు వేచాను
ప్రతినిరతము నీప్రేమనంత చాటుటే నాజీవన సారము

## పాట - 49

Our Father in Heaven Holy be your name
Your kingdom come your will be done on earth
As it is in heaven

ప. ఇదే మా స్వాగతం సదా మీకేజయం
యెహోవా ప్రేమా దూత లేచిరారా హల్లేలూయా

1. మిన్నులలో కన్నులలో వెలిగే యేసు నాదు దివ్య కాంతి
మన్నులలో మాయలలో మలిగే మనుజ సహజ మృత్యు
భ్రాంతి మరణమా నీమరణమే ఈమహిలో మాకో పర్వం
జగతిలో మా సొగతికె ప్రభువిచ్చే జీవన మొక్షం
రవిదినమున గతజివుడే లెచిరారా

2. క్రైస్తవము సంస్థవము యేసు నాధు మృత్యు విజయగీతి
అమృతము అద్భుతము ధరను విడచి పరముకేగు రీతి
పతితులు నా సుతులని మము వీడని తండ్రివి నీవే
మలినులై నిను మరచిన మము మరువని దాతవు నీవే
భువిపై దివినిటుదింపగ లేచి రారా హితమును
మతముగ చెప్పిన ప్రేమ వీరా

**పాట - 50**

ప. కల్యాణ సన్నాయి నేడు పులకించి పలికింది ఇలలో
శతకోటి రాగాల కనువిందులో జరిగింది కల్యాణ వేడుక

1. మనసు మమతలు ఒకటై సాగాలి కలకాలము
సంఘానికి ఆదర్శమై నిలవాలి మీరిరువురు నిరతం
ఆనంద అనురాగ ఆలాపనే పాడాలి మీ జంట కలకాలము

2 …………లజంటన్ పెనవేసె పరమాత్ముడు
ఇహమందున పరమందున జరిగింది పరిశుద్ధ వివాహం
సంసార సౌభాగ్య సహజీవనం సాగాలి కలకాలమిండుగా

**పాట - 51**

Jesus Christ is the Lord of Lord
Jesus Christ is the Prise of Peace
Jesus Christ is the Mighty God
Let us come and sing and Praise the Lord

ప. యేసుని నామములో మన బాధలు పోవును
దుష్టాత్మలు పారిపోవును శోధనలో జయమిచ్చును
మృతులకు నిండు జీవమిచ్చును హృదయములో నెమ్మదొచ్చును

అ.ప. యేసురక్తముకే యేసునామముకే యుగయుగములకు
మహిమే అభిషక్తులగుతన దాసులకు
ప్రతి సమయమునా జయమే

1. ఘోరమైన వ్యాధులెన్నైనా మార్పు లేని వ్యసన పరులైనా
ఆర్థికముగలోటు లెన్నున్నా ఆశలో నిరాశలేఅయినా
ప్రభు యేసుని నమ్మినచో నీవు విడుదల పొందెదవు
పరివర్తన చెందినచో పరలోకం చేరెదవు

2. రాజువైనా యాజకుడవైనా నిరుపేదవైనా బ్రతుకు
చెడియున్నా ఆశ్రయముగా గృహములెన్నున్నా నిలువ
నీడే నీకు లేకున్నా శ్రీయేసుని నామమున విశ్వాసము
నీకున్నా నీ స్థితినేడేదైనా నిత్య జీవం పొందెదవు

## పాట - 52

ప. నీకిష్టమైనది కావాలి దేవునికి
బలిఅర్పణ కోరలేదు దేవుడు
ప్రభు మనసు తెలుసుకో వాక్యాన్ని చదువుకో

1. కయీను అర్పణ తెచ్చాడు దేవునికి
హేబేలు అర్పణ నచ్చింది దేవునికి
అర్పించు వాటి కంటే అర్పించు మనసు ముఖ్యం
నచ్చాలి మొదట నీవే కావాలి మొదట నీవే

2. దేహాన్ని దేవునికి ఇవ్వాలి కానుకగా
క్రీస్తేసు వలే దేహం కావాలి యాగముగా నీ ధనము
ధాన్యము కంటే ఒక పాపి మార్పు ముఖ్యం ప్రకటించు
క్రీస్తు కొరకే మరణించు పాపి కొరకే

## పాట - 53

Praises to heavenly Father
Praises to saviour Christ
Praises to the Lord of Trinity

ప. ప్రభువా ఈ ఆనందం నాలో కలిగిన వైనం
వర్ణింప లేనిది ఈ అద్భుతం నీలో నేను ఉండగా
నాలో నీవు నిలువగా నీకై నేను పాడగా ఆనందం

1. ఆత్మలో ఆనందం నా ప్రియుని బహుమానం
అంతమే లేనిది నా ప్రేమ మకరందం
వర్ణింప లేనిది సరి పోల్చలేనిది నా ప్రభు నీలో ఆనందం

2. స్వాతంత్ర్యమిచ్చునది యేసులో ఆనందం
ఆత్మను బలపరచునది అక్షయమగు ఆనందం
పరలోకపు మార్గములో మము నడువ జేయునది
పభు యేసుని వాక్యాహారం

## పాట - 54

ప. నాకు జీవమై యున్న నాజీవమా నాకు ప్రాణమైయున్న
నాప్రాణమా నాకుబలమైయున్న నాబలమా నాకు
సర్వమైయున్న నా సర్వమా
నీ నామమే పాడెదన్ నా జీవితకాలమంతా
నీ ధ్యానమే చేసెదన్ నా ఊపిరి ఉన్నంతవరకు

1. పూజ్యుడవు ఉన్నత దేవుడవు యోగ్యుడవు పరిశుద్ధ రాజువు
నా ఆరాధనా, నా ఆలాపనా, నా స్తుతి కీర్తన నీవే
నా ఆలోచన, నా ఆకర్షణ నా స్తోత్రార్పణ నీకే

2. నాయకుడా నా మంచి స్నేహితుడా రక్షకుడా నాప్రాణ
నాధుడా నాఆనందము నాఆలంబనా నాఅతిశయము
నీవే నాఆదరణ నాఆశ్రయము నాపోషకుడవు నీవే

## పాట - 55

ప. నే పాడు ప్రతిపాట నే వెళ్ళు ప్రతిచోట ప్రభు కొరకు
పాడెదను ప్రభు మహిమ చాటెదను హల్లేలూయా

1. అడిగిన వేళలలో నా అవసరమును తీర్చి
వేదన నొందెడి మదిని ఆనందముగా మార్చి
వాగ్దానములను నెరవేర్చి నూతన జీవమునొసగెనుగా

2. కృంగిన సమయములో ఈ దీనుని చెంతకు చేరి
శ్రమలో శోధనలైనా ధైర్యముతో ననునింపి తన
హస్తముతో నను కాచి జయ జీవితము ఒసగెనుగా

## పాట - 56

ప. స్తుతియించెదం 2 సతతము నిన్నే స్తుతియించెదం
కొనియాడెదమ్ 2 నీ కృప తలచి కొనియాడెదం
స్తుతులకు పాత్రుడా స్తుతులపై ఆసీనుడా
సేవించెదం పూజించెదం స్తుతియించెదం ఘనపరచెదం

1. దావీదు స్తుతులను పాడ అభిషేకమే దిగిరాగా
నీ నామమునకే మహిమా ఘనతా నాస్తుతి,స్తోత్రముల్
నీకే చెల్లును మాదేవా ఘనమగు ప్రాయమునకై
ఎదరురుచూచుచున్నామయ్యా నా స్తుతి గైకొనుమా

2. రాజులకు రాజువు నీవు తరతరముల దేవుడవు
ఘనతా ప్రభావము కలుగును నీకే నీకృప, నీదయా మాపై
చూపుము ఓదేవా బలమగు అభిషేకము మాకు
దయచేయుమో దేవా నా స్తుతి గైకొనుమా

## పాట - 57

ప. యెహెూవా మహిమ నీ మీద ఉదయించెను
తేజరిల్లుము నీకు వెలుగు వచ్చును
ఆయన మహిమ నీమీద కనబడుచున్నది
అది నీ తలకుపైగా ప్రకాశించుచున్నది
లెమ్ము నీవు తేజరిల్లుము ప్రభువు కొరకు ప్రకాశించుము

1. చూడుము భూమి మీద చీకటి కమ్ముచున్నది
జీవ వాక్యము చేబూని జ్యోతి వలే లెమ్ము
జనములు నీ వెలుగునకు పరుగిడి వచ్చెదరు
రాజులు నీ ఉదయ కాంతికి త్వరపడి వచ్చెదరు

2. ఒంటరి యైన వాడు వేయిమంది అగును
ఎన్నికలేనివాడు బలమైనట్టి జనమగును
ప్రభువే నీకు నిత్యమైన వెలుగుగా ఉండును
నీ దు:ఖ దినములు సమాప్తమగునని ప్రభువు సెలవిచ్చెను

**పాట - 58**

ప. నీ దయలో నీ కృపలో కాచితివి గత కాలము
నీ దయలో నీ కృపలో దాచుమయా జీవితాంతము
నీఆత్మతో ననునింపుమా నీసేవలో ఫలియింపగా దేవా

1. కష్టకాలం దు:ఖ సమయం నన్ను వేదించగా
ప్రాణ హితులే నన్ను విడచి వెలిగ నను చూడగా
ఓదార్పువై నా చెంతనీవే ఉండినావు
నా కన్నీరు నీ కవితలో వ్రాసి ఉంచినావు
ఏమి అద్భుత ప్రేమయా ఏరీతి పాడనయా నీవే నా
మార్గము నీవే నా జీవము నేవేనా గమ్యము నీవే నా
సర్వము నా మనసు తీర నిన్ను పాడి పొగడెద దేవా

2. ఏ యోగ్యతయు లేని నాయెడ నీకృప జూపితివి
వట్టి పాత్రను మహిమతో నింపి మార్గము నీవైతివి
నీ చిత్తమే నాయందు నెరవేర్పవ్వాలని
నీ సేవయే నా శ్వాసగా కడవరకు నిలవాలని
నా మది నిండెను ఆశతో నే పాడెద స్తుతి గీతం
నీవేనా తోడుగా నీవేనా నీడగా ఆత్మతోనింపుమా శక్తి నా
కొసగుమా నాచేయి పట్టి నన్ను నీతో నడుపుము దేవా

**పాట - 59**

ప. మాయ లోకం మాయాలోకం తెలుసుకో ఇది
మాయాలోకం ప్రేమలోకం ప్రేమా లోకం ప్రేమకర్థం
తెలియని లోకం తెలుసుకో ఇది యవ్వన మైకం
కొంపముంచును నీ అమాయకం

1. ఎవడో నవ్వాడని అదియే ఆ ప్రేమయని అందంగా
ఉన్నాడని అన్నీ తెలిసిన వాడనీ మాటల మాయలో
మలినమై పాటలో పార్కులో పతనమై
నీ బ్రతుకు నాశనం చేసుకొందువా ఓ.......చెల్లెమ్మా
2. ఎక్కడో అమ్మాయిని చూసి అక్కడే తన మనసిచ్చేసి
అప్పుడే దేవుని మరచి అక్కడే పిలుపును విడచి
ప్రేమ ముసుగులో అంధుడవై కామ క్రియలలో బంధీవై
ఆ సంసోనులా చంపుకొందువా ఓ.........సోదరుడా

## పాట - 60

ప. ద్రాక్షవల్లివి నీవైతే తీగెగా నేను ఎదిగితిని
తండ్రితోటలో నేనాటబడితి ఎంతధన్యత ఈ మహిలో
1. చల్లగాలులు వీచగా కాంతి కిరణాలు ప్రసరించగా
నీతి సూర్యుని నిజ కాంతిలోనా తేజరిల్లెడి బ్రతుకు తోడా
రక్షణ తోటలో విరివిగా పెరిగి నీటియోరన నిలిచితిని
2. కొమ్మ కొమ్మను చూడగా తీగలెన్నో అగుపించెనే
ఆకు మాటున తీగ గాపున మొలవనున్నవి ఫలములెన్నో
నిలిచియుందును ఫలితము కొరకై కలిగే స్నేహము యేసునితో

## పాట - 61

ప. ఆశతీర నా యేసు స్వామిని కొలిచెదము
ఆత్మతో సత్యముతో స్తుతించెదము
ఎంత ధన్యమో యేసుని వెదకుట ఎంత ధన్యమో
ఎంత భాగ్యమో యేసుని నమ్ముట ఎంత భాగ్యమో
1. దుప్పి నీటికై ఆశ పడునట్లుగా దేవుని కొరకై
ఆశపడుచున్నాను దేవునిసన్నిధిని నిత్యముండునట్లుగా
ఆ...దినదినమాశతో కనిపెట్టుచున్నాను
2. లోక ఆశలు లయమై పోవును లోకులెవ్వరూ కాపాడలేరు
లోపాలు సరిచేయు ప్రభువే ఆధారం లోబడువారిని పరమున చేర్చును

## పాట - 62

ప. నీ చరణములే నమ్మితి నమ్మితి నీ పాదములే పట్టితి

1. దిక్కిక నీవే చక్కగ రావే మిక్కిలి మ్రొక్కుదు
2. న్యాయముగాని నా క్రియలన్నీరోయుచు త్రోయకు
3. యేసుని తోడ ఎవ్వరు సాటి దోషము బాపును

## పాట - 63

ప. నీజీవితం క్షణభంగురం గమ్యంబులేని వేదనలవలయం
నీ పాప హృదయం తెరువుము ఈ క్షణం
దేవుని ప్రేమను రుచిచూడు ఈ క్షణం

1. ఏది సత్యం ఏది నిత్యం ఏది మాన్యం ఏది శూన్యం
సరి చూసుకో ఇపుడే సరి చేసుకో
ప్రభు యేసు నీకొరకు బలియాయె కల్వరిలో
గమనించుమా ప్రియ నేస్తమా
2. కష్టాలు ఎన్నైనా కన్నీళ్ళు ఎదురైనా
నీ సర్వ భారమంతా యేసుపైన వేయుమా
నీ హృదయ భారం తీరును ఈ క్షణం
దిగులు పడుకుమా ప్రియ నేస్తమా

## పాట - 64

ప. సిద్ధపడుదాం సిద్ధపడుసిదాం మనదేవుని సన్నిధికై
సిద్ధపరచుదాం సిద్ధపరుచుదాం
మన హృదయము ప్రభుకొరకై
సిద్ధమనసనుజోడు తొడిగి సమాధాన సువార్త చాటెదం

1. ప్రతి ఉదయమున ప్రార్ధనతో నీసన్నిధికి సిద్ధమౌదుము
జీవము కలిగిన వాక్కులకై నీ సన్నిధిలో వేచి ఉందుము
2. సత్కార్యముకై సిద్ధపడి పరిశుద్దతోనుందుము
అన్నివేళల యందు ప్రభు యేసుని ఘనపరచి కీర్తింతుము

3. బుద్ధిని కలిగి నీ రాకడకై మెలకువతో మేముందుము
నీ రాజ్య సువార్తను ప్రకటించి ప్రతివారిని సిద్ధపరతుము

## పాట - 65

ప. స్తుతి నైవేద్యం అందుకో యేసయ్యా
స్తుతి యాగమునే చేసెద నిరతం
స్తుతికి పాత్రుడవు స్తుతికి అర్హుడవు
స్తుతికి యోగ్యుడవు స్తుతికి అర్హుడవు
నా స్తుతికి నీవే కారణ భూతుడవు

1. నా ప్రార్ధనా ధూపమువలే చేతులెత్తెదన్ నైవేద్యముగా
అంగీకరించుము యేసయ్యా నిన్నే స్తుతింతును

2. స్తోత్రము చేయుట....... శ్రేయస్కరమే
స్తుతులు పాడుట మనోహరమే
కృతజ్ఞతతో పూజింతును కృపను నిరతం పాడెదన్

## పాట - 66

ప. రాజా నీ భవనములో రేయి పగలు వేచియుందును
నిన్ను స్తుతించి ఆరాధింతును నా చింతలు మరచెదను
ఆరాధనా ఆరాధనా అబ్బా తండ్రీ నీకేనయ్యా

1. నా బలమా నా కోటా ఆరాధనా నీకే
నా దుర్గమా ఆశ్రయమా ఆరాధనా నీకే
ఆరాధనా ఆరాధనా అబ్బా తండ్రీ నీకేనయ్యా

2. అంతట నివసించు యెహోవా ఎలోహిమ్ ఆరాధనా
నీకే నా యొక్క నీతి యెహోవా సిద్కెను ఆరాధనా నీకే
ఆరాధనా ఆరాధనా అబ్బా తండ్రీ నీకేనయ్యా

## పాట - 67

ప. ఏ పాట పాడినా ఆ క్రీస్తు గానమే ఏ మాటలాడినా
ఆ క్రీస్తు నామమే ఏ బాట నేగినా ఆ ప్రేమ ధామమే

1. బెతల్‌హేమ్ పల్లెలో మరియకు తాను పాపడై
పశువుల శాలలో నరపశుమందనేలగా
జననము నొందిన పురుషుడు వీడట
అది గాంచి తలవంచి జగమే మోకరిల్లగా

2. యెరుషలేమ్ సీమలో హేరోదే తనకు శత్రువై
రాత్రివేళలో మాతాపితల నీడలో పయనము చేసిన
ప్రియ శిశువీతడు జనబాదే తనబాధై తనువే దానమివ్వగా

## పాట - 68

ప. ఏ చోట నేనున్నా నా రక్షణాధారము నీవే
ఏ స్థితిలోనైనా నా రక్షణాధారము నీవే
ఏ చోట నేనున్నా నా రక్షణాధారము నీవే

1. శ్రమ ఏదైనా బాధ ఏదైనా హింస ఏదైనా కరువు ఏదైనా
నీ ప్రేమ నుండి ఎడబాపునా నా రక్షణాధారము యేసు నీవే

2. మరణమే అయినా జీవమే అయినా ఉన్నవి ఐనా కానున్నవి
ఐనా నీ ప్రేమ నుండి ఎడబాపునా నా రక్షణాధారము

## పాట - 69

ప. పెదవులే పలికె మాటల్లో నీ ప్రేమనే తెలుపనా
గుండెనే పిండె బాధల్లో నీ స్నేహమే మరతునా
నాతో నీవై నాచేయి పట్టి నన్ను నడిపించిన
ఎక్కలేనంత ఎత్తైన కొండ నన్ను ఎక్కించినా
యేసుతో ఈస్నేహమే నా జీవితం మార్చెను

1. తెలివి నన్ను హెచ్చించినా ఆకలన్నది నన్ను విడిచినా
దారులన్నీ నే వెదకినా దీవెనంటూ కనుగొంటినా
కాంతికరువై కష్టాల పాలై జీవితాన్ని చెరిపేసిన
నాయకుడవై సైనికుడవై జీవితాన్ని మార్చేసిన

2. కాంతి నీవై వెలిగించిన మంచి పంచి నిలబెట్టినా
క్షణము క్షణము వెనుతట్టినా నీవు లేక స్థితి వచ్చునా
శత్రువుల ఎదుట సింహస్వప్నమై ధైర్యమిచ్చినా
శూరుడా అందమైన ఈ జీవితాన్ని నాకు ఇచ్చిన దేవుడా

## పాట - 70

ప. ఎనలేని ప్రేమ నాపైనచూపి నీ వారసునిగా చేసినావు
నీ ప్రేమ నేను చాటెదన్ నా సర్వం నీవే యేసయ్యా
1. నా శిక్షకు ప్రతిగా ప్రాణము పెట్టిన దేవా
నీసత్య మార్గములో నను నడిపిన ప్రభువా
నీ కృపచేత రక్షించినావే నీ ఋణము నే తీర్చగలనా
2. ఆదరణేలేని నాకు పరమ తండ్రివినీవై
ఒంటరినై యున్న నాతో నేనున్నానని అన్నావు
కన్నీరు తుడిచి నన్నాదరించిన ఆ జాలి నే మరువగలనా

## పాట - 71

ప. నీవులేని రోజు అసలు రోజేకాదయా నీవులేని బ్రతుకు
అసలు బ్రతుకే కాదయా నీవేలేకపోతే నేనసలే లేనయా
1. బాధ కలుగు వేళలో నెమ్మది నాకిచ్చావు
నా కన్నీరు తుడిచి చేయిపట్టి నడిపావు
నన్ను విడువనన్నావు నాదేవుడైనావు
2. ఈనాటి నాస్థితి నీవు నాకు ఇచ్చినదే
నేను కలిగియున్నవన్నీ నీదు కృపాబాగ్యమే
నీవు నా సొత్తన్నావు కృపాక్షేమమిచ్చావు

## పాట - 72

ప. స్తుతించుమా నా ప్రాణమా  నా అంతరంగపు సమస్తమా
యెహోవా చేసిన ఉపకారములలో దేనినీ మరువకుమా

1. సమాధినుండి నీ ప్రాణము విమోచించియున్నాడు
నీదోష సంకటములన్నియు తొలగించియున్నాడు
కరుణించె నిన్ను పలువేళలా విడిపించె పాప బంధకములన్

2. కరుణా కటాక్షముల మకుటంబును నీ శిరముపై నుంచెను
మేలుతో నీదు హృదయంబును సంపూర్ణముగ నింపెను
సన్నుతించి కీర్తించుము సకలము నొసగిన సర్వేశుని

## పాట - 73

ప. నా జీవితం నీకంకితం – నీ సేవలోనే పునరంకితం
కష్టమేకాల్చినా – నష్టమే కూల్చినా
మరువను నీ వాక్యము – విడువను నీమార్గము

1. కడగండ్ల సుడిలోనా – వడగండ్ల జడిలోనా
ఏతోడు రాకున్నా – ఏ నీడ లేకున్నా
నీ ప్రేమ నాకుంటే – నీ దీవెనే వుంటే

2. ప్రతివాది చెరలోనా – అపవాది ఉరిలోనా
నేచితికి పోతున్నా – నేనలిగి పోతున్నా
నా చెంతనే నీవుంటే – చేయూత నిస్తుంటే

## పాట - 74

ప. మృత్యువు నీతలుపు తట్టిప్పుడు
మర్త్యుడా! తల్లడిల్ల వద్దురా నీకాలం తీరినది
నీకూలి ముట్టినది ఆదేవుని పిలుపే అది

1. భయమెందుకు నీకు దిగులెందుకు
నరకానికి పోతానని వెరపెందుకు
విశ్వాసివికాదా – వాక్యం వినలేదా
వినికూడా విననట్టే వదిలేసావా
అయితే అదిగో ఆరని అగ్నిగుండము
అగ్ని ఆరదు పురుగు చావదు నిరంతరం యాతననీకు

2. ఆనందమే నీకుసంతోషమే
పరలోకం చేరాలని తాపత్రయమే
పాపం వదిలావా – రక్షణ పొందావా
మారుమనసుతో దేవుని ప్రార్థించావా
ఐతే నీకోసం కుడివైపు సింహాసనం
వెయ్యేండ్ల పాలన చేసేటిరాజుతో
నిరతం దేవుని చెంతనే

**పాట - 75**

ప. దేవా నిన్నుపాడే సమయం మంచి సమయం కష్టమైనా
శోధనైనా నిన్ను పాడెదన్ నిన్ను స్తుతియించెదన్
1. నావా ఒంటరిగా సాగుచుండగా నాథా నిన్నే పాడెదను
జీవితములో నీవుండగా ఎవరిని గూర్చి పాడెదను
శతకోటి పాటలు నిను గూర్చి పాడినా నాఆశ ఎన్నటికి
తీరదయా కడవరకు నిన్ను కీర్తించి పొగడెదా
ప్రాణ నాథుడా నా జీవా నాథుడా
2. దేహమంతా కృశియించినా వాడి నశియించి పోయినా
రక్తధారలై ప్రవహించినా మరణమాసన్నమైననూ
క్షణమైన నిన్ను స్తుతియింప మరచినా జీవితపయనము
వ్యర్థమయ్యా జీవమిచ్చిన నిన్ను కీర్తించి
పొగడెదా ప్రాణా నాథుడా నా జీవా నాథుడా

**పాట - 76**

ప. అన్ని కాలంబులనున్న యెహోవాని నెన్నదరంబాయో
కన్న తండ్రీ వన్నెకెక్కిన మోక్ష వాసాళి సన్నుతు
లున్నతమైయుండ మున్నెనీకు
1. నిన్ను బ్రకటనసేయ నిఖిల లోకములను
బన్నుగ చేసిన బలుడవీవె ఉన్నలోకంబుల
నుడుగక కరుణా సంపన్నతతోనేలు ప్రభుడవీవే

యన్ని జీవులనెరిగి యాహారమిచ్చుచు
నున్న సర్వంజ్ఞుం డవునీవే ఎన్నశక్యము గాక
ఉన్న లక్షణముల సన్నుతించుటకునే జాలుదునా

2. పుట్టింపనీవంచు పోషింపనీవంచు
గిట్టింప నీవంచు కీర్తింతును వట్టిపనికిమాలి నట్టి
మానవులచే పట్టి రక్షింప బాధ్యుండవంచు దట్టమైన
కృపను దరిచేర్చ నాకిచ్చె పట్టయి నిలిచియుండి
ప్రభుడవంచు గట్టడజేగడముట్టుదనుక నా
పట్టుకొలది నిన్ను బ్రస్తుతింతు

**పాట - 77**

ప. నడచి రా నేస్తమా ప్రభుని నీడలో
భారమైన నీ బ్రతుకున ప్రభుని తోడు నీకు కలదు

1. చంచల మనసుతో వంచెన చేసెదవా నిశ్చలమైన క్రీస్తు
ప్రేమ పొందగరాలేవా నీవు రాలేవా తరలి రాలేవా

2. సాతాను బంధములో చిక్కుకుంటివా
నిర్మలమైన క్రీస్తు బాటకు చేరగ రాలేవా
నీవు రాలేవా మరలి రాలేవా

**పాట - 78**

ప. ఆదరణకర్తవై ఆదరించు దేవుడా
గాయములను కట్టువాడా ఓదార్చుమమ్ములను
యేసయ్యా నీవే నా తండ్రివి ( తల్లివి )
యేసయ్యా నీవే నా తోడువు ( నా జీవము )

1. తల్లి ఆదరించునట్లు ఆదరించువాడవు
నీ దక్షిణ హస్తముతో ఆదుకొనే వాడవు
నన్ను ప్రేమించువారు దూరమగుచున్నారు
శాశ్వతమైన ప్రేమను చూపేవారెవ్వరూ లేరు

2. దుఖ: సాగరంబు నన్ను వెన్ను వెంటాడగా
కష్ఠములో కన్నీటితో రోదించుచుంటిని
ఆదరించువారే కుమిలిపోవుచున్నారు
పరిశుద్ధ ఆత్మడా మమ్మునాదరించుము

## పాట - 79

ప. లెక్కించలేని స్తోత్రముల్ దేవా ఎల్లపుడు నే పాడెదన్
ఇంతవరకు నా బ్రతుకులో నీవు చేసిన మేళ్ళకై
1. ఆకాశమహాకాశముల్ దానిక్రిందున్న ఆకాశము
భూమిలో కనబడునవన్నీ ప్రభువా నిన్నే కీర్తించున్
2. అడవిలో నివసించునవన్నీ సుడిగాలియు మంచును
భూమిపై నున్నవన్నీ దేవా నిన్నే పొగడును
3. నీటిలో నివసించు ప్రాణిల్ ఈ భువిలోని జీవరాశులు
ఆకాశమున ఎగురునవన్నీ ప్రభువా నిన్నే కీర్తించున్

## పాట - 80

ప. నీవే ద్రాక్షావల్లివి నీలో నేనొక తీగనై
నీతో కలిసి నీకొరకు నేను ఇలలోన నీకై చిగురించనా
ఇలలోన నీకై ఫలియించనా
1. నీ వల్లిలో నొక పూవునై పరిమళ యదజల్లెదా ప్రభువా
నా చేయి పట్టి నా అండగ నిలిచి నను బ్రోచి
నడిపించు దేవా
2. నీకై నిలిచెద ప్రభువా నీ జీవితకాలమంతా నా మనసు
నిలిపి నా జీవితమంతా నీకై అర్పింతు యేసువా

## పాట - 81

ప. దేవా నా మొఱ ఆలకించుమా నా ప్రార్ధనకు
చెవియొగ్గుమా నా ప్రాణం తల్లడిల్లగా
భూదిగంతముల నుండి మొఱపెట్టుచున్నాను
నేను ఎక్కలేనంత ఎత్తైన కొండపైకి
ఎక్కించుము నన్ను నడిపించుము

1. నీవు నాకు ఆశ్రయముగనుంటివి
శత్రువుల ఎదుట బలమైన కోటగానుంటివి
యుగయుగములు నేను నీ గుడారములోనుందును
నీ రెక్కల చాటున దాగియుందును
2. నా రక్షణ మహిమకాధారం నీవే నాఆశ్రయ దుర్గం నా
నిరీక్షణా మార్గం నీవే నీ ప్రేమ బాటలో నడిపించుమయా
నీ పోలికగా నన్ను మలచుమయా

## పాట - 82

ప. నిశ్శబ్దం వింత నిశ్శబ్దం క్రీస్తు నాలో పుట్టినరోజు
నా క్రిస్మస్ పండుగ రోజు నిజ క్రిస్మస్ పండుగ రోజు
సర్వోన్నతమైన స్థలములలో దేవునికే మహిమా
సకలచరాచర సృష్టిలో సమాధానము
1. నా మోసపు తలపుల తలపై ముళ్ళు గ్రుచ్చబడినవి
నా మోహపు చూపుల మోముపై ఉమ్మివేయబడినది
నా చీకటి చేతుల కాళ్ళకు శీలలు దిగగొట్టబడినవి
కామక్రోధమధమత్సర దేహంలో బళ్ళెము దిగబడినది
2. నాకూనావారికి నేను వెలివేయబడినాను
నాకూ లోకానికి నేను సిలువవేయబడినాను
వెలివేతలో సిలువకోతలో మృతుడనైపోయాను
ఇల నాలో ఇక జీవించేది నేను కాను క్రీస్తే

## పాట - 83

ప. ఒక్కడవై యున్నవాడు అనువాడవు దేవా
వాక్కుచేత సర్వసృష్టిని యగునట్లుగా చేసితివి
1. యెహోవా తండ్రిగా మాకు ఉన్నదేవుడవై
యేసు క్రీస్తుకుమారునిగా మాతోఉన్నదేవుడవై
పరిశుద్ధాత్మ పంపబడి మాలో ఉన్న దేవుడవై

2. తాన్ పంపువాడుపంపబడుచుతండ్రి తనయుడుఒకటియై
మానవుల రక్షించుకొనగా మనుజుడుగా దిగివచ్చినట్టి
అనాధలుగా విడవననుచు ఆదరణ కర్తానీవే
పరమతండ్రి కుమారుడుగా పరిశుద్ధాత్మదేవా నీవే
3. పరిశుద్ధాత్మ కుమ్మరింపు మానవాత్మపొందినపుడు
అగ్ని బాప్తీస్మం అనేడి మహిమ అనుభవమిచ్చెడు
స్తుతిస్తోత్రం మహిమఘనత ప్రభావములు నీవే
అబ్రహాము ఇస్సాకు యాకోబుల దేవా

## పాట - 84

ప. ప్రేమే జగతికి మూలం ప్రేమే దైవ స్వరూపం
ప్రేమే నిత్యజీవం ఆ ప్రేమే మోక్షమార్గం
1. అమర్యాదగా నడువనిది అపకారం చేయనిది
అన్నిటినీ ఓర్చునది అన్నిటినీ తాళునది స్వప్రయోజనం
చూచుకొననిది తక్షణమే కోపపడనిది మత్సరపడనిది
డంభము లేనిది ఉప్పొంగనిది ప్రేమ ఒక్కటే
2. దేవుడు మనుజుల ప్రేమించి తానే మనిషిగ పుట్టాడు
పాపుల రక్షణ పరమార్ధముగా సిలువ మ్రానుపై
బలియైనాడు మనలో మనము ఒకరికొకరము
ప్రేమ కలిగిజీవించాలి ప్రేమను మించిన
పెన్నిధి లేదని జగమంతా చాటించాలి

## పాట - 85

ప. పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభువా
వరదూతలైనా నిన్ వర్ణింపగలరా వరదూతలైనా నిన్
1. పరిశుద్ధ జనకుడా పరమాత్మా రూపుడా
నిరుపమా బలబుద్ధి నీతి ప్రభావా
2. పరిశుద్ధ తనయుడా నరరూప ధారుడా
నరులను రక్షించు కరుణా సముద్రా

3. పరిశుద్ధ మగునాత్మా వరములిడు నాత్మా
పరమానందా ప్రేమా భక్తుల కిడుమా
4. జనకకుమారాత్మా లనునేక దేవా
ఘన మహిమ చెల్లును దనరా నిత్యముగా

## పాట - 86

ప. మధుర మధురం యేసు ప్రేమ మధురం
వెలలేనిది విలువైనది యేసు ప్రేమ మధురం
1. చీకటిలో వెలుగైనది ఆపదలో నను కన్నది
లోకములో నాకున్నది యేసుని ప్రేమ పెన్నిధి
2. అన్నిటిలో మెరుగైనది ఎన్నటికీ మరువనిది
నా మదిలో నెలకొన్నది యేసుని ప్రేమ సన్నిధి

## పాట - 87

ప. యేసే ఆనందం నా యేసే ఆనందం ఆ స్తుతి పాత్రుణ్ణి
ఆరాధించుటఎంతో మధురం నాప్రభు గానము
సుందరకర భువనములో మనసా వర్ణించుము
1. ఘననామం అనునిత్యం ధ్యానించుటలో ఆనందం
ప్రతి నిమిషం ప్రభువాక్యం ప్రకటించుటలో సంతోషం
ఆయన చిత్తం నెరవేర్చుటలో మనసెంతో పరమానందం
ఆయన నీడలో బ్రతుకు గడుపుట జీవితానికే
మహదానందం ఆశుభకరుని నాకిల విభుని ప్రేమే
మధురానందం
2. ప్రభు కృపలో చిరకాలం జీవించుటలో ఆనందం
ప్రతిదినం ప్రభువును ప్రార్థించుటలో సంతోషం
జీవముగల దేవుని నామము మరపురాని మధురానందం
పరవశమొంది ప్రభువు సాక్షిగా పాడుటయే పరమానందం
ఆ నజరేయుడు నా నిజ దేవుడు యేసే నా ఆనందం

## పాట - 88

ప. కోటి కిరణముల కాంతిని మించిన
శాంతివి నీవేనయా విశ్రాంతివి నీవేనయా
నీవే నా మార్గము నీవే నా సర్వము
నీవే ఆధారము నీవే ఆశ్రయము

1. పిండమునై నే యుండగ నీవు అండగ నిలిచితివి
మెండైన నీదు దీవెనలొసగి తండ్రిగ చూచితివే ప్రేమతో బ్రోచితివే

2. తల్లియు తండ్రియు విడిచిన గానీ నీ కృప వీడకనూ
దాతవు నీవై తోడుగానుండి ఆధారమైనావు లే
జీవనాధారమైనావులే

## పాట - 89

ప. నీదు ప్రేమకు హద్దు లేదయా నీదు ప్రేమకు కొలత
లేదయా నీదు ప్రేమకు సాటిరారయా ఎవ్వరూ
పొగడదగిన ప్రేమ మూర్తివి నీవయా

1. తల్లితండ్రులు చూపలేని ప్రేమా తనయులివ్వని తేటనైన
ప్రేమా పేదలకు నిరుపేదలకును విధవలకు
అనాధలకును బంధు మిత్రులు చూపలేని ప్రేమా
కొనియాడదగిన ప్రేమ మూర్తివి నీవయా

2. నరులకై నరరూపమైన ప్రేమా పరము చేర్చగ
ప్రాణమిచ్చిన ప్రేమా దొంగలకు వ్యభిచారులకును,
క్రూరులకు నరహంతకులకును మనుజులివ్వని
మధురమైన ప్రేమా కీర్తించదగిన ప్రేమ మూర్తివి
నీవయా యేసయ్యా

## పాట - 90

ప. నా ప్రాణమా నా అంతరంగమా నాలోఉన్న సమస్తమా
యేసుని నామము కొనియాడుము
నాలోని సమస్తమా క్రీస్తుని ప్రేమను కీర్తించుము

1. మేలుతో నీదు హృదయమును ప్రభు తృప్తి పరచును
నిరతము నిండు దీవెనలు ఇల కుమ్మరించును
కరుణా కటాక్షములను నీకు కిరీటముగా ఉంచును
కృపతో నీదు ప్రాణమును విమోచించును క్రీస్తుడే
2. ప్రార్ధన వినెడి పావనుడు తగిన ఫలమిచ్చును
మహిమాన్వితుడు మనయేసుడు మరణము
జయించెను మహొపకారములనుచేయు పరమ
తండ్రి ఆయనే సంతోషగానములను చేసి స్తుతులర్పింతుము క్రీస్తుకే

## పాట - 91

ప. యేసయ్యా నీ పాదాలచెంత ఒక్కింతచోటియయ్య యేసయ్యా.
1. నీ సన్నిధి నాకుంటే యేసయ్యా ఏనాటికి లోకంలో
పడిపోనయ్యా నీ పాదముల చెంత మరియగ మారి
నీ దివ్య వాక్కులు వింటూ వుంటే ఏనాటికి లోకాశలు
నన్నేలవు దేవా ఏలవు దేవా నీవేలుము దేవా
2. నీ చిత్తాన్ని చేయాలని ఆశున్నది దేవా...
నీ బిడ్డగా మారాలని మనసున్నది దేవా నీ చిత్తమేదో
తెలియాలంటే నీ మార్గమేదో తెలియాలంటే
నీ వాక్యం నా గుండెలపై రాయాలయ్యా
రాయాలయ్యా నీవు వ్రాయుము దేవా

## పాట - 92

ప. ప్రేమ ప్రేమ యేసుని ప్రేమ ఎన్నడు మారనిది
ప్రేమ ప్రేమ క్రీస్తుని ప్రేమఎల్లలు లేనిది ఉప్పొంగనిది
మత్సరపడనిది డంబము లేనిది శ్రమలను ఓర్చినది
1. యోగ్యతలేని నను వెదికినది యేసుని ప్రేమ
రక్షణలేని నను రక్షించునది యేసుని ప్రేమ
మరణించి నను బ్రతికించినది యేసుని ప్రేమ
వ్యాధులలో బాధలలో వేదనలో ఆనందములో
విడువక, యెడబాయక తోడుగా ఉండిన ప్రేమ

2. శిలువను మోస్తూ నను క్షమించునది యేసుని ప్రేమ
రక్తము కార్చి వెలచెల్లించినది యేసుని ప్రేమ
పాపపు ఊబి నుండి నను లేపినది యేసుని ప్రేమ

## పాట - 93

ప. హల్లెలూయ ఆరాధన రాజాధిరాజు యేసునకే
మహిమయు ఘనతయు సర్వాధికారి క్రీస్తునకు
చప్పట్లు కొట్టుచూ పాటలు పాడుచూ ఆ ప్రభుని
కీర్తించెదము నాట్యము చేయుచూ
ఉత్సాహధ్వనులతో స్తోత్రార్పణ చేసెదము

1. రూపింపబడకముందే నన్ను ఎరిగితివి
నా పాదములు జారకుండా రక్షించి నడిపితివి

2. అభిషేకవస్త్రమునిచ్చి వీరులుగ చేసితివి
అపవాది క్రియలను జయించి ప్రార్థనాశక్తి నిచ్చితివి

3. నీ సొత్తైన జనముగా ప్రత్యేక పరచితివి
యుగయుగములు నీతోనివశించే భాగ్యమునిచ్చితివి

## పాట - 94

ప. ఇశ్రాయేలుచేయు స్తోత్రములపై ఆశీనుడా మాయెహోవా
నీ వాక్యము పరిశుద్ధమైనది
నీ నామము పూజింపదగినది

1. నీ మాట సత్యం నీవాక్కు నిత్యం నిలుచును ఎల్లకాలం
నీతి మార్గమనుసరించి నడుచుకొందును
నీదు మహిమ నేను చాటెద
నీవే మార్గము,నీవే సత్యము, నీవేనిత్య జీవము

2. ప్రతివాని క్రియలకు జీతమిచ్చుటకు త్వరలోరానున్న
యేసు నమ్మి బాప్తిస్మము పొందువారికి నిత్యజీవమిచ్చు దేవా

## పాట - 95

ప. జయ జండాలు పట్టుకొనుచూ విజయోత్సాహ
గీతాలతో మన ధ్వజమును పైకెత్తి పరుగులెత్తుచూ
ప్రభుకొరకు పనిచేసెదం యేసు రాజులరాజని
ప్రభువుల ప్రభువని లోకానికి చాటెదం
ఆ హల్లెలూయా.... ఓ... హొసన్నా....

1. కొండలైనా లోయలైనా అడవులైనా ఎడారులైనా
యేసుని చేరుటయే నాలక్ష్యమై వెనుచూడకనే సాగెదను

2. వ్యాధులైనా బాధలైనా కలతలైనా కన్నీరైనా
నీ కృపయే నా ఆయుధమై వెను చూడకనే సాగెదము

3. కరువైనా ఖడ్గమైనా హింసయైనా మరణమైనా
పరలోకమే నా నిరీక్షణై వెనుచూడకనే సాగెదము

## పాట - 96

ప. గాయాలతో వ్రేలాడెను శిలువలో కల్వరిపై
దేవుని కుమారుడు ఇదిగో మన రక్షకుడేసుప్రభువు
తన దేహమంతా గాయాలు ఆయె చూడు...

1. ప్రేమించి దీవించిన మన ప్రభుని నిందించి
కొరడాలతో హింసించే నరులు కరుణించి మేలును
చేసిన చేతిని దూషించి శిలువకు కొట్టెను చూడు
కరుణామయుడే ప్రభువు

2. ఈలోక పాపపు భారం మోసిన దేవుడే బలిపశువుగ
మరణించెను చూడు...మన పాపము నిమిత్తం
బలియాయెను ప్రభువు మనుజాత్మకలుషం
తొలగించిన దైవం ధన్యమ్ము ప్రభు త్యాగమిలలో

## పాట - 97

ప. దేవా నా దేవుడవు నీవే వేకువనే నిను వెదకెదను
నీ బలమును నీ ప్రభావమును చూడవలెనని పరిశుద్ధ
ఆలయమందు నేనెంతో ఆశతో కనిపెట్టియున్నాను.

1. నీళ్ళు లేక ఎండియున్న దేశమందు సహితము
నా ప్రాణము నీకొరకు తృష్ణగొనియున్నది
నీ మీద ఆశచేత నిన్ను చూడాలని
నా శరీరము కృశించుచున్నది.

2. రాత్రిజాములందు నిన్ను ధ్యానించు వేళలో
జుంటె తేనె దొరికినట్లు తృప్తి కలుగుచున్నది
ఉత్సహించు పెదవులతో నా జీవితకాలము
పాడుచుండును స్తుతియించు చుందును.

**పాట - 98**

ప. నీలాల కన్నుల్లో కన్నీరు నీకేలా చిన్నిప్రాణమా
నాకున్న నేస్తమా నిను గన్న తండ్రియేసు
నీతోడు ఉండగా కలత ఏలనే - కన్నీరు ఏలనే

1. కన్న కలలన్నీ కన్నీటి వ్యధలైపోగా మదిని తొలిచే
వేదన నిన్ను కలచివేసినను కన్నతండ్రిగ యేసయ్య నీ
కనుల ముందర నిలవగా కడలి అలవలే కష్టములన్నీ
కరిగిపోవునుగా ఏలవేదన నీకేల చింత
ఎదలోపలంతా గత భారమేల నీ చింతలన్నీ
నీ భారమంతా - శిలువలో ప్రభు మోసెన్

2. కలిమి లేములలో ఆత్మీయ బంధువు యేసయ్యా
కరుణ గల నిజస్నేహితుడై నిను ఆదరించునుగా
గాయపడిన చేతితో నీ కనుల కన్నీరు తుడువగా
హృదయవేదన ఎరిగి యేసు నిన్ను ప్రేమించు
నీ అడుగుజాడలు ఎరిగిన యేసు నిను విడువడెన్నడు
యెడబాయడెప్పుడూ నిన్న,నేడు,రేపు ఏకరీతిగా ఉన్న
యేసు నాధుని ప్రార్థించు

## పాట - 99

ప. కారుమోయులు దారిలో కఠిన శిలల నేరలో వెలుగు
విరులు వెలసి కనుల విందు సేయ జాలునా...

1. ఇరుకు లోయ నడుములో కరకు రాతి అడుగులో
మరణభయము నార్పివేయు కరుణజలము లూరునా

2. ఎండినా ఎడారిలో మండుటెండ నేరలో
మధురవాయు తటులు వీచి మనసు సేదదీరునా

3. రుధిర సిక్త నదములో హృదయ భగ్నపదములో
మధురమృదుల ప్రదములైన మాటలెన్నవచ్చునా

4. స్వామి యేసు శిలువలో జీవజలపు నదులలో
హృదయ క్షుదను దీర్చు క్రీస్తు విమలసుధలు నిండగ

## పాట - 100

ప. నీ శిలువను నీవు మోసి కొండనెక్కినపుడైనా
నీ విలువను తెలియరైరి పామరులు – పాతకులు దైవ
ఘాతకులు నీ మరణం దైవానికి దహనమని నీ
సహనం ధర్మానికి ఖననమని హేక్రీస్తు ప్రభో హేవిశ్వవిభో

1. ముళ్ళ కిరీటం పెట్టి మోర్ధమొంచినపుడైనా
నీ తలలోపలి తలపులు తలపరైరి అంతకులు
అంధకులు ఆత్మ వంచకులు మేకులు కొట్టే చేతులు
మేను తాకినపుడైనా నీ మెత్తని ఎడద లోతు కానరైరి
కర్కశులు రక్కశులు లోక కంఠకులు

2. అమాయకులు హంతకులని క్షమను చల్లినపుడైనా
నీ హృదయోన్నత శృంగం కానరైరి దానవులు
దుర్మతులు నీతి వర్జితులు రాళ్ళదెబ్బలను కొట్టి
రక్తమోడ్చినపుడైనా కరుణాబ్ధుణ రక్త కాంతి కానరైరి
కల్మషులు కిల్బిషులు మూఢ ఛాందసులు

## పాట - 101

ప. ఉన్నత స్థానములో మమ్మును నిలుపుటకు నీ స్థానము
విడిచి దిగివచ్చిన యేసు నీకే ఆరాధన...నీకే నా స్తోత్రము

1. మహిమ కిరీటమును మేము ధరించుటకై
ముళ్ళ కిరీటమును నీవు ధరించితివే

2. పరిశుద్ధులుగాను మమ్మును ఉంచుటకై
పాపిగా మా కొరకై ఎంచబడితివయ్యా

3. ఆశీర్వాదముతో మమ్మును నింపుటకు
శాపములన్నింటిని భుజముపై మోసితివా

## పాట - 102

ప. శిలువధారి నిన్నుపిలచే - మధుర భాషతో
కలుషమెల్ల కడిగే ప్రభువు ఎంతో ప్రేమతో

1. దోషమేమి లేని రాజుకెందుకీ శ్రమ
దురిత జనులు కసితో నిన్ను చంపనెంచిరా
కఠిన శిలలు కరిగె నేడు కన్నీరు కార్చుచూ
ఏల ఈ శ్రమ -4 ఇంకేల ఈ శ్రమ కలుషమెల్ల

2. కాంతులీను రాజు మోము చిన్నబోయెనా
మధురమైన నీదు స్వరము మూగబోయెనా
సూర్యచంద్రు లలిగి వెలుగు దాచివేసిరా

## పాట - 103

యూదా ఓ యూదా
యేసు ప్రభుని ప్రేమ ఎంత మధురము
నీ హృదయమంతా కఠినమాయెనా

1 ఉంటివి నీ వొకనాడు ప్రార్థించే తోటలో
ఉన్నావేమి ఈనాడు ప్రేమనమ్మేబాటలో

2 విశ్వజ్యోతి యేసుతో అడుగులెన్నో వేశావు
సిరికన్య నిన్ను పిలువ చీకటిలో నిలిచావు

## పాట - 104

ప. నీ అడుగు జాడలలో నీ వెలుగు నీడలలో
అడుగులో అడుగేసి నడవనా యేసయ్యా

1. నీ నీతి బాటలలో నా భీతితొలగునని
చేతిలో చెయ్యేసి చెప్పవా యేసయ్యా

2. నీ కంటి చూపులతో నా పంట పండునని
కను సన్నలతో నాకు తెలుపవా యేసయ్యా

3. నీ నోటిమాటలతో నాలోటు తీరునని
నోరార ఒకమాట పలుకవా యేసయ్యా

## పాట - 105

ప. ఆత్మ నింపుమా జీవాత్మ నింపుమా
పరమ పావనాత్మ నీదు వరములీయుమా

1. కలుషదోష భారములే బ్రతుకు కృంగదీసినవి
వ్యాధిబాధలేకములై ఖేదమాయెను
ఘనదైవామా... నీ దాపుచేర్చి ప్రాపు చూపుమా
అనుదినము నీదు ఆశ్రయాన సేద దీర్చుమా

2. అహము ఇహము పాశములై వ్యధలపాలు చేసినవి
పొడలు పాప పొడలు చేత ఏహ్యమాయెను
కరుణాత్మశ్రీ ఆ.... ఈ తరుణమెంచి శరణమియుమా
తృతణమైన బ్రతుకు కూలిపోక జాలిచూపుమా

## పాట - 106

ప. ఏథేను తోటలో ఆదాము అవ్వతో
నోరారా మాట్లాడినావే యెహోవా
మాతోటి మాట్లాడవా మా ప్రార్ధనాలింపవా దేవా

1. సాతాను శోధింప పాపమ్ములో దింప
నినువీడి దూరమ్ముగా ఎనలేని ఘోరమ్ముగా

పారిపోతిమి దేవా ప్రాపు చూపుము త్రోవ
హిస్సోపుతో కడగవా దేవా ఇకనైన మముకావవా దేవా
2. పాపమ్ము పరిహార్చ లోకమును వెలిగించ
నీ సుతుని ధరకంపగా ప్రభుయేసు జన్మించగా
మోక్షమార్గము చూపి రక్షణాత్మను చేర్చి
శిక్ష బాపిన దైవమా అక్షయము మాకీయుమా
3. ఒకసౌలునే మార్చి పౌలుగా దరిచేర్చి
ఒక లాజరును లేపిన నీమహిమనే చూపినా
ఒక దొంగ నినువేడ పరదైసులో చేర
కనికరించినదైవమా శరణుమాపై చూపుమా దేవా

## పాట - 107

ప. అమ్మా ! ఇతడే నీ కుమారుడు పావన జననీ నిను
పోషించుటకు స్వీకరించుమో అమ్మా నీవు...
నీ కుమారుడే ఇతడు నీకుమారుడే
1. జగదేక మాతగా జీవనజ్యోతిగా తల్లివిగా
ప్రేమ దేవతగా ప్రేమతో అనంత సేవలతో
లోకములో నిన్ను కాపాడునులే
2. మనలేని యాతనలో నేనీ శిలువలో ఈ స్థితిలో
నిన్ను మరువనులే బాధలే నిన్నింక చేరవులే
స్నేహములో యోహాను ఎంతో ఘనుడే ॥నీ॥
3. పరలోకరాజ్యమే నా ఆలయముగా దేవునితో నేను
ఉందునులే దేవుడే పవిత్ర ఆత్మమమే కానుకగా
మీకు చేకూర్చునులే నిన్ను గాచులే ఆయన మిమ్ముగాచులే

## పాట - 108

ప. తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరికే తెలియదని
వీరిని క్షమించుమోయని యేసు శిలువలో
వేడుకొన్నది కృప చూపే క్రీస్తు ప్రేమ స్వభా శత్రవుకే
మేలు చేయు ప్రభో

1. జనబాధలో తను తలదాల్చి తనదేహము బలిగా చేసి
మనదోషము ప్రభుతొలగించి శత్రువులను తాను
క్షమించి దయగల ఆ ప్రభుయేసు నెరవేర్చిన ఘనత్యాగమిది
2. దేవుడు వైరుల ప్రేమించి బహుమేళ్ళను చేసిన రీతి
హింసించే వారి గురించి క్షమాపణ వేడుకొమ్మని
క్రైస్తవ ప్రేమను కల్గి ప్రభు బాటలో కొనసాగుమని
3. దేవుని రాజ్యాధినేతయే ప్రేమమూర్తి యేసునాథుడు
ప్రభు ప్రేమను మదిలో నిల్పి ప్రజలను ఆ ప్రేమతో
నింపే కనికరము సమకూర్చి ప్రతివారికి క్షమ చూపుమని

## పాట - 109

ప. పదములు చాలని ప్రేమ ఇది స్వరములుచాలనివర్ణనిది
కరములు చాపి నిను కౌగలించి పెంచిన
కన్నవారికంటే ఇది మిన్నయైనప్రేమ వారినిసహితము
కన్న ప్రేమ ప్రేమా ఇది యేసుప్రేమా
ప్రేమా ఇదితండ్రి ప్రేమ
ప్రేమా ఇది ప్రాణమిచ్చిన ప్రేమ కలువరి ప్రేమ
1. నవమాసములు మోసి ప్రయోజకులను చేసిన
కన్నబిడ్డలే నిన్ను వెలివేసినా తన కరములు చాపి
ముదిమివచ్చువరకు నిన్నెత్తుకొని ఆదరించు ప్రేమ
ఆ వేదనంత తొలగించెడి ప్రేమ
2. మేలులెన్నో పొంది – ఉన్నత స్థితి కెదిగిన స్నేహితులే
హృదయమును గాయపరచగా మేలులతో నింపి
అద్భుతములు చేసి క్షమియించుట నేర్పించెడిప్రేమా
శాంతితో నిన్ను నడిపించెడి ప్రేమా

## పాట - 110

ప. సువార్త సునాదము వినిపించుటయే ఎంతో ధన్యత
మాకిలలో సువార్త ప్రకటన చేయుట యందు
సిగ్గు పడువారము కానేకాము

1. కష్టములెన్నైనా ఎదిరించెదము నష్టములెన్నైనా
భరియించెదము శోధనలెన్నైనా ప్రార్థించెదము
ఓర్పుతో దేవుని స్తుతియించెదము
2. ఇలలో ఆస్తులు అతిశయం కాదు క్రీస్తును కలిగిన
అతిశయం మాకు దేవుని కొరకై జీవించెదము
జీవమార్గములో సాగెదమిలలో

## పాట - 111

ప. విశ్వాసి ఓ విశ్వాసి నిలబడియున్నావా
విశ్వాసి నీ విశ్వాసములో జారిపోయావా అంతము
వరకు నిలబడువాడె దీవెన పొందును దైవదీవెన
1. అబ్రాహామును చూడు దేవుని మాట నమ్మెను
ఎక్కడికి వెళ్ళవలెయునో ఎరుగకయే వెళ్ళెను
కుమారుని బలినిచ్చుటకు వెనుతిరుగని
విశ్వాసము చూడు ఆ... విశ్వాసమే విశ్వాసులకు
తండ్రిగా అతనిని మార్చింది
2. లోకమంతా పాడైనా – నోవాహు నీతిని చూడుమా
మాటెవ్వరు వినకపోయినా దేవుని – మాటకు
విధేయుడై నిందలెన్నో భరియించి ప్రభువు
మాటను నెరవేర్చెను చూడు ఆ ... విశ్వాసమే
కుటుంబానికి రక్షణగా నిలిచింది
3. యేసేపును దానియేలును షద్రకు మేషకు
అబేద్నగొలుసు ప్రాణాలర్పించుటకైనా వెనుదిరుగ
లేదు ప్రభు కొరకు సింహముల బోనులో అగ్ని
గుండములో వీరిని చూడు ఆ... విశ్వాసమే
దేశాధికారులుగా వీరిని మార్చింది

## పాట - 112

ప. బంగారం అడుగలేదు – వజ్రాలు అడుగలేదు
హృదయాన్ని అడిగావయ్య ఆస్తుల్ని అడుగలేదు
అంతస్థులు అడుగలేదు నాకోసం వచ్చావయ్య

అ.ప. కన్నీటిని తుడిచావయ్యా – సంతోషాన్ని
ఇచ్చావయ్య మనుషులను చేసావయ్య– నీ
రూపాన్ని ఇచ్చావయ్య ॥2॥ నా యేసయ్య ॥4॥

1. పాపాన్ని బాపెటి – శాపాన్ని బాపెటి నాకోసం
వచ్చావయ్య కష్టాన్ని తీర్చెటి – నష్టాన్ని ఓర్చేటి
నా కోసం వచ్చావయ్య ॥కన్నీటిని॥

2. రక్షణను అందించి – రక్తాన్ని చిందించి మోక్షాన్ని
ఇచ్చావయ్య ధనవంతులునుగా మమ్ములను
చేయను దారిద్ర మొందావయ్య ॥కన్నీటిని॥

## పాట - 113

ప. భజియింతుము రారే యేసుని స్తోత్రగీముతో
గళములెత్తి కీర్తింతుము శ్రేష్టగానముతో
కొనియాడి పాడెదము కీర్తించి పొగడెదము

1. రారాజు క్రీస్తును రమ్యముగా సేవించి
ప్రభువుల ప్రభువును పూజించి స్తుతియించి
సుందరుడగు యేసు నామం ఆ...ఆ...ఆ..
స్తుతించి భజించి తరించి పాడెదము ॥భజి॥

2. పాపములను బాపును ప్రభు యేసుని రక్తధారలు
పరమున నిను చేర్చును ప్రభుని దివ్యవాక్కులు
పాపములను వీడి యేసుని ఆ...ఆ...ఆ...
స్తుతించి భజించి తరించి వేడెదము

## పాట - 114

ప. క్రీస్తు పుట్టెను - పశుల పాకలో పాపమంతయు
రూపుమాపను సర్వలోకమున్ - విమోచింపను
రారాజు పుడమిపై - జన్మించెను

అ. సంతోషమే - సమాధానమే ఆనందమే
పరమానందమే అరె! గొల్లలొచ్చి
జ్ఞానులొచ్చియేసుని చూచి కానుకలిచ్చి పాటలు
పాడి - నాట్యములాడి పరశించిరే

1. పరలోక దూతాళి పాటపాడగా పామరుల
హృదయాలు పరవశించగా అజ్ఞానము అదృశ్య
మాయెను-అంధకార బంధకములు తొలగి పోయెను

2. కరుణగల రక్షకుడు - ధరకెగెను- పరమును వీడి
కడుదీనుడాయెను వరముల నొసగ పరమతండ్రి
తనయుని - మనకొసగెను రక్షకుని ఈ శుభవేళ

## పాట - 115

ప. దేవరనీ దీవెనలు - ధారాళముగను వీరలపై
బాగుగ వేగమె దిగనిమ్ము - పావన యేసుని ద్వారగను

1. దంపతులు దండిగనీ - ధాత్రిలో వెలయుచు
సంపదలన్ సొంపుగ నింపుగ పెంపగుచూ
సహింపును వీరు సుఖించుటకై

2. ఈ కవను నీ కరుణన్ - ఆఖరు వరకును
లోకములో శోకము లేకయె యేకముగా
బ్రాకటముగను జేకొనుము

3. ఇప్పగిది నెప్పుడును - గొప్పగు ప్రేమతో నొప్పు
చుదా మొప్పిన చొప్పున దప్పకను మెప్పుగ
బ్రతుకగ బంపు కృపన్

4. తాపములు పాపములు –మోపుగ వీరిపై
రాకుండగ కాపుగ బ్రాపుగ దాపు నుండి
యాపదలన్నియు బాపుచున్

## పాట - 116

ప. దొరకును సమస్తము – యేసు పాదాల చెంత
వెదకిన దొరకును – యేసు పాదాల చెంత
యేసయ్యా – యేసయ్యా – నీకు సాధ్యమైనది లేనే
లేదయ్యా యేసయ్యా – యేసయ్యా నీకు
సమస్తము సాధ్యమేనయ్యా

1. బేతనీయ మరియ యేసు పాదాలను చేరి
కన్నీళ్ళతో కడిగి – తలవెంట్రుకలతో తుడిచి
పాదాలను ముద్దుపెట్టుకొని – పూసెను విలువైన అత్తరు
చేసెను శ్రేష్ఠ ఆరాధన – దొరికెను పాపక్ష మాపణ

2. యాయిరు అను అధికారి – యేసు పాదాలను చేరి
బ్రతిమాలుకొనెను – తన పండ్రేడేండ్ల కుమార్తెకై
చిన్నదాన లెమ్మని చెప్పి – బ్రతికించెను యేసుదేవుడు
కలిగెను మహదానందము దొరికెను రక్షణ భాగ్యము.

3. పద్మాసు దీపమున యోహాను యేసుని చూచి
పాదాలపై పడెను – పరవశుడై యుండెను
పరలోక దర్శనం – చూచెను తానే స్వయముగా
దొరికెను ప్రభుముఖ దర్శనం – దొరికెను ఇల
మహా భాగ్యము.

## పాట - 117

ప. బెత్లెహేములో సందడి – పశుల పాకల సందడి
శ్రీ యేసు పుట్టాడని – మహారాజు పుట్టాడని

1. ఆకాశములో సందడి – చుక్కలలో సందడి
వెలుగులతో సందడి –మిలమిల మెరిసే సందడి

2. దూతల పాటలతో సందడి – సమాధాన వార్తతో
సందడి గొల్లల పరుగులతో సందడి – క్రిస్మస్
పాటలతో సందడి
3. దావీదు పురములో సందడి – రక్షకుని వార్తతో
సందడి జ్ఞానుల రాకతో సందడి – లోకమంతా సందడి.

## పాట - 118

ప. జీవనదిని నా హృదయములో ప్రవహింపజేయుమయా
1. శరీరక్రియలన్నియూ నాలో వశియింపచేయుమయా
2. బలహీన సమయములో నీ బలముప్రసాదించుము
3. ఎండిన ఎముకలన్నియూ – తిరిగి జీవింప చేయుమయా
4. ఆత్మీయ వరములతో – నన్ను అభిషేకం చేయుమయా
5. హల్లేలూయా ఆమేన్ హల్లెలూయా– హల్లెలూయాఆమేన్

## పాట - 119

ప. స్తుతియు ఘనతయు మహిమ నిరతము యేసుకే
చెల్లును మహిమ రాజుకే యుగయుగాలకు స్తోత్ర
సంగీతము సర్వలోకం చేరుడి సర్వసృష్టి పాడుడి
ఏకస్వరముతో గళమెత్తి పాడుడి
ఆ....ఆ...ఆ..హల్లెలూయా ఓ...ఓ...ఓ.. హోసన్న
1. సర్వభూమికి రారాజు సకలజగతికి దేవదేవుడు
దీనుల లేవనెత్తువాడు విరోధమును అణచువాడు
మార్గమును తెరచువాడు అడుగులు స్థిరము
చేయువాడు ।ఆ.ఆ.॥
2. సర్వపాప పరిహారకుడు నమ్మదగిన సహాయకుడు
అన్నిటిలో ఉన్నవాడు నిరంతరము నిలుచువాడు
ఉన్నతుడు మహోన్నతుడు మరణపు ముల్లువిరచినాడు

## పాట - 120

ప. రక్షకుడుదయించినాడట మన కొరకు పరమ
రక్షకుండుదయించినాడట రారె గొల్ల బోయులారా
తక్షణమునబోయి మన నిరీక్షణ ఫలమెందుదాము

1. దావీదు వంశమందు ధన్యుడు జన్మించినాడు
దేవుడగు యెహోవా మన దిక్కుదేరి చూచినాడు

2. గగనము నుండి డిగ్గి ఘనుడు గాబ్రియేలు దూత
తగినట్టు చెప్పె వారికి మిగుల సంతోషవార్త

3. వర్తమానము జెప్పి దూత వైభవమున పోవుచున్నాడు
కర్తను జూచిన వెనుక కాంతుము విశ్రమంబపుడు

4. పశువుల తొట్టిలోన భాసిల్లు వస్త్రముల జుట్టి
శిశువును కనుగొందురని శీఘ్రముగను దూతదెల్పె

5. అనుచు గొల్లలొకరికొకరు ఆనవాలు జెప్పుకొనుచు
అనుమతించి కడకు క్రీస్తు నందరికిని దెల్పినారు.

## పాట - 121

ప. రండి యుత్సాహించి పాడుదము
రక్షణ దుర్గము మన ప్రభువే

1. రండి కృతజ్ఞత స్తోత్రముతో – రారాజు సన్నిధి
కేగుదుము, సత్ ప్రభునామము కీర్తనలన్
సంతోషగానము చేయుదుము

2. మన ప్రభువే మహాదేవుండు ఘన మహాత్యము
గల రాజు, భూమ్యాగాధపు లోయలును భూధర
శిఖరము లాయనవే

3. తండ్రి కుమారశుద్ధాత్మకును దగుస్తుతి మహిమలు
కల్గుగాక,ఆదిని ఇప్పుడు నెల్లప్పుడు నయినట్లు
యుగములనౌను ఆమేన్

## పాట - 122

ప. శ్రీకరుండా శ్రీ యేసునాధా శ్రీమంతుడవు
సృజనాత్ముడా హొసన్నా హల్లేలూయా

1. పాపభారము - భరించయినావు పాపినైన
నా కొరకేగా పవిత్రతో - నీ పాద సన్నిధిలో
పరవశింతును - పరమప్రభో

2. మరణపు ముల్లును విరిచినీవు మృత్యుంజయునిగా
మరి లేచినావు మహిమోన్నతుడా -
నీ మహిమలను మహిలో నేను చాటెదను

3. ఆశీర్వాదముల్ నిచ్చెడివాడా అందుకో నా స్తుతి మాలికా
అప్పుడై నను ఆదరించి అభిషేకముతో నింపితివే

## పాట - 123

ప. కలములతో వ్రాయగలమా కవితలతో
వర్ణించగలమా కలలతో వివరించగలమా నీ
మహొన్నతమైన ప్రేమ ఆరాధింతును, రారాజువు
నీవే, నాతండ్రివి నీవే నిను విడువను,ఎడబాయను

1. ఆకాశములు నీ మహిమను వివరించుచున్నవి
అంతరిక్షము నీచేతి పనిని వర్ణించుచున్నది
దేవా నా ప్రాణము నీ కొరకై తపించుచున్నది
ఆరాధింతును, రారాజువు నీవే, నా తండ్రివి నీవే

2. సెరాబులు, కెరూబులు నిత్యము నిన్ను
స్తుతియించుచున్నవి మహాదూతలు ప్రధాన
దూతలు నీ నామము కీర్తించుచున్నవి

## పాట - 124

ప. కలలా ఉన్నది నేనేనా అన్నది
నిజమౌతున్నది నీవు నాతో అన్నది
నిరాశల నిశిలోన ఉషోదయం వచ్చింది
యేసు నీ ప్రేమే నన్ను బ్రతికించెను.

1. మనుష్యులంతా మనసే గాయపరచి
పురుగల్లే నను నలిపేయ జూచినా
సూరుడల్లే వచ్చి నీవు నాకు ముందు నిలిచావు
నాకు బలము నిచ్చినావు ఆయుధంగా మార్చినావు
చల్లనీ నీడలో నిత్యము నిలువనీ

2. శూన్యములో నాకై సృష్టిని చేసి
జీవితాన్ని అందముగా మలచేసి
మాట నాకు ఇచ్చినవాడు దాన్ని నెరవేర్చువాడు
నిన్ను పోలి ఎవరున్నారు నన్ను ప్రేమించువారు
యేసుని ప్రేమను ప్రతిదినం పాడనీ

## పాట - 125

ప. నీ ప్రేమను గూర్చి నిరంతరం నేను పాడెదన్
ప్రతినిత్యము నీదు కీర్తినిగూర్చి నేను కొనియాడెదన్
అద్వితీయుడా అజేయుడా శ్రీమంతుడా
శ్రీ యేసురాజా దేవా నీకే నా స్తోత్రముల్

1. నను కాపాడు దేవుడవు నీవు కునుకవు నిదుపోవు
నా రక్షణకర్తవు నీవు నీయందే నాకు అతిశయము
దేవా నీకే నా స్తోత్రముల్ ॥4॥
నే నెల్లప్పుడు యెహొవా నిన్నే
స్తుతియించెదనయ్యా నేనెల్లప్పుడు యెహొవా
నిన్నే ఘనపరచెదనయ్య-2 ॥అద్వి॥

2. నీ కార్యముల చేత నన్ను సంతోషపరచుచున్నావు
నీప్రేమను స్మరించుకొనుచు నేనుత్సహిం
చుచున్నాను దేవా నీకే నా స్తోత్రముల్ ॥2॥
నే నెల్లప్పుడు యెహోవా నిన్నే ప్రేమించెదనయ్యా
నే నెల్లప్పుడూ యెహోవా నిన్నే సేవించెదనయ్యా2॥అ॥

## పాట - 126

ప. హృదయపూర్వక ఆరాధన మహిమరాజుకే
సమర్పణ నిత్య నివాసి సత్య స్వరూపి నీకే దేవా
మా స్తుతులు

1. నా మనసు కదిలించింది నీ ప్రేమ నా మదిలో
నివశించింది నీ కరుణ... ఎంతో ఉన్నతమైన దేవా
క్షేమాధారము రక్షణమార్గము మాకుసహాయము నీవేగా

2. ఆత్మతో సత్యముతో ఆరాధన నే బ్రతుకు
కాలమంతా స్తుతికీర్తన నీకై పాడెదను యేసయ్యా
కృపా మయుడా కరుణా సంపన్నుడా నిత్యము
నిన్నే పూజింతును.

## పాట - 127

ప. నా రాజా... నా దేవా... స్తోత్ర గీతం పాడెదను
నా ప్రభువా... నా రక్షకా... ఉత్సహించి
ఆరాధింతును నిన్నే ప్రేమించుచున్నాను - నీకై
జీవించుచున్నాను.

1. నలిగిన వారికి నీవే మహాదుర్గము
దారి తప్పిన వారికి కృపామార్గము
నన్ను నడిపించు నీవే నా ప్రాణము

2. అడిగిన వారికి నీవే ఐశ్వర్యము
ఆత్మవరములతో నింపే అపురూప దైవము
తొలకరి వానతో నన్ను అభిషేకించుము

## పాట - 128

ప. నీవే ఆశ.. నీవే శ్వాస... నీవే ధ్యాస.... యేసువా
నీవే ప్రాణం.. నీవే గానం...నీవే ధ్యానం....
నేస్తమా తలచుదునే నాపై కురిసిన నీ
మధుర ప్రేమను నీ రూపులోనే నీ చేతిపనిగా
ననునీవు మలచితివే నీ శ్వాసతోనే నీ మహిమ కొరకే
నను సృజియించితివే

1. ఇహమున నా కొసగిన ఈ ధర ఎంత భాగ్యమని
తలచితి నే భ్రమచితి అంతయూ నాకు స్వంతమని
ఆశతో నేను పరుగిడితి ఇలలోన చెలిమికై
ప్రతి హృదయం స్వార్ధమయే ప్రేమను ప్రేమగా
చూపే మనసొకటి కలిగినా ఒక ప్రేమైనా కానరాదే
2. హృదయమో పులకించెను నీ ప్రేమ రుచించగనే
ధృఢమాయే నా మదిలో ఇక అంతయూ వ్యర్థమని
నా జీవన గమనాన్ని నీవైపు మలచి నీ అడుగులలో
నే నడచి నీ ప్రియమైన ప్రేమగా ఇలలో జీవించి
నీ కౌగిలిలో ఒదుగుదునే

**పాట - 129**

ప. వందనం... వందనం...వందనం...
గత కాలమంతా కాపాడిన దేవా వందనం
మేలులెన్నో చేసిన దేవా వందనం
మహిమాన్వితుడా మహోన్నతుడా
1. సాతానుపై జయమిచ్చావు వందనం స్వస్త పరచి
కాపాడినావు వందనం స్తుతించెదము
నిరంతరము నిన్ను స్తోత్రార్హుడా వందనం
2. అడుగుడి ఇవ్వబడునన్నావు వందనం అడిగినవన్నీ
ఇచ్చావు దేవా వందనం అందుకొనుమా
మా స్తుతి యాగము సర్వశక్తుడా వందనం
3. మా కొరకై ప్రాణమిచ్చినావు వందనం మమ్ము
విమోచించి రక్షించినావు వందనం మా కొరకై
తిరిగి రానైయున్నావు పూజార్హుడా వందనం

**పాట - 130**

ప. స్తుతికి పాత్రుడ యేసయ్యా నా స్వాస్థ్య భాగము
నీవయ్యా పూర్ణహృదయముతో పాడి కొనియాడెద
నీవే నా రక్షణ.. నీవే నా స్వస్థత.. నీవే నా విడుదల

1. పాప ఊబిలో నుండి పైకి లేపితివి
మరణఛాయను తొలగించి కరుణ చూపితివి
నీవైపేచూస్తూ నీతోనే నడుస్తూ నీదరికేచేరెదయేసూ

2. జీవాహారము నీవే.. జీవ జలము నీవే నీదు
నామమే శక్తి లేదు ఇలలోసాటి ప్రతి మోకా
లొంగును ప్రతినాలుక ఒప్పును యేసు రాజా నీ ఎదుట

## పాట - 131

ప. మార్గము చూపుము ఇంటికి నా తండ్రి ఇంటికి
మాధుర్య ప్రేమా ప్రపంచము చూపించుకంటికి

1. పాప మమతలచేత పారిపోయిన నాకు
ప్రాప్తించే క్షామము పశ్చాత్తాపము నొంది
తండ్రి క్షమగోరుచూ పంపుపు క్షేమము
ప్రభు నీదు సిలువ ముఖము చెల్లని నాకు పుట్టించె ధైర్యము.

2. ధనమే సర్వంబనుచూ సుఖమే స్వర్గంబనుచూ
తండ్రిని వీడితి ధరణీ భోగములెల్ల బ్రతుకు
మోసముజేయ వీగి నిను చేరితి దేహీ అని
నీవైపు చేతులెత్తిన నాకు దారిని చూపుము.

## పాట - 132

ప. నీ చిత్తమే నాలో నెరవేర్చిన దేవా నీ సేవకే నన్ను
పిలిచిన నాప్రభువా నా జీవితం నీకంకితం.
నా సమస్తం నీకంకితం నిను కీర్తింతును, నిను
ధ్యానింతును, నిను ప్రార్ధితును, నిను ప్రకటింతును

1. సమూయేలుతో మాట్లాడి నీవు న్యాయాధిపతిగా
పిలిచితివి గర్భమునుండగా ఇర్మియాను – నీ
ప్రవక్తగా చేసితివి నన్ను పిలిచిన దేవా ఎన్నుకున్న
దేవా ప్రేమ చూపిన దేవా – దీవెనలిచ్చిన దేవా

2. పేతురుతో నీవు మాట్లాడితివి నా సంఘమును కట్టుమని సౌలును పిలిచి పౌలుగా మార్చి నీ రూపములో నిలిపితివి

## పాట - 133

ప. ఒక్క పుణ్యకార్యముచే మానవునికి కృపాదానమే జీవ ప్రదమైన నీతినొసగుచూ నీ బలియాగమే కారణమాయెను. ఓ పుణ్యమూర్తీ ప్రేమా స్వరూపీ నీ అర్పణచే రక్షణ ప్రాప్తి - పాప పరిహారమే పొందితి

1. ఓ దేవుని మహిమా తేజమా – దైవా తత్వ మూర్తీ మంతమా తండ్రి చిత్తం నెరవేర్చుటకై విమోచన క్రయధనమైతివా

2. ఓ నీ మహాత్యము గల వాక్కుచే సర్వమును నిర్వహించువాడా పరిశుద్ధ జనముగ మమ్ముచేసి నీలో సంపూర్ణత నిచ్చితివే

## పాట - 134

ప. అనుదినము ప్రభుని స్తుతియించెదము అనుక్షణము ప్రభుని అనంత ప్రేమను అల్లుకుపోయేది ఆర్పజాలనిది అలుపెరుగనిదిప్రభుప్రేమ

1. ప్రతిపాపమును పరిహరించి శాశ్వత ప్రేమతో క్షమియించునది నాఅడుగులను సుస్థిరపరచి ఉన్నత స్థలమున నిలుపునది

2. ప్రతి రేపటిలో తోడై నిలచి సిలువ నీడలో బ్రతికించినది స్వర్గ ద్వారము చేరువరకు మాకు ఆశ్రయమిచ్చునది

## పాట - 135

ప. నీ పాదములే కడిగెదనయ్యా నీ పదములే నాకు శరణు యేసయ్యా

1. నా పాదములు కడిగెదవా ధరణిన వెలసిన దైవ
కుమారా నే నీచుడను – నను విడిచిపోవయా
నీ కృపకు నే చాలను యేసయ్యా
2. నీ పాదమును తుడిచెదను – పరిమళ ద్రవ్యంతో
పగిలిన హృదయంతో పరిశుద్ధుడా పాపుల రక్షకా – నీ
చెంతనే క్షమ దొరకునయ్యా

**పాట - 136**

ప. కన్నులెత్తి చూచుచూ కనికరమునే కోరుచూ కన్నీటితో
నేను వచ్చానయా సహాయకుడవు నీవే సమకూర్చువాడ
నీవే సమస్తమును సాధ్యపరచే నా యేసయ్యా
1. అబ్రహాము కన్నులెత్తిచూడగా పోట్టేలునుచూపించినావు
ప్రేమించిన కుమారుని కౌగిట చేర్చి
ఆశీర్వాద కర్తగా అతని చేసినావు వినయముతో నీకు
ఉండుటను నేర్పించు – విశ్వాసముతో కలిగే
విజయము నేర్పించు
2. ఇస్సాకు కన్నులెత్తి చూడగా – రిబ్కాను తోడుగ
నిచ్చావు కన్నతల్లి ప్రేమను కోల్పోవగా – దు:ఖ
నివారణ నిచ్చి దీవించినావు నన్ను కరుణించు – నాపై
కృపచూపు – నీ దివ్య ప్రేమతో నన్ను దీవించు.
3. దానియేలు కన్నులెత్తి చూడగా –దర్శించి మాట్లాడినావు
మర్మములెన్నో బోధపరిచనావు – బహు ప్రియుడని
నీవే అతని పిలిచినావు నన్ను దర్శించు – నాతో
మాట్లాడు – ప్రియమైన వానిగా నన్ను దృష్టించు.

**పాట - 137**

ప. ఈ షూలాయహే తేరేలియే మేరేలియే...
బర్భూరి జీవన్ తేరేలియే ఈషూలాయహే తేరేలియే

1. జీవన్‌సే ధక్ కర్ హేక్యూ ఉదా ఈషూహే దేతా
జీవన్‌మే ఆ.... అనంత్ జీవన్ తేరేలియే....
2. కాలీహే జీవన్‌తేరా హేబేకరా తరసఖాత ఈషు
తుర్ఘుపర్ కర్‌తాహేప్యార్ జర్ నోస జీవన్‌తేరేలియే...
3. ఈషూ బులాతాతుర్ఘుకో ఆఈషుపా
జీవన్‌క జల్‌సేపీకర్ హుజా అప్‌నీ ప్యాస్ నదియో
సజీవన్ తేరేలియే ఆ..ఈషు పా నహెూగ తోమెరా

## పాట - 138

ప. ఏ ముఖంబుతోడ వత్తు – యేసునాధ నీదుమ్రోల
కావరించి నిన్ను మఱచి – యేక మైతి బామరు
లతో – నేది దారి నిన్ను జేర నేమో తెలియదాయెను
1. నీచ పాప వర్తనంబు – పేచ మెల్ల బాపి ముందు
కాచి పెంచి నియమ నిష్ట లాచరణము నిలుపు
కొరకు దోషభార మెల్ల బాప బూచినీదె నిజముగా
2. తుట్టతుదకు నిన్నుజేర గట్టినాడ గంకణమును
వట్టిమాటకాదు నిజము పట్టి నడుపు పరమపురికి
బట్టుకొనుము నాదు చేయి మట్టిపాలుకాకమునుపే

## పాట - 139

ప. ఆనందమగు ముక్తి యేనా మందిరము
జ్ఞానిమానుగ జూచు దాని సుందరము
1. ముందు నా మనసు దేవుని కప్పగింతు నందరి
నస్మత్తుల్యముగా ప్రేమింతున్ సందేహ రాహిత్య
సరణిలో నిల్తు పొంద బోయెడి ముక్తి భువియందేగాంతు
2 బహు శోధనలు నాపై బడి వచ్చునపుడు
నహితాంధతమము నన్నడ్డుకొన్నప్పుడు
నిహబాధలన్ని నన్నెదిరించినపుడు నహహ
యేసుని వల్ల నమృతుండ నెపుడు

## పాట - 140

ప. నా యేసయ్యా నీకు సాటి ఎవ్వరూ లేరయ్యా
లోకమును ప్రేమించి భువిపైన ఏతెంచి
శిలువపై మరణము పొంది మరలా
పునరుత్థానుడవై లేచి మాకు నిత్య రక్షణ
నిచ్చినావయ్యా నీకుసాటి ఎవ్వరూ లేరయ్యా

1. వ్యాధిబాధల యందు కష్టకాలము నందు
తోడుగ నిలిచిన దేవా నీ వాక్యమును పంపి మము
ధైర్య,స్వస్థ పరచిన ప్రభువా ఏ స్థితిలో నేనున్నా
ఏ శ్రమలో నేనున్నా విడువని దేవుడు నీవే
ఎడబాయని వాడవు నీవేగా

2. పరిశుద్ధుడవు నీవే పరమాత్ముడవు నీవే జీవాధిపతివైన
దేవా మా కొరకు రానున్న రాజాధిరాజా యేసయ్యా
తరతరాలుమారినా యుగయుగాలుగా మారినా
మారనివాడవునీవే మార్పు చెందనివాడవు నీవేగా

## పాట - 141

ప. వినవా మనవి యేసయ్యా మలినము నాగతం
పగిలెను జీవితం చేసుకో నీ వశం

1. లోకస్నేహమే కోరి దూరమైతిని వీడిపోయి నీ దారి
ఓడిపోతిని విరిగిన మనసుతో నిన్నుచేరాను
చితికిన బ్రతుకులో బాగుకోరాను నన్ను స్వీకరించి
నీతో ఉండనీ యేసయ్యా నా తండ్రి నీవేనయ్యా

2. ఆశ ఏది కనరాక బేలనైతిని
బాధలింక పడలేక సోలిపోతిని అలసిన కనులతో
నిన్ను చూసాను చెదిరిన కలలతో
క్రుంగిపోయాను నన్ను సేదదీర్చి సంతోషించనీ
యేసయ్యా నా దైవము నీవయ్యా....

## పాట - 142

ప. ఓ దివినేలే ప్రభుని చుడ నా ఆత్మ పయనము
సాగిందినా యేసు నాకై మార్గము చూపెను
ఆ స్వామి నాతో ధ్యానముచేసెను

1. శ్రీ యేసునాధుని సేవా స్రవంతిలో
ఆ జీవనావలో సాగించు యాత్రలో
ఆ నిర్మల కెరటాలలో ఆ ప్రశాంత జలదారిలో
నా యేసు హస్తాలలో ఆ క్రీస్తు కనుఛాయలో
నా ప్రాణమే పావనాత్మను చూసింది
నా జీవమే దేవ దేవుని చూసింది.

2. ఈ లోక ఆశలో భోగాల హాయిలో
నా మేను తూలెను శోకాన కూలెను
ఆ పాపము పోవాలని నా శాపము తీరాలని
ఆ మోక్షము చేరాలని ఆ దేవుని చూడాలని
నా జీవమే యేసు శరణను కోరింది
నీ ప్రాణమే క్రీస్తు కరుణను కోరింది.

3. ఆ మోక్ష రాజ్యమే ఆనంద సాగరం
ఆత్మీయధ్యానమే ఆలోక జీవనం
ఆ భక్తుల స్తోత్రాలతో ఆ ప్రసన్న గీతాలతో
ఆ అమృత రాగాలతో ఆ మంజుల గానాలతో
దూతావళి దేవ సన్నుతి చేస్తుంది. పరలోకమే
శాంతిశోభతో వెలిగింది...

## పాట - 143

ప. వందిత శుభగుణశాలీ మానవ మోచక
దయాంబురాశి అగణితదూత ప్రణుతా పతితావన

1. ఆది పాపశా పంబుగ ధరపై ముళ్ళనొసగి మా
క్రూర కరములకు నినుహింసించెడి మార్గము

జూపితే మాకొరకేయా శిక్ష భరించితే నాదు
యేసువా నాటి యెహోవా భళిరే ఈ దౌర్భాగ్య
నరులపై నీదు కృపాబాహుళ్యమింతయా
2. నాకపు ఘనమం దిరపు నివాసము కన్నపతితప్ర
క్షాళిత మానవ హృదియే ఘనమని మముదయ
గంటివే మమునీమహిమా లయముగా జేసితే
నాదు యేసువా నాటియెహోవా భళిరే ఈ
నిర్భాగ్య నరులపై నీ కరుణా దాతృత్వమింతయా

**పాట - 144**

ప. నీ దయలో నీ కృపలో నిలుపుమో దేవా
నీ మహిమా రాజ్యమునకు నడుపుమో ప్రభువా
ప్రియ యేసుని నామములో మా ప్రార్థన
ఆలించుమా ప్రభు యేసుని రక్తముతో మా
దోషము క్షమియించుమా
1. నీ ప్రేమకై నీ కరుణకై మా బ్రతుకులాసించగా
నీవిచ్చు మహిమ ఆనందం కోరి మామనసులే
వేచెగా కరుణ సింహాసనాశీనుడా జీవకిరీట
మియ్యుమా నీ ప్రియకుమారుడేసుతో
మహిమ రాజ్యంలో ఉంచుమా
2. నీ జీవ ఫలము మా కీయుమా నీ కొరకై
ఫలియించగా షాలేము రాజా దయచూపుమా
నీకృపలో మము నిలుపుమా యెరుషలేములో
సియోను కొండపై మమ్ము నీతో జత చేయుమా
నీపరమరాజ్య సువార్తికులుగా మమ్ముపోషించికాయుమా

**పాట - 145**

ప. ఏ పాటిదో నా జీవితం ఏలాంటిదో ఆ నాగతం
ప్రభుయేసులో నా జీవితం మారిపోయెగా

ఆనాగతం నన్ను ప్రేమించినా నాకై మరణించినా
నన్ను విడిపించినా యేసుకే ప్రభుయేసు నీకే
స్వాగతం.. మారిపోయేగా ఆ నాగతం

1. ఎందుకో పుట్టానని నా బ్రతుకే దండగని
పనికిరాని వాడనని పైకి అసలే రాలేనని
పది మంది నన్ను చూసి గేలి చేయువేళ
పనికొచ్చే పాత్రగనను చేసిన పరిశుద్ధునిగా
ననుమార్చినా యేసయ్యా నీకే స్తోత్రము
మెస్సయ్యా నీకేస్తోత్రము...

2. అందచందాలు లేవని చదువుసంధ్యలే అబ్బని
తెలివి తక్కువ వాడననీ లోకజ్ఞానమే లేదని..
పరిశుద్ధాత్మతో నను నింపినా శిలువసాక్షిగా ననుమార్చినా

## పాట - 146

ప. ఓ మరణమా ఏదో రోజు నా కొరకు వెతుక్కుంటూ
వస్తావు అదేరోజు నీ కౌగిలిలో బందీనైపోతాను.

1. మరణము చూడక బ్రతుకు నరుడెవడు లోకంలో
మరణవశం కాకుండా తప్పించుకొనువాడెవడూ
ఎంత స్థిరుడైననుగాని నీటి బుడగవలె ఉన్నాడు
నీడవలెనున్నాడు....

2. క్రీస్తు కలిగి యున్న మరణం నిత్యజీవమిస్తుంది
క్రీస్తులేని మరణం నీకు నరక వేదనిస్తుంది
మరణమును పొందక మునుపే
పాపములు ఒప్పుకొనుమా క్రీస్తు చెంత చేరుమా...

## పాట - 147

ప. ఓహోప్రేమమయా అలసిపోతిమి మా యాత్రలో
మరచిపోతిమి మా గమ్యమేహెూ...
అయ్యా ఓ... అయ్యా యేసయ్యా శరణయ్యా....

1. రాతిరంతా శ్రమపడినామయ్యా
మా శ్రమలో మేము భ్రమలా మిగిలిపోతిమయ్యా
నీ రాకతో మా శోకము తీర్చు మా ప్రభువా
2. నీటిపై నీవే నడిచినావయ్యా
పెనుతుఫాను గాలినే అణచినావయ్యా
పేతురును నీటిపై నీవే నడిపించినావయ్యా
ఈనాడు మా నావను నడిపించు మా ప్రభువా
3. నడిసాగరంలో సుడిగుండాలాయె
మా పేద బతుకుల్లో వడగాడ్పులాయె
ముందేమి జరుగునో మాకేమి తెలుసయ్యా
మా కందరికీ నీవే చుక్కానివి ప్రభువా
దానేలు, మార్కు, పౌలు అల్లక్కడ తీరాన
ఓ గుడికనపడుతోంది ఒక్క ప్రార్థన చేసుకుని
మళ్ళీ మన ప్రయాణాన్ని సాగిద్దాం....

## పాట - 148

ప. నీవే నీవే నన్ను పిలిచిన స్వరము నన్ను కలిసిన
వరము స్తుతిగాన సంపద నిన్ను చేరాలని నాదీన
మనసు నీవేచూడాలని ప్రయాసతో ప్రయాణమైతిని
1. నీ తోడు నాకుండగా ఏదిగులు నా కుండదు...
నీ చెలిమి నాకుండగా కన్నీరే నాకుండదు ప్రతికీడు
తప్పించు పరిశుద్ధ గ్రంథం నా కొరకైపంపావయ్యా
ఏచోటనైనాఏపల్లెనైనా నీపలుకె బంగారమాయెనయా
2. నోవాహునూ నడిపిన నావికుడు నీవేనయ్యా
సంద్రాన్ని చల్లార్చిన ఆశక్తి నీవేనయ్యా
దావీదు ప్రార్థన ఆయోబు వేదన కనిపెట్టిచూసావయ్యా
నా దు:ఖ భారం నాశాపభారం నీలోనెకరగాలయ్యా

## పాట - 149

ప. నా యేసుతోనే నా సాగెదన్ నా జీవితాంతము
ఆ ప్రేమలోనే కొనసాగెదన్ నాఊపిరి ఆగే వరకూ

1. నీతోడు ఉండగా మా జీవితాలకై కన్నీటి వ్యధలే
మాకుండవుగా దేవా రావా మా యేసు నాధా
మము బ్రోవగ రావా మా క్రీస్తు నాధా....

2. మా జీవితనీడవై మా నిత్యానందమై
నీ సాక్షిగా ఇలలో మమ్ము నిలుపుమా
మా ప్రేమ రాజా మా పావనాత్మా
అతి త్వరలో మమ్ము నీ దరిచేర్చుమా.

## పాట - 150

ప. ఈ చిన్నవారిలో ఒక్కరైన నశించుట పరమతండ్రి
చిత్తముకాదు ప్రభుయేసు ఇష్టము కాదు

1. తప్పిపోయిన గొర్రియ కోసము
అరణ్యమును అంతా తాను వెదకి వెదకును ...
దారితప్పిన గొర్రియను కనుగొని
మంచి కాపరి సంతోషించును ..

2. జారిపోయిన నాణెము కోసం ఇల్లంత ఊడ్చి
తాను వెదకి వెదకును పడిపోయిన ఆత్మను
కనుగొని నిజసంఘము సంతోషించును..

3. తండ్రి ఇల్లు ఒదలివెళ్ళిన కరువు కాలమందున
తాను కళ్ళు తెరచెను. తిరిగివచ్చెనా.. వాణ్ణి
చేర్చుకొని పరమతండ్రి సంతోషించును ..

## పాట - 151

ప. కూర్చుందును నీ సన్నిధిలో దేవాప్రతిదినం
ధ్యానింతును నీ వాక్యమును దేవా ప్రతిక్షణం
నిరంతరం నీ నామము నే గానము చేసెదను
ప్రతిక్షణం నీ సన్నిధిని అనుభవించెదను...

1. ప్రతి విషయం నీ కర్పించెద నీ చిత్తముకై
నే వేచెద నీస్ఫూర్తి నే పొంది నే సాగెద
నీ నామమునే హెచ్చించెద నాఅతిశయము నీవే
నాఆశ్రయము నీవే నా ఆనందము నీవే
నా ఆధారము నీవే... యేసూ... యేసూ...
2. ప్రతిదినము నీ ముఖ కాంతితో నాహృదయ దీపం
వెలిగించెద నీ వాక్యానుసారం జీవించెద
నీఘనకీర్తిని వివరించెద నా దుర్గమునీవే
నా ధ్వజము నీవే నా ధైర్యము నీవే
నా దర్శనం నీవే  యేసూ... యేసూ..

## పాట - 152

ప. యెహోవా బహుమానము దేవుని గర్భఫలము
మన పిల్లలె స్వాస్థ్యము...
1. యౌవ్వన కాలమందు కలిగిన పిల్లలు
అంబుల పొది నిండుగ నింపుకొనిన ధన్యులు
గుమ్మములందు వారు విరోధులతో వాదింతురు...
2. దేవుని యందు భక్తి, భయమున్న పిల్లలు
దేవుని వారసులు క్రీస్తుతోడి వారసులు
బలవంతుని చేతిలో బాణములు వంటి వారు....
3. దేవుని దీవెనలను పొందిన పిల్లలు
ఒలీవ మొక్కలై బల్లచుట్టూ ఉందురు
ఫలించు కొమ్మవలే నీ ఇల్లాలుండునులే...

## పాట - 153

ప. యేసు రక్తమే జయము జయమురా
శిలువ రక్తమే జయము జయమురా
ధైరాన్ని శౌర్యాన్ని నింపెనురా
తన పక్షము నిలబడిన గెలుపు నీదేరా !

1 బలహీనులకు బలమైనదుర్గము ముక్తి
యేసురక్తము వ్యాధి బాధలకు విడుదల
కలిగించును స్వస్థతయేసురక్తము,శాంతికి స్థావరం
శ్రీయేసు రక్తం నీతికి కవచం పరిశుద్ధుని రక్తం
మృత్యువునే గెలుచు రక్తము పాతాళంమోయు రక్తము,
నరకాగ్ని బందించిన జయశీలి అంతటి రారాజు యేసయ్యే

2. పాపికి శరణం యేసురక్తం రక్షణ ప్రాకారము
అపవిత్రాత్మను పారద్రోలును ఖడ్గము యేసురక్తము
శత్రువు నిలువడు విరోధి ఎవ్వడు
ఏఆయుధము నీపైవర్థిల్లదు సాతాన్నే నలగగొట్టినా
వాడితలనే చితకగొట్టినా కొదమ సింహమై
మేఘారూఢిగా తీర్పుతీర్చవచ్చు రారాజు యేసయ్యే

## పాట - 154

ప. స్తుతించి పాడెదన్ స్తుతుల స్తోత్రార్హుడా
ఉత్సాహించి పాడెదన్ ఉదయ సాయంత్రము
స్తుతలు సింహాసనం మీద ఆశీనుడా
మా స్తుతి ఆరాధన నీకె చెల్లింతును.

1. గత కాలమంత నీవు మముకాచి కాపాడావు
వెతలన్నీ తీర్చావు గతిలేని మాపై నీవు
మితిలేని ప్రేమచూపి ఉత్తేజపరచి తృప్తిని ఇచ్చావు

2. కరుణా కటాక్షములను కిరీటములుగాను
ఉంచావు మాతలపై పక్షిరాజు యవ్వనమువలే
మాయవ్వనమునంతా ఉత్తేజపరచి తృప్తినీ ఇచ్చావు

## పాట - 155

ప. దేవా దృష్టించు మాదేశం నశించుదానిని బాగు
చేయుము పాపము క్షమియించి స్వస్థపరచుము
శాపము తొలగించి దీవించుము.

1 తూఫానులెన్నో మాపైకొట్టగా వరదలెన్నో ముంచివేయగా
పంటలన్నీ పాడైపోయె కఠిన కరువు ఆసన్నమాయె
దేశపు నిధులే ఖాళీఆయె బీదరికం నాట్యంబుచేయుచెండె
2. దేశాధికారులను దీవించుము–తగిన జ్ఞానము
వారికీయుము స్వార్థమునుండి దూరపరచుము
మంచిఆలోచనలు వారికీయుము
మంచి సహకారులను దయచేయుమోదేవా
నీతి న్యాయములు వారిలో పెట్టుము తండ్రీ
3. మతము అంటూ కలహాలే రేగగా–నీది నాదని భేదము
చూపగా నీ మార్గములో ప్రేమ నిండి ఉందని – ఈ
దేశమునకు క్షేమమునిచ్చునని క్రైస్తవము ఒక మతము
కాదని రక్షణ మార్గమని జనులకు తెలుపుము తండ్రీ

## పాట - 156

ప. ఎంతగానో ననుకాచిన నీదు కృపలను కొనియాడెద
ఎంతగానో నను మార్చిన నీదు మహిమకు
ప్రణమిల్లెద నా అంతరంగము స్తుతిపాడుచున్నది.
నా అంతరంగము నర్తించుచున్నది. నా కోసమే
నీవు వచ్చావు యేసయ్యా మెస్సయ్య.
1. బలహీనతలో నాదీనతలో నీరక్షణలో దాచావునన్ను
నా ఓటమిలో అసహాయతలో నీ సన్నిధిలో
నిలిపావునన్ను కరుణా సంపద నొసగి
తరగని దీవెన పంపి ధైర్యము నిచ్చిన పరిశుద్ధుడా
దర్సన మిచ్చిన పరిపూర్ణుడా
2. తలచిన కార్యము జరుగక మానదు తెలవారకనే
ప్రార్థించినా మహిమాలయమే నీ మందిరము
అడుగిడినా చాలు అభిషేకము ఇద్దరు ముగ్గురు
నీనా మమందున ప్రార్థించిన చోటేఉంటానని

అడిగిన వెదకిన తట్టిన వారికి దొరికే వాడిగ
ఉంటానని మాటను ఇచ్చిన మహనీయుడా
మానసపుత్రుడ మహదేవుడా

## పాట - 157

ప. మహోఘనుడవు మహో రాజువు
మృత్యుంజయుడవు మా దేవుడవు
నిత్యం హల్లెలూయ నిత్యం స్తుతులయ్యా
నీకే పాడెదము యేసయ్యా
నీవు తప్ప వేరే దేవుడే లేడయ్యా స్తోత్రాలేసయ్యా

1. అలసంద్రాన్ని నీవు పాయలుగా చేసినావు
అలయక అద్దరికి ఆనందముగ చేరినాము
శ్రమల ప్రవాహములో తోడుఉండి నడిపి
నన్ను చేర్చినావులే ।నిత్యం హలే।

2. శూన్యములో నుండి సృష్టిని నీవు చేసినావు
శూన్యమైన నా బ్రతుకును సౌందర్యముగా మార్చినావు
పదివేల మందిలో అతి సుందరడగు దేవుడు నీవేలే

## పాట - 158

ప. అంజూరపు చెట్టు వలే అందముగా ఉన్నావా?
అపరాధలనే ఆకులతో అలరారుచున్నావా?

1. ఆశించిన ఫలములు లేక దూషించబడితివా నీవు
ఆయన సమయమునీకిచ్చి ఫలియించుమని చెప్పి
అత్యంత ప్రేమ స్వరూపి ఆశతో నీకై వేచెను

2. కృపతో నిన్ను రక్షించుటకు నీ శిక్షను తొలగించుటకు
నీ పాప విమోచన కొరకు తన ప్రాణము
బలిగానిచ్చెను అత్యంత ప్రేమ స్వరూపి ఆశతో నీకై వేచెను.

## పాట - 159

ప. ఓ బాటసారి విడు సాతానుదారి
ఓ బాటసారి నడు ఇది యేసుదారి
అలసి సొలసి వేసారిన
అదిగో చూడు యేసు వైపు ఓసారి

1 మనం పరదేశులం యాత్రికులం
మనం లోకాశలు వదులుదాం
ఈ లోకం అస్తిరము పరమే శాశ్వతం
నేడే పరలోకం వైపు పయనిద్దాం

2. అబ్రహాము గుడారములో నివశించే పునాది గల
పట్నంకై ఎదురు చూసే ఇశ్రాయేలును కడవరకు
ఆ దైవం నడిపించే ఇపుడూ, ఎపుడూ తన దారిలో
నడిపించున్.

## పాట - 160

ప. మనిషిని చేసిన దేవుడు మనిషిగా పుట్టాడు
మానవులలో తావులేక మ్రానుపై మరణించాడు

1. హొూసన్నా అని పాడిన వాళ్ళు యేసుని మోముపై
రువ్వేను రాళ్ళు ప్రేమ మూర్తి యేసుని కళ్ళు
కార్చెను వారికై కన్నీళ్ళు

2. కొండలు గుండెలు పగిలి కుమిలెనా
బండలు బద్దలాయెను కలతతో కఠిన మాయెను
మానవ హృదయం కరుణా మూర్తిని బాధించుటకు

3. దేవుని పోలిక కలిగిన మనుజులు దేవుని ఎరుగక
పోవుట సాధ్యం సృష్టికర్తను విడచి జనులు
సృష్టిని పూజింప ఏమి న్యాయము

## పాట - 161

ప. ఆరాధన అధికస్తోత్రము నాయేసుకే నేనర్పింతును
నా యేసుకే నా సమస్తము

1. పరమదూత సైన్యము నిన్ను కోరి స్తుతింపగా
వేనోళ్ళతో నేపాడెదన్ నే పాపిని నన్ను చేకొనుము

2. కరుణధార రుధిరము నన్ను తాకి ప్రవహింపగా
నా పాపమంతయు తొలగిపోయెను
నా జీవితం నీకే అంకితం

## పాట - 162

ప. నీ కోసమే నా కోసమే ప్రభు యేసు
ముష్కరులకు అప్పగించుకొనెనువాళన చేయబడి
అపహసించబడుటకు మన కొరకు రిక్తుడాయెను

1. భారమైన శిలువను భుజము మీద మోపిరి
శిలువ మోయలేక ప్రభువు తల్లడిల్లెనే
కురేనీయుడు సీమోను శిలువను మోసాడు
నీవు ప్రభుని కొరకు ఏమి చేతువు

2. అరచేతులలో ప్రభుని కొట్టిరే పిడికిళ్ళు బిగించి
గుద్దిరే బొండకు బిగియించి కొరడాలతో కొట్టిరే
సొమ్మసిల్లి సోలిపోయి నాడు

3. చేతులను కాళ్ళను శీలతో బిగించెరే
తలపైన ముళ్ళ కిరీటం పెట్టిరే
ప్రక్కలోన బళ్ళెముతో గ్రక్కు పొడిచారే
ప్రభుయేసు మన కొరకు మరణించాడే

## పాట - 163

ప. అలసిన వారిని తృప్తి పరుచుమో దేవా
కృంగిన వారిని బలపరచే ప్రభూ
తృప్తి పరచుమో దేవా ఆశించుచుంటిని
సంతృప్తి పరచుము నన్ను నాదు ప్రాణమును

1. నీసన్నిధిలో సమృద్ధితో సంతృప్తి పరచుము నన్ను
నీ స్వరూప దర్శనముతో నా ఆశ తీర్చుకొందును
2. నీమందిరములో మేలులతో నాహృది తృప్తిపరచును
ఆనంద ప్రవాహములతో నాకు తృప్తి కలుగును

**పాట - 164**

ప. ఆదియు నీవే అంతము నీవే ఆధారం నీవే ఆశ్రయం నీవే
నాఆశయు నాశ్వాసయు నాఆశ్రయం నాసర్వంనీవే
1. క్రొత్తపాట నే పాడెదన్ గళమెత్తి కీర్తించెదన్
నీవే నా రాగము నీవే నా గానము
2. రక్షణ నీవే ప్రభు నా నిరీక్షణ నీవే
నీవే నా మార్గము నీవే నా గమ్యము
3. స్తుతి ఘనత మహిమలు నీకే చెల్లింతును
నిన్నే ప్రేమింతును నీకై జీవింతునూ

**పాట - 165**

**ప.** ప్రేమామయా నా యేసయ్యా
అందుకొనుము నా స్తుతి యాగము
ఓహోహోహో...హోసన్నా ఆహ హల్లెలూయా
1. చెరసాలలో ఉన్న పౌలు సీలలన్
ప్రార్థించగా విడిపించితివి ఈ దీనుని ప్రార్థనాలకింపుమా
నా హృదయంలో వసియింపుమా
2. నాలో ఉన్న ఆశలన్నియు నెరవేర్చి బలపరచితివి
నీవిచ్చిన గొప్ప రక్షణకై
జీవితకాలమంత స్తుతియించెదన్

**పాట - 166**

ప. ఓ యవ్వన జనమా ప్రభుని కీర్తించుడి
ఓ యవ్వనా జనమా ప్రభుని కొనియాడుడి
సదా సదా ప్రభుని కీర్తించుడి
మహిమ ఘనత సతతమాయనకే

1. వాక్యమే ఆధారం బ్రతుకు ప్రభు బాటలో
ప్రార్థనే నీ బలం చేయుము ఆసక్తితో
యేసయ్య ఇచ్చిన సర్వాంగ కవచము
అత్యంత శ్రేష్ఠము ధరియించి ఫలించుమా
2. జయిస్తే శోధన ధన్యత నీ సొంతము
క్రీస్తే నీ గమ్యము మరువకుము ఎన్నడూ
ప్రభు తట్టి చూచుచు పరుగిడుము ఓర్పుతో
ఎదురించు సాతానును వాక్యమే నీ ఆయుధం

**పాట - 167**

ప. కాచి కాపాడినావు నన్ను రక్షించినావు
గడచిన కాలమంతా నన్ను రక్షించినావు
నీవే నా తోడుగా అండగా నిలిచినావు
1. ఇశ్రాయేలీయుల జనాంగమును
ప్రేమతో నీవు పిలిచినావు
నలువది యేళ్ళ ప్రయాణములోకొరత లేక నడిపినావు
2. అబ్రహామును ఆశీర్వదించి
గర్భఫలమును ఇచ్చినావు ఆస్తి ఐశ్వర్యం
సర్వసంపదలిచ్చి శారా కోరిక తీర్చినావు

**పాట - 168**

ప. నూతన పరచుము దేవా నీ కార్యములు మా యెడల
సంవత్సరాలెన్నో జరుగుచున్నను
నూతన పరచుము నా సమస్తము
అ. పాతవి గతించిపోవును సమస్తము నూతనమగును
నీలో ఉత్సహించుచు నీకై ఎదురు చూతును
1. శాశ్వతమైనది నీదుప్రేమ ఎన్నడైనమారనిదినీదుప్రేమ
దినములు గడిచిన సంవత్సరాలెన్ని దొర్లినా
నా యెడ నీదు ప్రేమ నిత్యము నూతనమే

2. ప్రతి ఉదయం నీ వాత్సల్యముతో
నన్ను ఎదుర్కొందువు నీదు కరుణతో
తరములలో ఇలా సంతోష కారణముగా
నన్నిల చేసినావు నీకే స్తోత్రము

## పాట - 169

**ప.** చేయి పట్టుకో నాచేయి పట్టుకో జారిపోకుండా నే
పడిపోకుండా యేసు నా చేయి పట్టుకో

1. కృంగిన వేళ ఓదార్పు నీవేగా నను ధైర్యపరచే
నాతోడు నీవేగా మరువగలనా నీ మధురప్రేమను
యేసు నా జీవితాంతము

2. లోకసంద్రము నాపై ఎగసినా విశ్వాస నావలో
కలవరమే రేగినా నిలువగలవా ఓ నిమిషమైననూ
యేసు నా చేయి విడిచినా

## పాట - 170

ప. యేసయ్యప్రేమఎంతోమధురం పాపినికరుణించుప్రేమ
తన ప్రాణమునిచ్చి కాపాడునులే
తన రెక్కల క్రింద దాచునులే

1. ఒంటరినై నేను ఉన్నప్పుడు జంటగనిలిచెను ఆ ప్రేమ
ఆదరణే లేక ఉన్నప్పుడు ఆదరించెను ఆ ప్రేమ
ఎవరూ లేరని ఏడ్చినప్పుడు నేనున్నాననె ఆ ప్రేమ
కరుణించెను నన్ను కృపచూపెను నాకు
కరుణామయుడు నా యేసయ్యా

2. కష్టాలలోకుమిలిఉన్నప్పుడు కడతేర్చెను నన్ను
ఆప్రేమ కన్నీటిగాథలో ఉన్నప్పుడు కన్నీరు తుడిచెను
ఆప్రేమ కలవరిపడి నేను ఉన్నప్పుడు కనికరించెను
ఆప్రేమ కలతలు బాపి కరములుచాపి తన కౌగిట
నన్ను దాచెనుగా

## పాట - 171

ప. నా మంచి దేవా నీ మంచి కార్యాలను
నేను పాడి స్తుతించెదను
నీ సన్నిదిలో నిలచి నీ మేళ్ళను తలపోసి
నిన్ను కొనియాడి కీర్తింతును
నా రాజువు నీవే నా అధిపతి నీవే
ఆరాధించెద నిన్నే ఆరాధన ఆరాధనా నీకే

1. నీ ప్రేమతో నను పిలిచి నీ రక్షణ నా కిచ్చి
నీ సొత్తుగా నన్ను చేసితివే నీ చేతితో నన్ను చెక్కి
నా రక్షణ నీవే నిరీక్షణ నీవే ఆరాధించెద నిన్నే

## పాట - 172

ప. మట్టివిరా వట్టివిరా - మన్నువురా మన్నువురా
కాయము మాయము-ఖాయమురా అయ్యయ్యో

1. అటు చేసి ఇటు చేసి- అందరిని మోసం చేసి
సంఘాన్ని రెండుగా చీల్చావే- అయ్యయ్యో
నీ గోతిలో నువ్వే పడ్డావే అయ్యయ్యో

2. నువ్వేసిన వేషాలు- నువు చేసిన మోసాలు
నరకాగ్నికి నిన్ను చేర్చునులే- అయ్యయ్యో
నరకాగ్నిలో కాలిపోదువులే- అయ్యయ్యో

3. నీ పాపం ఒప్పుకుంటే -ఆ పాపం విడిచిపెడితే
పరలోకం నిన్ను చేర్చునులే -అయ్యయ్యో
నీ పాపం కడిగివేయునులే -అయ్యయ్యో

## పాట - 173

ప. శుద్ధహృదయం కలుగజేయుము నాలోనా ఆ

1. నీ వాత్సల్యం నీ బాహుళ్యం
నీ కృప కనికరం చూపించుము
పాపము చేసాను దోషినై యున్నాను

తెలిసియున్నది నా అతిక్రమమే
తెలిసియున్నది నా పాపములే
నీ సన్నిదిలో నా పాపములే ఒప్పుకొందునయా

2. నీ జ్ఞానమును నీ సత్యమును
నా అంతర్యములో పుట్టించుము
ఉత్సాహ సంతోషం నీ రక్షణానందం
కలుగజేయుము నా హృదయములో
నీ సన్నిధిలో పరిశుద్ధాత్మతో నన్ను నింపుమయ్యా

## పాట - 174

ప. ప్రేమ పంచే గుణమే నీదని
ప్రాణమిచ్చిన త్యాగం నీవని తిరిగి లేచిన ఘనతే
నీదని చాటెద త్వరలో వచ్చువాడవు నీవని
తీర్పు తీర్చువాడవు నీవని
లోకమంతా నీ సువార్తను ప్రకటించెద

1. నీ ప్రేమ అమరం అత్యద్భుతం
నీ కృప నాకు చాలు నిత్యం జయము జయము
హోసన్ననుచూ నిన్ను గూర్చి నే పాడెద
సర్వ జనులు నిన్ను నమ్మాలని ప్రార్థించెద

2. నీ రక్తమిచ్చి నను రక్షించి పరిశుద్ధ జనముగా
ఏర్పరచితివి ఎత్తబడెదము రాకడలో జీవింతుము
కలకాలం యేసు ప్రేమకు సాటి లేదని ప్రకటించెద

## పాట - 175

ప. నవ్వండి నవ్వండి మనసారా నవ్వండి
నవ్వునిచ్చిన యేసయ్యను మీరు నమ్మండి
చిరునవ్వు నిచ్చిన యేసయ్యను నమ్మి నవ్వండి

1. పాపం చేస్తూ బ్రతుకుతువుంటే నవ్వు రాదండి
ఆ పాపం ప్రభువు తీసివేస్తే నవ్వే నవ్వండి

2. లంచం సొమ్ము ఇంట్లో వుంటే నవ్వు రాదండి
కొంచెం సాయం పరులకు చేస్తే నవ్వే నవ్వండి
3. వడ్డీ సొమ్ము ఇంట్లో వుంటే నవ్వు రాదండి
దానం ధర్మం చేసేవారికి నవ్వే నవ్వండి
4. సంఘం సొమ్ము దోచే వారికి నవ్వు రాదండి
సంఘం కోసం త్యాగం చేస్తే నవ్వే నవ్వండి

**పాట - 176**

ప. అతి త్వరలో వచ్చుచున్నాడు యేసయ్యా
మేఘాసీనుడుగా ఆర్భాటంతో బూరధ్వనితో ॥2॥
మహామహిమ ప్రభావంతోను
దూతల సమూహంతోనూ ॥2॥
1. ఈ లోక కార్యాలందు ఎంత కాలం సంతొసిస్తావు
ఆ యేసు పిలుపుకు నీవు పలుకవా
ఈ నాడే ఆయన వైపు తిరుగుము
నీ బ్రతుకునే ఆయన కర్పించుము
2. దేవునుగ్రత త్వరలో రానైయున్నది
కాల్చివేయును అంధకార సంబంధులను
నీతిమంతులు పరలోకం స్వతంత్రించుకొందురు
నిత్యజీవము కలిగి ఆనందింతురు
ఇక కొంత కాలమె ఈలోక కష్టాలు
ఈ జీవితాంతం వరకు యేసకు నిలిచెదము

**పాట - 177**

ప. జీవితమంటే కష్టసుఖాల సంగమమోరన్నా
ఈ రెండిటఏది వద్దనుకున్నా సాధ్యము కాదురన్నా
ఆ దేవదేవునికే తప్పలేదు ఇది ఈ భువిపైన
ఓరి ఓరన్నా నీవు తెలుసుకో ఓరన్నా
తొందరపాటు వద్దురనీకు జయము నీదేరన్నా

1. సాధ్యమైన పని చేసుకోక నీవు సాధ్యము
కానిదెట్టుకొని అప్పు సొప్పు చేసి పొలము
తాకెట్టుబెట్టి ఇల్లుగట్రా కూడకుదవ బెట్టి
ఆ పనిగాక అప్పుతీరక చావేదిక్కని బిక్కుబిక్కుమని
సావబోకురన్నా నీవు తెలుసుకో ఓరన్నా
2. ఒక్కసారికి ఓడిపోతిననో లేక
ప్రేమ పేరిట మోసపోతిననో
సాదించాలనుకొని సాదించలేదని
ప్రాణత్యాగము కొడి గట్టకురన్నా
చెమటోడ్చి పెంచిన తండ్రి ప్రేమ మరచి
గోరుముద్దలు పెట్టిన తల్లిప్రేమ
సృష్టించిన నీ సృష్టికర్తను మరచి
ఒంటరినని మోసపోకుమా ఓరి ఓరన్నా
3. మన పాపభారం తీసుకొని యేసు
మనకై సిలువను మోసుకొని
అర్పించినాడు ప్రాణమునే సామి
కొనితెచ్చినాడు నిత్యజీవమునే ఆసామిమార్గము
తెలుసుకొని నీవు భారమంతా తనపైవేసుకుని
సాగిపోరన్నా నీవు తెలుసుకో ఓరన్నా

## పాట - 178

ప. నీ ఆరచేతిలో చెక్కుకుంటివి నను ప్రభువా
నీ నీడలో దాచుకొంటివి నను దేవా
నీ రెక్కల చాటున దాగుకొని ఇల జీవించెదను
నీవు చేసిన మేళ్ళను తలచుకొని ఇల జీవించెదను
నా కన్నీ నీవే దేవా నా బ్రతుకు నీకే ప్రభువా
1. దీపముగా నీవాక్యాన్నిచ్చి తిన్ననిత్రోవలో నన్నునడిపి
జారిపడకుండాకాపాడితివి కొండతేనెతోనన్నుతృప్తిపరచి
అతిశ్రేష్ఠమైన గోధుమలిచ్చి ఆశ్చర్యకార్యాలెన్నోచేసితివి

2. ఆత్మశక్తితోనన్ను అభిషేకించి అంధకార శక్తులపై
విజయాన్నిచ్చి ఆశ్చర్యకార్యాలెన్నో చేసితివి
శత్రువుల ఎదుట భోజనమిచ్చి ఎక్కలేని కొండలు
ఎక్కించితివి నా గిన్నె నిండి పొర్ల జేసితివి
నీ ఆత్మతో నన్ను అభిషేకించితివి ॥నా కన్నీ॥

**పాట - 179**

ప. గడ్డిపువ్వలాంటిది మానవ బ్రతుకు
ఎందుకయ్యా వెతుకులాట చచ్చేవరకూ
సూర్యుడు వస్తే పువ్వు రాలిపోతుంది
మరణం వస్తే నువ్వు రాలిపోవాలి
పువ్వులా రాలిపోవాలి

1. నల్లని నీ తలలో తెల్లని వెంట్రుకలొచ్చి
గుర్తు చేస్తున్నాయి నీ వయసుని
నీ సమయం ఆసన్నమైనదని
ప్రాణం పోక ముందే ప్రభుని నమ్ముకో
సమయం ఉండగానే రక్షణను పొందుకో

2. అందరు నీ వారని అన్నీ నీవేనని మోసపోతున్నావా
ఓ సోదరా నీదసలీ లోకమే కాదురా
లోకాశలనుండి  దూరముగా పారిపో
పరిశుద్ధునిగా బ్రతికి ప్రభు చెంతకు చేరిపో

**పాట - 180**

ప. సంతోష వస్త్రం మాకు ధరియింప చేసావు
మా దు:ఖ దినములు సమాప్తపరిచావు
సంతోషం యేసు వందనము
నీవిచ్చిన ఈ సంతోష వస్త్రముకై
స్తుతిస్తోత్రం ప్రతి నిత్యం మాదేవా నీకేఅర్పితము

1. నిత్యసుఖములు కలవు నీ సన్నిధిలో
దీవెన కలదు నీ ప్రతి మాటలో
విడువను ఎడబాయనని వాగ్ధానమిచ్చి బలపరిచావు
2. రక్షణ ఆనందం మాకిచ్చావు
మా క్రయ ధనమంతా చెల్లించావు ఏ తెగులు
నీ గుడారములో సమీపించదని సెలవిచ్చావు

## పాట - 181

ప. కరములు చాపి నిన్ను యేసు పిలచుచున్నాడు
నీ పాపముల్ నీదోషముల్ క్షమించును యేసు
నీ రోగముల్ నీ శాపముల్ తొలగించును యేసు
1. శిలువలో గాయముల్ పొంది
రుధిరము ధారపోసి నీ పాపములన్ కడిగెనుగా
నీ హృదయము యేసున కిమ్ము
2. శిరముపై ముళ్ళ కిరీటం చేతులలో గాయములు
కాళ్ళలో ప్రక్కలో నీకై పొడవబడెను

## పాట - 182

ప. ఏ నాటిదో ఈ బంధం నా యేసుతో అనుబంధం
ఆశ్చర్యమే నా జీవితం ఊహించలేను ఎన్నడు
1. నీ రక్త సంబంధముతో పరిశుద్ధ కుటుంబముతో
నను చేర్చిన ప్రేమ సాగరా
నిజమైన నీ ప్రేమకు నా పాదాబివందనం
2. తెరచాపవంటి జీవితం లోకప్రేమ సుడుల
మధ్యలో నలుదిశలా కృంగుతున్న వేళా
నిజమైన నీ ప్రేమతో నను నీ దరికి చేర్చినావే

## పాట - 183

ప. ఘనుడవు నీవు నరుడవు కావు దేవుడవు నీవయ్యా
పరమును విడచి నరులను పిలచి
కరములుచాపావయ్యా నీవేనా యేసయ్యా నాకొరకై శిలువలో
ప్రాణం పెట్టావయ్యా హా హా హల్లెలూయ

1. పరలోకపు తండ్రి మా ప్రియ తండ్రి
మేమేమి చేసిన నీ ఋణము తీరుతుందా
మరణపు అంచునా నే తాకినా సరే
నీ సువార్తను ప్రకటింప మానము
2. నీ చిత్తము లేనిదే మేము బ్రతుకలేము
నీ ప్రేమ చూపించి చేయి పట్టి నడిపించు
కృపలను కురిపించు కరుణామూర్తి నీవని
కన్నీటితో నీకు ప్రార్థించుచున్నాము

**పాట - 184**

ప. కోయిలనై నీ దివ్య చరితం తియ్యగా నే పాడనా
కోమల సుమమై నీ ప్రేమ పరిమళం
మెల్లగ వెదజల్లెన ప్రభు మెల్లగా వెదజల్లెన
తియ్యగా నే పాడనా
1. కొమ్మ కొమ్మను చేరి నీ ప్రేమ చరితం
ఎల్ల ఎల్లలు దాటి వినిపించనా
రెక్కలెల్లార్చును చక్కని నీ రూపం
మక్కువతో నాలో ప్రసరించవా
2. నీ కరుణ కిరణాలు నను తాకగా
నా హృదయం సుమము వికసించగా
నీ ప్రేమ మధురం నలు దిక్కులలో
వెదజల్లుచు నే పరిమళించనా ప్రభు

**పాట - 185**

**ప.** ఈ గాలి వానలోన ఏ కాకినైయున్న
నీ ప్రేమ నెరిగినవేళ నిన్ను నేవిడజాల
1. యే గమ్యము లేకనే నేనుంటిని
ఈ బ్రతుకు భారమేనని నేనంటిని
నీదు వాక్యం నాలో నిలిపి నిత్యజీవం చూపినావు

2. ఏ దారి లేని వాడనై నేనుంటిని
ఏ దిక్కులేని వానిగా పడియుంటిని
దరికి చేర్చి కనికరించి ఆశ్రయముగా నిలిచినావు

**పాట - 186**

ప. దేవా నీవే మహోన్నతుడవు ప్రభువా నీవే
మహారాజువు నీ నీడలోనే కదా సంతోషం
నీ తోడులోనే కదా స్తుతి స్తోత్రం
నీసేవలోనేకదా ఉత్సాహం యేసయ్య ఘనపరచును

1. స్తుతులు పాడుచు కీర్తించెదన్
నీ ప్రేమ పంచుచు సేవించెదన్
దేవా నీవే నిత్యుడవు ప్రభువా నీవే రక్షకుడవు
నీ మేళ్ళు మరువక సన్నుతించెదం
నీ నామం విడువక స్తుతియించెదం

2. వేదనందున వేడుకొందును శోదనైనను
వెంబడించెదం దేవా నీవే మార్గము నీ రక్షణే
ఆధారము నీ కరుణతో మన్నించుము
నీ శిలువరక్తంతో శుద్ధిచేయుము

**పాట - 187**

ప. చాటించుదాము అనుదినము ప్రకటించుదాము
అనుక్షణము యెహోవా శక్తి గలవాడని
యెహోవా పూజ్యనీయుడని

1. ఎంత ఘోరపాపినైన క్షమియించు దేవుడని
సమయముండగానే నమ్ము యేసే ప్రభువని
నమ్మిన వారినందరిని రక్షించువాడనని
నమ్మినవారందరికి శిక్ష ఖాయమని

2. చేయిపట్టి లేవనెత్తి తన మార్గం చూపునని
పూర్ణమనస్సుతో నమ్ము యేసే ప్రభువని
తన ప్రజలను ఎన్నటికి విడువని దేవుడని
విడువక నిను నడిపించే శక్తి పూర్ణుడని

## పాట - 188

ప. విడువని నేస్తమా చెరగని బాష్యమా
శాశ్వత స్నేహమా మరువని బంధమా
మనసూ..2 మిళితమై కుదిరిన బావమా
చేయి......2 పట్టినదై చెదిరిన వాస్తవమా

1. నిజ స్నేహం కలకాలం ఉంటేనే మాధుర్యం
తోడుగను నీడగను ఉండాలన్నది ధ్యేయం
నీతోనే ఉంటానని నీ వెంటే వస్తానని
నా ఆశే నీ ఆశయం మిత్రమా

2. ప్రాణ స్నేహమే సిలువ త్యాగమై నీవే నను కన్నావు
రక్తమిచ్చి రక్షనిచ్చి నీకై నను కొన్నావు
నాలోనే ఉండాలని నీ కోసమే బ్రతకాలని
నీ చెలిమే నా కలిమియే యేసువా

## పాట - 189

ప. నాలోఉన్న ఆనందం నాకున్న సంతోషం
నా జీవన ఆధారం నీవే కదా
నా ఆశ్రయము నా దుర్గము నా కోట నీవే యేసూ
నా బలమూ నా యేసుడే

1. గాఢాంధకారములో నే సంచరించిననూ
ఏ అపాయమునకు నే భయపడన్
నీ దుడ్డుకర్రయు నీ దండమును
నన్నాదరించును నా యేసయ్య

2. నే బ్రతుకు దినములలో కృపయు క్షేమమును
నా వెంట వచ్చును నన్నంటి యుండును
చిరకాలము నేను నీ మందిరావరణములో
నివాసము చేసెదను నా యేసయ్యా

## పాట - 190

ప. మన పాపబారం తను మోసెనే
తన రక్తమంతా వెలపోసెనే
పరలోక రాజ్యాన్ని ఇల దించెనే నీ కోసం

1. సిలువైన ఆ తండ్రి శిల కాదులే
తన ప్రేమ తన జాలి కల కాదులే
వెలిగించుకో నీ గుండెలో ప్రభురూపమను దీపము
ఆ కాంతిలో తొలగించుకో కడగండ్ల తిమిరాలతో
నీ కంటిలో నిండించుకో తన జాలి కన్నీళ్ళను

2. పరలోకమందు విశ్వాసముంచి
పరిశుద్ధ జీవనం గడపాలని
ప్రభవించెనే పూర్ణసంకల్పము ప్రభువాక్యమే సాక్షిగా
నీ కంటిలో నిండించుకో తన జాలి కన్నీళ్ళను

## పాట - 191

ప. ఏ రీతి నీ ఋణం తీర్చుకొందునేసువా
ఏ దిక్కులేని నన్ను ప్రేమించినావయ్యా
ఎంతో కృపను చూపి దీవించినావయ్యా

1. పాపాల సంద్రమందున పయనించు వేళలో
పాషాణ మనసు మార్చి పరిశుద్ధుని చేసావయా

2. నా పాప శిక్ష సిలువపై భరియించి నావయా
నా లోపములను గ్రహియించి
నన్ను క్షమియించినావయ్యా

## పాట - 192

ప. నా జీవిత గమ్యం జీవనాధారం నీవేనయా
నా జీవ మార్గంలో ఈ జీవ యాత్రలో
నీవే నా గమ్యం నీవే నా ఆశయం

1. కలవంటిది నీ జీవితం క్షణికంలో మాయమౌను
కోరికలు ఎన్నున్నా కోరేది నీ ప్రేమే
కరుణించి కనికరించు క్రీస్తేసువా
2. గడ్డివంటిది ఈ జీవితం గతియించి వాడిపోవును
గమ్యంబు చేర్చేది కేవలం నీ వాక్యం
గురియొద్దకే నన్ను నడిపించవా

**పాట - 193**

ప. కనురెప్ప పాటైన కను మూయలేదు
ప్రేమ.......ప్రేమ....ప్రేమ...........
నిరుపేద స్థితిలోను నను దాటిపోలేదు
పగలు రేయి పలకరిస్తోంది
పరమును విడిచి నను వరియించింది
కలవరిస్తోంది ప్రేమ ప్రాణమిచ్చిన కలువరి ప్రేమ
1. ప్రేమ చేతిలో నను చెక్కుకున్నది
ప్రేమ రూపులో నను మార్చియున్నది
ప్రేమను మించిన దైవం లేదని
ప్రేమను కలిగి జీవించమని
ఎదురు చూస్తోందిప్రేమ కలవరిస్తోంది క్రీస్తుప్రేమ
2. ప్రేమ లోగిలికి నను పిలచుచున్నది
ప్రేమ కౌగిలిలో బందించుచున్నది
ప్రేమకు ప్రేమే తోడవుతుందని
ప్రేమకుసాటి లేనేలేదని పరవసిస్తోంది ప్రేమ
కలవరిస్తోంది క్రీస్తు ప్రేమ

**పాట - 194**

ప. కన్నీరేలమ్మా కరుణించే యేసు విడువబోడమ్మా
కలవరపడకమ్మా కరుణించే
యేసు నిన్ను విడువబోడమ్మా
కరుణచూపి కలత మాన్పే యేసే తోడమ్మా

1. నీకేమి లేదని ఏమితేలేదని
అన్నారన్నా నిన్ను అవమానపరచారా
తలరాత ఇంతేనని తరువాత ఏమౌనోనని
రేపటిని గూర్చి చింతించుచున్నావా
చింతించకన్నా యేసు మాటను మరిచావా
మారాను మధురంగా మార్చెను చూసావా
2. నీకెవరు లేరని ఏంచెయ్యలేవని
అన్నారా నిన్ను నిరాశ పరచారా
పురుగంటి వాడనని ఎప్పటికీ ఇంతేనని
నా బ్రతుకు మారదూఅని అనుకుంటూ ఉన్నావా
నేనున్నానన్నా యేసు మాటను మరిచావా
కన్నీరు నాట్యంగా మార్చును చూస్తావా

**పాట - 195**

ప. క్రీస్తు సైనికుడా క్రీస్తు సేవకుడా
క్రీస్తు వాడవు కావాలి నీవు
ఎన్నో ఆత్మలు నశించుచుండగా
ప్రార్థించే ఆత్మను ప్రేమించే హృదయం
ప్రభు నిమ్మని వేడుమా సోదరా...
1. ఆపదలు ఎన్నెన్నో మనుజులనుచుట్టగా
ఆదరించే నాధుడే లేడే
ఆదరణ కలిగించే ఆత్మను ఇమ్మని
ఆత్మ నాధుని వేడుమా సోదరా
2. అక్రమము అవినీతి రాజ్యము నేలగా
ఆదుకునే నాధుడే లేడే
అందరిని ప్రేమించే హృదయాన్ని ఇమ్మని
అనుదినం ప్రార్థించి వేడుమా

## పాట - 196

ప. నీరాజనం వందనం నీ సేవకే అంకితం
నా మానసం మందిరం నీ పూజకే అంకితం
నింగి నేల నీరు గాలి ఎల్ల వేళ పొగడగా
పేద హృదయం తనివి తీరి నీకు పాట పాడగా
ల..........ల...........ల..........ల.....ల.......

1. తనువు మనసు నీకెసొంతం నిన్ను నేను వేడెదా
ఆత్మ దీపం వెలిగే నిరతం పరవశించి పాడగా
మనసు తోట పూలతోటి నీకు మాలనల్లెద
నీవు లేక నిమిషమైన బ్రతుక లేను నేనిల
దీనురాలు పేద గుడికి రా.....రా........ దేవా

2. కనుల కాంతి మసక బారి నీవులేని ఈ క్షణం
యేసు దేవా ప్రేమ దాత నీవే నాకు వెన్నెల
జీవజ్యోతి ఆరనీకు నా ప్రాణ నేస్తమా
శిరస్సు వంచి మోకరిల్లి నేను నిన్ను కొలిచెదా
పేదరాలి మొరను వినగా రా......రా......దేవా

## పాట - 197

జుంటె తేనె కన్న తియ్యనిది వెండి పసిడి కన్న తియ్యనిది
గుండె పొర్లుచున్న ప్రేమనీది యేసు నీనామము

1. సూర్యశక్తి కన్న ప్రకాశమైనది
పండు వెన్నెల కన్న నిర్మలమైనది
మంచు కొండల కన్న చల్లనిది యేసు నీ నామము

2. యేసు అసాధ్యుడవు నీవు
మరణాన్నే జయించిన ధీరుడవు
సర్వాన్నే శాసించే యోధుడవు నీకు సాటి లేరెవ్వరు

3. రక్షకా నీవెగామాబలముదేవామా దాగుస్థలము నీవే
నీవేనిజమైన దేవుడవుప్రణమిల్లి మ్రొక్కెదము

4. ఆకాశము కన్న విశాలమైనది
విశ్వమంతటిలో వ్యాపించియున్నది
ఊహలకందనిది ఉన్నతమైనది యేసు నీ నామము
5. లోకమంతటికి రక్షణ మార్గము
జనులకందరిని బ్రతికించు జీవము
సర్వకాలములలో నివశించు సత్యముయేసునీనామము

## పాట - 198

ప॥ స్తోత్రము చేసెదము స్తుతి గానము పాడెదము
మ్రోగుతాళములతో దేవా నిన్నే పొగడెదము (2)
జయమని పాడెదము జయ విజయము పాడెదము
మృతిని గెలిచి లేచిన దేవా నిన్నే కొలిచెదము (2)
జీవదాత యేసయ్యా జీవాధిపతివయ్యా యేసువా దైవమా
జీవదాత యేసయ్యా జీవాధిపతివయ్యా
ఆడిపాడి నిన్ను స్తోత్రము చేసెదము
మ్రోగు తాళములతతో దేవా నిన్నే పొగడెదము
మృతిని గెలిచి లేచిన దేవా నిన్నే కొలిచెదము
1. ఆదిలోనే ఉన్నవాడా అంతమే లేనివాడా
ఆత్మరూపివైనవాడా మా దేవా
రాగం తీసి రిపమరిస నాట్య చేసి తకిటదిమి ఆరాధించి
2. సర్వశక్తుడైనవాడా సర్వసృష్టి నిర్మాణకుడా
విశ్వమంతా ఏలుచున్న సర్వేశ్వరుడా (2)

## పాట - 199

ప. నా ప్రాణమా ఏలనే తొందర నీకు
ఏమని పాడెద నీవు ఎంతని పొగిడెదవు
సముద్రమంతా సిరాగా రాసినా
ఆకాశమే సరిపడదే నా యేసు ప్రేమను కొలువ

1. దుప్పి నీటి వాగు కొరకు ఆశించునట్లు
నా ప్రాణము నా దేవా త్రుష్ణగొనుచున్నది
జీవముగల దేవా నీ సన్నిధిని నేను
ఎప్పుడు వచ్చినను ఎలానె కనబడుదువు
ఆశతీర కన్నీళ్ళతో నీ పాదాలు కడిగెదను
2. హెర్మోను పర్వతము నుండి ఈసారు కొండ నుండి
నేను నిన్ను నా దేవా జ్ఞాపకము చేసుకొనుచున్నా
ఈ అలలన్నియు తరంగములన్నియు
నా మీద పొర్లిపారినా నీ కృప నను వీడిపోదు
నా జీవదాత నీ సన్నిధి నా తోడుగా ఉండును

**పాట - 200**

**ప.** చాలయ్యా నాకు చాలయ్యా
నీ కృప నాకు చాలయ్యా యేసయ్యా
నీ కృప వ్యర్థము చేయనయా.....
1. బలహీనతలో ఆత్మబలము గుణహీనతలో ఆత్మగుణము
బలపరచింది గుణపరచిందినీతి వస్త్రమును నాకిచ్చింది
2. అవమానములో నీ ఆదరణ ఆవేదనలో ఆనందతైలము
అలరించింది ఆదరించింది స్తుతివస్త్రమును నాకిచ్చింది

**పాట - 201**

**ప.** సంతోషమే నిండినరోజుసర్వజనులు సంతసించు రోజు
పరలోకమే భువిపై వెలసిన రోజు
జనులందరికి క్రిస్మస్ పండుగ రోజు
1. పామరులైన వారిని దూత దర్శించెను
రక్షకుడు ఉదయించెనని శుభవార్త తెలిపినరోజు
2. జ్ఞానులైన వారికి తార జూపెను మార్గము
రాజాధిరాజును పూజింప వారిని నడిపించిన రోజు

## పాట - 202

**ప.** రోజంతా నీ పాదచెంత...నేనుండ నా కోరిక
దినమెల్ల నా తోడుగా నీవుంటే ఓ వేడుక....

1. నిను చూసే కనులు–స్తుతియించే గళము
ప్రేమించే హృదయం–స్పందించే మనసు
దేవానీవే దయచేయుము నిన్ను కీర్తింపనేర్పు ప్రభూ
జీవితాంతం నీవాడిగానే నేనుండ నా కోరిక
ప్రతి నిత్యం నీ రూపమే నా మదిలో మెదలాలిక

2. నీసైనికుడనై నేపోరాడెదను
నాశక్తంతయునాయుక్తంతయు
నీకైవెచ్చింప సంసిద్ధుడనునన్ను దీవించిపంపుప్రభు
అతిత్వరలో జనులందరూ నిన్నెరుగ నాకోరిక
ఒక మారు వారందరూ నిను పొగడ చూడాలిక

## పాట - 203

ప. నమ్మదగిన దేవుడా నెమ్మది నిచ్చే యేసయ్యా
నీవుంటే చాలయ్యా వేరేమి వద్దయ్యా
నీ తోడుంటే చాలయ్యా భయమే నాకు లేదయ్యా

1. శ్రమయైనా బాధయైనా కరువైనా ఖడ్గమైనా
2. కష్టమైనా కన్నీరైనా కలతలైనా కలవరమైనా
3. సాగరాలే ఎదురునిలిచినా శత్రువులంతా నన్నుతరిమినా
4. బరువైనా భారమైనా బాధయైనా వేదనైనా (2)
5. ఎవరున్నా లేకున్నా కలిమియైనా లేమియైనా (2)

## పాట - 204

ప. కలువరి సిలువలో యేసయ్యా నీ రక్తమే
క్షమియించెను పాపము కడిగి యేసయ్యా నీ రక్తమే
పరిశుద్ధులుగా మము చేసెను యేసయ్యా నీ రక్తమే

1. కలుషములు కడిగెను యేసయ్యా నీ రక్తమే
కలవరము బాపెను యేసయ్యా నీ రక్తమే
సీయోనుకు  మము  చేర్చెను యేసయ్యా నీ రక్తమే
నీ రక్తమే నీ రక్తమే నీ రక్తమే యేసు నీ రక్తమే
2. విడుదలను దయచేసెను యేసయ్యా నీ రక్తమే
విజయమును చేకూర్చెను యేసయ్యా నీ రక్తమే
శిక్షంతటిని తొలగించును యేసయ్యా నీ రక్తమే
నీ రక్తమే నీ రక్తమే నీ రక్తమే యేసు నీ రక్తమే
3. వేదనలు మాన్పెను యేసయ్యా నీ రక్తమే
ఓదార్పు మా కిచ్చెను యేసయ్యా నీ రక్తమే
శాశ్వత జీవం మా కిచ్చెను యేసయ్యా నీ రక్తమే
నీ రక్తమే నీ రక్తమే నీ రక్తమే యేసు నీ రక్తమే

## పాట - 205

ప. ప్రియమైన యేసయ్యా ప్రేమకే రూపమా
ప్రియమార నిన్ను చూడనీ 'ప్రియమైన'
ప్రియమార నీతో ఉండనీ
నా ప్రియుడా యేసయ్యా ఆశతో ఉన్నానయ్యా
ఆనందము సంతోషము నీవేనయా
ఆశ్చర్యము నీ ప్రేమయే నాయెడ
1. జుంటె తేనె ధారలకన్న మధురమైన నీ ప్రేమను
అతి సుందరమైన నీ రూపును మరువలేను దేవా
2. ఎంతగానో వేచియుంటిని ఎవరూ చూపని ప్రేమకై
ఎదుట నీవే హృదిలో నీవే నా మనసులోన నీవే
3. ఏదో తెలియని వేదన ఎదలో నిండెను నా ప్రియా
పదములు చాలని ప్రేమకై పరితపించి హృదయం

## పాట - 206

ప. మాటే చాలయ్యా యేసూ నాకు
నీ మాటలోనే జీవం ఉన్నది
నీ మాట వల్లే జరుగును అద్భుతాలు
నీ మాట వల్లె జరుగును ఆశ్చర్యాలు
నీ మాటకు సమస్తం సాధ్యమే

1. సృష్టికర్తవు నీవే సమస్తము సృజియించితివి
సృష్టంతయు నీమాటకు లోబడుచున్నవి
నీ మాటకు శక్తి ఉన్నదయ్యా
నీ మాటకు సమస్తం లోబడును

2. పరమ వైద్యుడవు నీవే స్వస్థపరచు దేవుడవు
దయ్యములన్నీ నీమాటకు లోబడి వణుకును
నీ మాటలో స్వస్థత ఉందయా
నీ మాటతోనే విడుదల కలుగును

3. జీవాధిపతి నీవే జీవించు దేవుడవు
నీ జీవము మమ్ములను బ్రతికించుచున్నది
నీ మాటలో జీవం ఉందయా
నీ మాటలే మాకు జీవాహారము

## పాట - 207

ప. మానవుడా కారణజన్ముడా నీజన్మకు కారణముంది
అర్థం తెలియక నీవు వ్యర్థముగా బ్రతుకకు
పరమార్థమున్నదని ప్రభు కొరకే బ్రతుకమని

1. పువ్వులెందుకు కాయలెందుకు
ఋతువులెందుకు కాలాలెందుకు
ఉన్నవన్ని నీ కోసమేనని నీవు దేవునికోసమేనని
గమనించి తెలుసుకొ గ్రహియించి మసలుకో
నీ జన్మకు కారణముంది..........

2. సూర్యుడెందుకు చంద్రుడెందుకు
రాత్రులెందుకు పగలు ఎందుకు
రాత్రిపగలు దేవుడే చేసెనని ఆదేవుని పనినీవు చేయాలని
ప్రభువును ప్రకటించి పాపినిరక్షించి పరలోకంచేర్చాలనీ

## పాట - 208

ప. నీ కృప నాతోడై నిలిచి–నీ కృప నను బలపరచినది
నీకృప నాతోడైనిలిచి నీకృపననుబ్రతికించినదియేసయ్యా
1. ఎన్నోశోధన వేదనలు ఎదలో నిండిన వేళలో
2. ఎన్నో శ్రమలు కలుగగా ఎవరూ నాతో లేనపుడు
3. ముందు సాగరం వెనుక శత్రువు దిక్కెవరు లేని వేళలో
4. అలసి సొలసి సొమ్మసిల్లగా ఆదరణ ఆశ్రయముగా

## పాట - 209

ప. అన్ని నామములకన్న పై నామము యేసుని నామము
ఎన్ని తరములకైన ఘనపరచదగినది క్రీస్తేసు నామము
యేసు నామము జయం జయము
సాతాను శక్తుల్ లయం లయము
హల్లెలూయ హెూసన్నా హల్లెలూయా 2 ఆమెన్
1. పాపములనుండి విడిపించును యేసుని నామము
నిత్యనరకాగ్నిలోనుండి రక్షించును క్రీస్తేసను నామము
2. శరీర వ్యాధులన్నీ బాగుచేయును
నజరేయుడైన యేసునామము
సమస్త బాధలనుతొలగించును
అభిషక్తుడగు క్రీస్తు నామము
3. సాతాను పై అధికారమిచ్చును
శక్తి కలిగిన యేసు నామము
శత్రు సమూహముపై జయము నిచ్చును
జయశీలుడగు యేసునామము

## పాట - 210

ప. అభిషేకమా ఆత్మాభిషేకమా
నన్ను దీవింప నా పైకి దిగిరమ్మయా

1. నీవు నాలో నుండ నాకు భయమే లేదు
నేను దావీదు వలె నుందును
గొల్యాతును పడగొట్టి జయమొందెదన్

2. నీవు నాలో నుండ నేను ఎలీషా వలె
యొర్దానును విడగొట్టెదన్
ఎన్నోఘనమైన కార్యములు చేయగలను

3. నీవు నాలోనుండ నేను స్తెఫను వలె
ఆత్మ జ్ఞానముతో మాట్లాడెదన్
దేవదూతల రూపంలో మారిపోదును

## పాట - 211

**ప.** భారతదేశమా ప్రియ యేసుకే
నా భారతదేశమా ప్రియ యేసుకే
నీవు సొంతం కావాలన్నదే నా ప్రార్థన
నిను సొంతం చేయాలన్నదే నా ధ్యేయం
యేసునామమే జయము జయమని
ఇహమంత మారుమ్రోగాలి
పనిచేయుచున్న సాతాను శక్తులు
పటాపంచలైపోవాలి భారతదేశమా నా
నా ప్రియ యేసునికే నీవు సొంతం కావాలి
భారతదేశమా నా భారతదేశమా
ఉగ్రతలోనుండి నీవు రక్షణ పొందాలి

1. సృష్టికర్తనే మరచి భారతదేశమా
సృష్టిని పూజించుట తగునా నా భారతదేశమా
ఈ లోకమును సృష్టించిన యేసే భారతదేశమా

నిను రక్షించుటకు ప్రాణం పెట్టెను భారతదేశమా
భారతదేశమా యేసుని చేరుమా
నూతన సృష్టిగ మార్చబడుదువు భారతదేశమా

2. శాంతికి అధిపతి ఆ యేసే భారతదేశమా
శాంతి రాజ్యమును స్థాపించును భారతదేశమా
ఈ లోకమంతయు లయమైపోవును భారతదేశమా
లోకాశలన్నియు గతించిపోవును భారతదేశమా
భారతదేశమా యేసుని చేరుమా
శాంతి సమాధానములను పొందుము భారతదేశమా

## పాట - 212

ప. జయం (4) జయశీలుడు మా రారాజుకు
జయం (4) విజయమునిచ్చెడి యేసయ్యకు
సర్వోన్నతా నీకే జయం సర్వాంతర్యామి నీకే జయం
సర్వకృపానిధి నీకే జయం సర్వాధిపతివి నీకే జయం

1. పాపపు లోకపు పాశములు పడద్రోసిననాపరమప్రభూ
పరిశుద్ధులుగా చేయుటకు పరమునువీడిననీకేజయం

2. శాపపు కాడినిలయపరచి సాతానుశిరస్సునుచితుకద్రొక్కి
ఆశీర్వాదపు పుత్రులుగా మములను చేసిన నీకేజయం

3. మరణాంధకారపు ఛాయలను పారద్రోలితివి నారక్షకా
జయజీవితమును నాకొసగి వెలుగుతోనింపిననీకే జయం

## పాట - 213

ప. అభిషేక వీరులు కావాలి అభిషేక కార్యాలు జరగాలి
ఓసంఘమా ఓవిశ్వాసి నీవులేవాలి పరుగిడి రావాలి
నడుము బిగించాలి జయమును చాటాలి

1. అలనాటి ఏలియాలు నేటి తరానికి కావాలి
ఓటమి చూడని వారిగా పౌరుషవంతులై నిలవాలి
సవాలు చేయాలి అగ్నిని దింపాలి

2. అలనాటి ఆదిమ సంఘాలు నేటి తరానికి రావాలి
ప్రార్ధనతో సౌలులను పౌలులుగా మార్చాలి
ఉజ్జీవం తేవాలి మహిమను చూపాలి
3. అలనాటి అపోస్తలులు నేటి తరానికి కావాలి
ప్రాణాలు సహితములర్పించి సత్యసువార్తనుచాటించె
పౌరులు కావాలి యోధులు లేవాలి

## పాట - 214

ప. యేసు నామమే శరణమురా ఓ సోదరా
యేసు నామమే జీవమురా ఓ సోదరీ
యేసే సత్యం యేసే జీవం యేసే మార్గం యేసే గమ్యం
1. మనిషినిమార్చలేని మతాలెన్నిఉన్నా ఏమిఫలితమురా
మతములతో మతి పోయిన నీకు యేసే శరణమురా
2. గడిచిన కాలమంతానీవు ఎంతగడించినావిడువక
తప్పదురా కలనైనానిన్ను విడువనివాడుయేసుఒక్కడేరా
3. ఆత్మశుద్ధి లేని ఆచారాలెన్నున్నా ఆ స్వర్గం చేర్చవురా
పరిశుద్ధునిగా మారాలంటే యేసే మార్గమురా

## పాట - 215

ప. యేసయ్య నామంలో శక్తి ఉన్నదయ్యా
శ్రీ యేసయ్య నామంలో శక్తి ఉన్నదయ్యా
నమ్మితే చాలు నీవు పొందుకుంటావు శక్తిని
1. పాపాలను క్షమియించే శక్తికలిగినది యేసయ్య నామం
పాపిని పవిత్ర పరిచే శక్తికలిగినది యేసయ్య నామం
2. రోగికి స్వస్థత నిచ్చే శక్తి కలిగినది యేసయ్య నామం
మనిషికి నెమ్మది నిచ్చే శక్తి కలిగినది యేసయ్య నామం
3. దురాత్మలను పారద్రోలే శక్తి కలిగినది యేసయ్య నామం
దు:ఖితులను ఆదరించే శక్తి కలిగినది యేసయ్య నామం

## పాట - 216

ప. క్షణమైన గడువదు తండ్రి నీ కృప లేకుండా
ఏ ప్రాణం నిలువదు ప్రభువా నీ దయ లేకుండా
నీవే నా ప్రాణం...నీవే నా ధ్యానం
నీవే నా సర్వం యేసూ........

1. ఇంతకాలం లోకంలో బ్రతికా
జీవితం అంతా వ్యర్ధం చేశా
తెలుసుకున్నాను నీవు లేని జీవితం వ్యర్ధమని
అనుభవించాను నీ సన్నిధిలో అనందమని

2. పనిలో ఉన్నా ఎందరిలో ఉన్నా
ఎక్కడ ఉన్నా నేనేమైయున్నా
నీవు నా చెంత వుంటేనే నాకు చాలయ్యా
నీ రెక్కలే నాకు ఆశ్రయం నా యేసయ్యా

3. జ్ఞానమున్నా పదవులెన్నున్నా
ధనముఉన్నా సర్వం నాకున్నా
నీవు నాతో లేకుంటే అంతా శూన్యమేగా
పరలోక స్వాస్థం ఎల్లప్పుడూ శ్రేష్టమేగా

## పాట - 217

ప. రారాజు వస్తున్నాడో జనులారా రాజ్యం తెస్తున్నాడో
త్వరపడి వేగమే రండి ప్రియులారా ప్రభునిచేరగరండి
వస్తానన్న యేసురాజు రాకమానునా
తెస్తానన్న బహుమానం తేక మానునా

1. పాపానికి జీతం రెండవ మరణం
అది అగ్ని గుండము అందులో వేదన
మహిమకు యేసే మార్గము జీవము
అందుకే నమ్ముకో యేసయ్యను-పొందుకో నీ పాప పరిహారము

2. పాపం చెయ్యొద్దు మహా శాపమయ్యో
ఈ పాప ఫలితం ఈ రోగ రుగ్మతలు
యేసయ్య గాయాలు స్వస్థతకు కారణం
యేసయ్య గాయాలు రక్షణకు మార్గము
అందుకే నమ్ముకో యేసయ్యను
పొందుకో నీ పాప పరిహారము

**పాట - 218**

ప. మధురభావ మాధురిలో రాగమే నా గానము
రమ్యమైన అంబరాన క్రీస్తు చెంత చేరను
రాయినైన నాకు జీవం ఆ రాగం
యేసు క్రీస్తు పాదచెంత వేదమంత్రం

1. గుండెపగిలి భీతినొంది గూడుచెదిరిన విహంగమైతి
ఆదరించి అంబరాన నీ ఒడిని పంచినావు
నీకై వేచి నీతో నడిచి పాడేములే నీ గీతి గానం

2. ధరణియందు ప్రేమ క్షణికం
ప్రభుని ప్రేమ సాగు నిరతం
పరవశించి పాడుకొందు ప్రభుని గీతి లోకమందు
ప్రభు నీరీతి ఇలలో నీతి సాగేనులే నీనీతి మార్గం

**పాట - 219**

ప. ప్రభు యేసు క్రీస్తు జన్మించేపరిపూర్ణ తేజముతో
లోకానికిదియే పర్వదినం ఇదియే మహెూదయం
పరిశుద్ధుడు పరమాత్ముడు సత్యసంపూర్ణుడై
పరలోక మార్గము చూపుటకు
తన ప్రేమను తెలుపుటకు

1. పాపులకై పరమును విడచి నరరూపధారునిగా
పశువుల శాలలో మరియ సుతునిగా
ఆయన పవళించె దూతలు తెల్ప ఆ వార్త విని
ఆ గొర్రెల కాపరులు అదుగో ప్రభుఅని గని ఆరాధించిరి

2. తూరుపు తారను కనుగొనిన ఆ ముగ్గురు జ్ఞానులు
ఓర్పును సాగి అద్భుత కరుడగు యేసును దర్శించి
భక్తితో మ్రొక్కి కానుకలిచ్చి బహు సంతోషించగా
మనము ఇదివిని ప్రభుని ఆరాధింతుము

## పాట - 220

ప. నామములకన్న పై నామం కలిగిన యేసయ్యా
ఊహకందని ఉన్నత నామం యేసూ నీదయ్యా (2)
ఉన్నవాడవు మహోన్నతుడవు నీవయ్యా
స్తుతియు మహిమ ఘనతా ప్రభావము నీకయ్యా (2)

అ॥ నీకే మా దేవా ఈ ఆరాధన (2)
నీకే నీకే ఈ ఆరాధన నీకే నీకే మా ఆరాధన

1. భూమిని ఆకాశమును సృజించిన దేవా
నీకే ఈ ఆరాధన (2)

2. ప్రతివిధమైన రోగమును బాగుపరచు దేవా
నీకే ఈ ఆరాధన (2)

3. ప్రతి పాపము ప్రతి శాపము తొలగించే దేవా
నీకే ఈ ఆరాధన (2)

4. సిలువలో మాకై రక్తమును కార్చిన మా దేవా
నీకే ఈ ఆరాధన (2)

5. మరణమునే గెలిచిన జీవము గల దేవా
నీకే ఈ ఆరాధన (2)

## పాట - 221

ప॥ మంచిని పంచే దారొకటి – వంచన పెంచే దారొకటి
రెండు దారులలో నీదారి ఎంచుకో బాటసారి
సరిచూసుకో ఒక్కసారి

1. మొదటి దారి బహు ఇరుకు అయినా యేసయ్యుంటాడు
ప్రేమా శాంతి కరుణ జనులకు బోధిస్తుంటాడు
పాపికి రక్షణ తెస్తాడు పరలోక రాజ్యం ఇస్తాడు అందుకే
ఇరుకు దారిలో వెళ్ళయ్యా విశాల మార్గం వద్దయా

2. మరియొక విశాల మార్గం కాని సాతానుంటాడు
కామం, క్రోదం, లోభం, నరులకు నేర్పిస్తుంటాడు
దేవుని ఎదిరిస్తుంటాడు నరకాగ్నిలో పడవేస్తుంటాడు అందుకే
ఇరుకు దారిలో వెళ్ళయా విశాల మార్గం వద్దయా

## పాట - 222

ప॥ నీ కృప చాలును నాకు నీ సత్యం నిత్యముండును
నీదు కృపయే ఆధారం నీ సత్యమే ఆశ్రయం
కృపా సత్యముల్ కృపా సత్యములే చాలు

1. మార్గము చూపు నీ కృప స్వస్థత నిచ్చు నీ సత్యం
నీదు కృపయు నీ సత్యం నాకు ముందు వెళ్ళును

2. సిగ్గు పరచదు నీ కృప ఘనత నిచ్చును నీ సత్యం
నీదు కృపయు నీ సత్యం సమస్తం సమకూర్చును

3. శత్రువును తుదముట్టించుము
వారిని నాముందు పడద్రోయును
నీదు కృపతో స్థిరపరచి జారిపడకుండ కాపాడును

## పాట - 223

ప. పక్షిరాజు వలె రెక్కలు చాపి పైకెగురుదామా
అలయక సొమ్మసిల్లక పైకెగురుదామా
అశాశ్వత రాజ్యము కొరకు నిత్యరాజ్యము కొరకు

1. ఈలోక స్నేహితులు ఈ లోక బంధువులు
జన్మనిచ్చిన తల్లిదండ్రులు
ఎవరు లేక ఒంటరి స్థితిలో ప్రేమలన్నీ కోల్పోయినా
క్రీస్తేసు ప్రేమలో సాగిపోదమా

2. ఈలోక పోరాటము సాతాను శోధనలు
హృదయమును కృంగదీసినా
అడుగడుగున సంకెళ్ళతో అడుగువేయలేకున్నా
క్రీస్తేసు ప్రేమలో ఎగిరిపోదమా

3. ఆ మహిమ రాజ్యంలో ఆ నిత్య రాజ్యములో
కన్నీరుండదు దిగులుండదు
ఎల్లప్పుడు సంతోషముతో ఎల్లప్పుడు ఆనందములు
హల్లెలూయ గీతాలలో నిలిచిపోదమా

## పాట - 224

ప. ఆరాధన స్తుతి ఆరాధన
నీవంటివారు ఒక్కరును లేరు
నీవే అతిశ్రేష్ఠుడా దూతగణములు
నిత్యము కొలిచే నీవే పరిశుద్ధుడా
నిన్న నేడు మారని ఆరాధన స్తుతి ఆరాధన

1. అబ్రహాము ఇస్సాకును బలిఇచ్చిన ఆరాధన
రాళ్ళతో చంపబడిన స్తెఫనువలె ఆరాధన

2. పదివేలలోన అంతిసుందరుడా నీకే ఆరాధన
ఇహపరములోన అతికాంక్షనీయుడా నీకు సాటెవ్వరు
నిన్న నేడు మారని ఆరాధన

3. దానియేలు సింహపుబోనులో చేసిన ఆరాధన
వీధులలో నాట్యమాడిన దావీదు ఆరాధన ||ఆరా||

## పాట - 225

ప. కళ్యాణ రాగాల సందడిలో ఆనందహరివిల్లులో
మల్లెల పరిమళ జల్లులలో కోయిలగానాలలో
పరిశుద్ధుడేసుని సన్నిధిలో నవదంపతులు ఒకటవ్వగా
స్వాగతం వధువా స్వాగతం
స్వాగతం వరుడా స్వాగతం
నీ పతిని చేరగా నవవధువా స్వాగతం

1. వరుడు ఒంటరిగా ఉండరాదని జంటగా ఉండమేలని
ఇరువురి కలయిక దేవుని చిత్తమై ఒకరికి ఒకరు
తోడుగా అండగా ఒకరికి ఒకరు నిలవాలని
స్వాగతం వరుడా స్వాగతం నీ పతినే చేరగా
నవ వరుడా స్వాగతం...

2. సాటిలేని సృష్టికర్త సాటియైన సహాయకుడు
సర్వజ్ఞాని యైన దేవుడు సమయోచితమైన జ్ఞానముతో
సమకూర్చెను సతిపతులను ఇది అన్నిటిలో
ఘనమైనది
స్వాగతం...

## పాట - 226

ప. ఆశ్చర్యకరుడు యేసు ఆలోచనా కర్త యేసు
విశ్వాసముంచి ప్రార్థించిన అసాధ్యమైనది లేదు
ఆత్మతో ఆనందం అన్నిటా ఘనవిజయం
శ్రేష్ఠమైన ప్రతి ఈవి అనుగ్రహించిను మన యేసు...

1. నిన్న నేడు నిరంతరం ఏకరీతిగా ఉన్నవాడు
శాశ్వత ప్రేమను చూపే నాధుడు
ప్రాణం సర్వం యేసయ్యే - 3

2. మొదటిగా తన రాజ్యము నీతిని వెదకువారికి
అన్నియు సాధ్యమే ఈ మాట సత్యం
దేవా నీ ఆత్మను మాకిచ్చి బలపరచి
దీవించి నడిపించును

**పాట - 227**

ప. నా పాప భారమంతా ఆ శిలువపై మోసి
బలియైతివా యేసయ్యా
నా రక్షకా నా జీవమా – నా బదులుగా
శిక్షనొంది నన్ను బ్రతికించావు (నిత్యజీవమిచ్చావు)

1. నీ గాయములతో నాకు స్వస్థతను ఇచ్చినావు
నీ ప్రేమ నేను పొగడెదన్
నీ రక్తముతో నన్ను శుద్ధునిగా చేసినావు
నీ ఋణము తీర్చగలనా
నా దైవమా యేసయ్యా నా కేడెము నీవయ్య

2. సర్వాధికారివి నీవే స్తోత్రములకర్హుడ నీవు
మరణించి తిరిగి లేచినావు
నీ నామమందే రక్షణ – ప్రతి పాపికి క్షమాపణ
నా జీవితానికి ఆదరణ
పరిశుద్ధుడా యేసయ్యా ఆరాధ్యుడా నిత్యుడా – 2

**పాట - 228**

ప. నీ కృప లేని క్షణము నీ దయలేని క్షణము
నేనూహించలేనయ్యా యేసయ్యా
యేసయ్యా నీ కృప నాకు చాలయ్యా
నీ కృప లేనిదే (నేనుండ) లేనయ్యా (నేనుండలేనయా)

1. మహిమను విడచి మహిలోకి దిగివచ్చి
మార్గముగా మారి మనిషిగ మార్చావు
మహినే నీవు మాధుర్యముగ మార్చి

మాదిరి చూపి మరురూపమిచ్చావు
మహిమలో నేను మహిమను పొంద
మహిమగ మార్చింది నీ కృప ॥యేసయ్యా॥

3. ఆజ్ఞల మార్గమున ఆశ్రయమును ఇచ్చి
ఆపత్కాలమున ఆదుకున్నావు
ఆత్మీయులలో ఆనందింపచేసి
ఆనందతైలములతో అభిషేకించావు
ఆశ తీర ఆరాధన చేసే అదృష్టమిచ్చింది నీ కృప

**పాట - 229**

ప. హల్లెలూయ హల్లెలూయ ఆత్మదేవా
రమ్ము రమ్ము ఈ వేళ వేగిరమే
నీ వల్లే నన్నుమార్చుమయా పరిశుద్ధ పాత్రగ మార్చి
ద్రాక్షతీగవల్లిగా నీపై అల్లుకుండు జీవించి
అంటు కట్టిన మొగ్గలా నిను హత్తుకుంటు

1. నా సర్వం నీకే సొంతం నీవే నా ఆకారం
నాకంటూ చేదు ఇష్టం చేసేద నీ చిత్తం
నా పరుగు తుదముట్టించి జయవీరులుకాగా
ఆ ఘడియ ఎంతో గమ్యం అదియే నా వాంఛ..

2. నా లోపం సవరించుము చీకటిని తొలగించి
నా మనవి మన్నించుము నాలోనే నివశించు
నేత్రాశ జీవపు డంభం తొలగించుమయ్యా
మా నేత్రం నిన్ను చూడ వెలిగించుమయ్యా

**పాట - 230**

ప. నీ మంచి చెడులు నీ కాలగతులు
అన్నీ ఎరిగింది యేసయ్యా-నీ అడ్డుగోడలు నీకడ్డుబడినా
నీపై దయుంచును యేసయ్యా కొనసాగుమో కీర్తించుమో
అదే చాలు నీవు జీవించుటకు

1. తేలేదు పుట్టుకలో రాలేదు అంతములో
ఏదైనా ఆస్థియే ఏకాంతమెశాశ్వతము
తల్లి మరచినా తండ్రి విడచినా
ఆస్థితరిగినా చీదరించి
నీతోనే నీ నీడలా నీ ప్రాణ నేస్తమే దేవుడే ఉండగ
భయము నీకేలా
2. చేతుల్లో లేఖలుగా నీ రూపం ఉన్నదిగా
వాకిట్లో కావనిగా కాపాడును కాపరిగా
రాత్రి వెన్నెలై పగలు సూర్యుడై
నీకు తోడుగా దేవుడుండగా
శుబము క్షేమము నీకుకలుగును
నీదు జీవితం మారును

**పాట - 231**

ప. స్తుతి మధుర గీతము వేలాది స్తోత్రములు
చెల్లించుటే నా ధన్యత
బహు గొప్ప స్థానము శ్రీ యేసు పాదము
చేరడమె నా ఆత్రుత
అన్ని తలాంతులు నీ కొరకే వాడెద
నూరంత ఫలములను నూరేళ్ళు ఇచ్చెద
1. కనులకే కనబడలేని నాకంటి పాపవై
కాళ్ళకే తెలియక నన్ను చేర్చేవు గమ్యము
నాకే తెలియక నాలో నీవు నాదు ప్రాణేశ్వరా
నడిపించినావా దేవా కొన్నాళ్ళుగా
2. అణువణువు నీ కృపచేత నిండుగా నను నింపి
నీ లాంటి పోలిక కలుగు శరీరం పంచితివా
రాతి గుండెను దిద్ది గుడిగా మార్చుకున్న దైవమా
ముళ్ళను దండముగా చేసితివి....

## పాట - 232

ప. శతకోటి వందనాలు యేసు స్వామి
నీకు కరుణించి కాపాడుమయ్యా
కాలాలన్ని మారినట్టు మారిపోని నీకు
మానిండు వందనాలయ్యా
నీ చల్లని చూపు మాపై నిలుపు
నీ కరుణా హత్తం మాపై చూపు
1. యోసేపు అన్నలు గుంతలో వేసినా
బానిసగా బయట అమ్మివేసినా
చెయ్యని నేరాలెన్నో మాపై వేసినా
చెరసాలలో అతని పడవేసినా
చల్లంగ చూచినావు నీ చేయి చాచినావు
బాధించిన దేశానికి ప్రధాని చేసినావు ॥ఆ చల్లని॥
2. ఆరు మూరల జానెడైన గొల్యాతును ఎంతో ధీరుడైన
దేవుని హృదయానుసారుడైనా
దావీదును చిన్నచూపు చూసినా
చల్లంగ చూచినావు నీ చేయి చాచినావు
అభిషేక మిచ్చి నీవే రాజుగ చేసినావు

## పాట - 233

ప. నీవు నా తోడు ఉన్నావయ్యా నాకు భయము లేదు
నా యేసయ్యా
నీవు నాలోనే ఉన్నానయ్యా
నాకు దిగులేల నా మెస్సయ్యా
నాకు భయమేలనో .......
కష్టములలో నష్టములలో నా తోడు ఉన్నావు
వేదనలో ఆవేదనలో నా చెంత ఉన్నావు
అడిగిన వారికి ఇచ్చేవాడవు

వెదకిన వారికి దొరికే వాడవు
తట్టిన వారికి తలుపులు తెరచే దేవుడవు
దేవా దేవా నీకే స్తోత్రం

1. వ్యాధులలో బాధలలో ఊరటనిచ్చావు
రక్షణలో సంరక్షుడవై ధైర్యం పంచావు
నేనే సత్యం అన్న దేవా
నేనే మార్గం నేనే జీవం అని పలికిన దేవా
దేవా దేవా నీకే స్తోత్రం

## పాట - 234

ప. నే బ్రతుకు దినములన్నియు
కృపా క్షేమములై నా వెంట వచ్చుటకు కారణం
నీ సన్నిధే ప్రభువా నీ సన్నిధే...

1. అబ్రహాము వెంట హనోకు ఇంట
నోవహు వెంట నయమాను ఇంట
నీ సన్నిధినే ప్రభువా

2. యాకోవు వెంట యోసేపు ఇంట
దావీదు వెంట దానియేలు ఇంట

## పాట - 235

ప. ఓ్వంత భానుకోటి తేజ పూజ్య
విమల చరిత వంజ్య యేసునాథ
మహిమ తేజ యుతపావన చరణ
మరణ వైరి శ్రిత జనయజ హరణ

1. దూత పూజ్య కలితాము చరణ పాపరోగ పీడిత జనశరణో
నాక లోక పరిపాలకృపాల నీదు కృపయు వేడెద నీ మ్రొల
కరుణలోల సత్యవేదసార (సకల) పాప నాశక శ్రిత మందురా
సకల లోక పితదేవ కుమారా సదమలాత్మ అనఘత్రైక దేవా
వేచితి నీదు కరుణ సుధాగ్రోల

## పాట - 236

ప. స్తోత్రగానం చేసింది ప్రాణం
క్రొత్త రాగం తీసింది హృదయం
నా యేసు ప్రేమ నా మనస్సు నిండుగా
ధన్యమే ఈ జీవితం
యేసుతో మరింత రమ్యమే
భూమిపై చిన్ని స్వర్గమే
యేసుతో నా ప్రయాణమే
నా తోడై నా నీడై నాతో ఉన్నాడులో ॥ధన్య॥

1. నా గతం విషాదం
అనంతమైయ్యేను ఆధారం
కోరితి సహాయం – నా యేసు చేసెనే ఆశ్చర్యం
లేని పోని నిందలన్ని పూలదండనై మరేనా
ఇన్ని నాళ్ళు లేని సంతసాలు
నా వెంటనే వచ్చెనే – యేసులో నిత్యమే ॥స్తో॥

2. ఉహకే సుధరం – నా యేసు చేసిన ప్రయాణం
నా జయం విశ్వాసం – కాదేది యేసుకు
అసాధ్యం – లేనివన్ని ఉండునట్లు చేసే
యేసులో నా జీవితం
పాడలేను ఏ భాషలోను ఆనందమానందమే
యేసులో నిత్యమే ॥స్తో॥

## పాట - 237

ప. సమయము పోనీయక – సిద్ధపడుమా సంఘా
సిద్దెలోన నూనెను సిద్ధముగ చేసుకో
రారాజు రానైయున్నాడు వేగమే తీసుకెళతాడు ॥సమ॥

1. కాలం బహుకొంచెమేగా నాకై ప్రభు వేచెనుగా
జాగు చేసేనేమో – నీ కోసమె సిద్ధమేనా ఇకనైనా
సంధింప యేసు రాజునే త్వరపడుము
2. యేసు వచ్చు వేళకై వేచి నీవు ప్రార్థించి
పరిశుద్ధముగా నిలిచెదవా – సిద్ధమేనా ఇకనైనా
సంధింప యేసురాజునే త్వరపడుము ॥సమ॥

## పాట - 238

ప. పాడెదం స్తుతిరాగము – చేసెదం స్తుతియాగము
సర్వజనుల స్తోత్రగానం
దూతాకి నిత్య స్తోత్రం – నిరతం ఏక గానం
మ్రోగాలి సర్వ స్వరం – ॥హల్లే॥
ఆరాధన ఆరాధన – ఆరాధన ఆరాధన – స్తోత్రార్పణ
సర్వం సృజించిన దేవా స్తోత్రం
మరణం జయించిన దేవా స్తోత్రం
పరిశుద్ధాత్మ స్తోత్రం – హల్లెలూయా హల్లెలూయా
ఆరాదన ఓ... స్తోత్రార్పణ
1. ఇహమందున పరమందున ఘనతకు పాత్రుడవు
తరతరముల యుగముగములు మహిమకు అర్హుడవు
మా దైవమా మా కేడెమా మా శైలమా
మా శృంగమా మా దైవమా మా కేడెమా
ఆధారము..... ॥హల్లే॥ ॥ఆరా॥
2. నిను పోలిన నిజదైవమా కనరారు ఇంకెవ్వరూ
నీ ప్రేమను నీ కరుణను సరిపోల్చు సాటెవ్వరూ
పరిశుద్ధుడ పరిపూర్ణుడా పదివేలలో
అతిశ్రేష్ఠుడా పరిశుద్ధుడా పరిపూర్ణుడా
ప్రియనాథుడా...
॥హల్లే॥ ॥ఆరా॥ ॥సర్వ॥ ॥హల్లె॥ ॥ఆరా॥పాడె॥

## పాట - 239

ప. నీ జీవిత కాలమంతా
నిను కీర్తించిన చాలునా
నా సమస్త సంపదా - నీకిచ్చిన చాలునా
యేసు నీదు మేలులకై
నీ బదులుగా ఏమిత్తును
నా దేహమే యాగముగా
అర్పించినా చాలునా

1. నా బాల్యమంత నా తోడుగా నిలచి
ప్రతి కీడు నుండి తప్పించినావు
యవ్వన కాలమున నీ త్రోవ తొలగినా
మన్నించి నాతోనే కొనసాగినావు
ఎన్నో శ్రమలు ఆపదల్నిటిలో
నను ధైర్యపరచి నను ఆదుకున్నావు
యేసు నీవే నీవే యేసు నీవే నా సర్వస్వము ॥నా॥

2. కన్నీటి రాత్రులు నే గడిపిన వెంటనే
సంతోష ఉదయాలు నాకిచ్చినావు
హృదయాశలన్ని నెరవేర్చినావు
యోగ్యుడను కాకున్నా హెచ్చించినావు
ఎంతో ప్రేమ మితిలేని కృపను నాపై చూపించి
నను హత్తుకున్నావు యేసు నీవే నీవే
యేసు నీవే నా ఆనందము ॥నా॥

## పాట - 240

ప. నీ ప్రేమయే నాకు చాలు - నీ తోడు నాకుంటే చాలు
నా జీవితాన ఒంటరి పయనాన
నీ నీడలో నన్ను నడిపించుమా ॥యే॥

1. నీ ప్రేమతోను నీ వాక్కుతోను నిత్యము
నను నింపుమయ్యా
నీ ఆత్మతోను నీ సత్యముతోను నిత్యము
నను కాపాడుమయ్యా
నీ సేవలో నీ సన్నిధిలో నీ మాటలో
నీ బాటలో నిత్యము నన్ను నడిపించుమయ్యా ॥యేస॥
2. నువ్వులేక నేను జీవించలేను - నీ రాకకై వేచి ఉన్నా
నువ్వు లేక నన్ను ఊహించలేను
నీతోనే నివసించమన్నా
నా ఊహలో నీ రూపమే నీ ధ్యాసలో నీ ధ్యానమే
నీ రూపుతో మార్చేనయ్యా ॥యేసయ్యా॥ నీ ప్రేమ॥

**పాట - 241**

ప. సన్నుతింతు యేసు స్వామి నిన్ను అనుదినం
నీ మహత్య కార్యములను పాడి వివరింతును
శోధన వేదన కష్ట సమయాన నా తోడుగ నుండెను
ఆశ్చర్య కార్యములు ఆనంద ఘడియలు
ఎన్నడు మరువను ॥సన్నుతి॥
1. సమాధిలో నుండి నా ప్రాణము విమోచించినావయ్యా
కరుణ కటాక్షములు కిరీటముగా నాకిచ్చియున్నావు
నా దోషములన్నిటిని క్షమించినావు-కరుణా సముద్రుడవు
మేలులతో నా హృదయం తృప్తిపరచావు
నీకేమి చెల్లింతును ॥సన్నుతి॥
2. మహిమైశ్వర్యములు మహారాజు మహిమతో నింపును
శాంతి రాజ్య స్థాపకుడు తనకాంతి నిచ్చును
అడిగిన వారికి కాదనకుండ వరములు కురిపించును
యేసయ్య నీ గొప్ప నామము స్మరియించుట
మాకెంతో భాగ్యము ॥సన్నుతి॥

## పాట - 242

ప. విడచినావయ్యా సర్వసుఖములు శ్రమలు పొందగా

1. తుడచినావు మాదు దోష మరకను
ప్రతి ఫలముగ ఇచ్చినారు చేదు చిరకను
జీవజలపు ఊట నీకు దాహమాయెనా
ఆత్మీయుల వలన నీకు ఆపదొచ్చెనా

2. కన్నులుండి చూడలేదు ప్రవచనాలను
చెవులుండి వినను లేదు నీదు బోధను
మేలుకోరి వచ్చిన నీకు మేకులేసిరా
ప్రేమ చూపే దైవమా నిను పొడిచి చంపిరా

## పాట - 243

ప. యెహోవా నీ నామము – ఎంతో బలమైనది
ఎంతో బలమైనది – ఎంతో బలమైనది

1. మోషే ప్రార్థించగా – మన్నాను కురిపించితివి
యెహోషువా ప్రార్థించగా–సూర్యచంద్రుల నాపితివి॥యె॥

2. నీ ప్రజల పక్షంబుగా – యుద్ధములు చేసిన దేవా
అగ్నిలో పడవేసినా – భయమేమి లేకుండిరి ॥యె॥

3. సింహాల బోనైననూ – సంతోషముగా వెళ్ళిరి
ప్రార్థించిన వెంటనే – రక్షించె నీ హస్తము ॥యెహో॥

4. చెరసాలలో వేసినా – బంధాలు బిగియించినా
సంఘము ప్రార్థించగా – సంకెళ్ళు విడిపోయెను ॥యె॥

5. పౌలు సీలను బంధించి – చెరసాలలో వేసినా
పాటలతో ప్రార్థించగా – చెరసాల బ్రద్ధలాయె ॥యె॥

6. మానవుల రక్షణకై – నీ ప్రియ కుమారుని
లోకమునకు పంపగా – ప్రకటించె నీ వాక్యము ॥యె॥

## పాట - 244

ప. హల్లెలూయ స్తోత్రం యేసయ్యా
యేసయ్యా నీవే రక్షకుడవు
నీవే నా సృష్టికర్తవు
దరిచేర్చి ఆదరించుమా నా యేసయ్యా
వియ్ ప్రైజ్ యు అండ్ వర్షిప్ యు
ఆల్‌మైటీ గాడ్ ప్రైజ్ యు వర్షిప్ యు

1. పరిశుద్ధ తండ్రివి ప్రేమ స్వరూపి
సర్వాధికారివి ఓ యేసయ్యా
కృపచూపి నడిపించుమా యేసయ్యా

2. స్తుతులకు పాత్రుడా స్తోత్రించి కీర్తింతు
కొనియాడి పొగడెదన్ యేసయ్యా
కరుణించి కాపాడుమా ఓ యేసయ్యా

## పాట - 245

ప. శాశ్వతమా నీ దేహం త్వరపడవే ఓ మనసా

1. క్షణికమైన ఈ మనుగడలోన పరుగులేలనో
అనుక్షణము నీటిపైన చిరుబుడగ ఓలే
ఈ దేహము ఏ వేళ చితికిపోవునో ॥శాశ్వ॥

2. ఈ లోకములో భోగములెన్నో అనుభవించిన
తనవితీరునా (2) ఈ తనువే రాలిపోయినా
నీ గతి ఏమో నీకు తెలియునా ॥శాశ్వ॥

3. నీ వాంచలను దూరము చేసే ఆ ప్రభు
యేసుని శరణము కోరి (2) నీతిమార్గములో
నడుచుకొందువా (2)
చిరజీవముతో తరియించేవు ॥శాశ్వ॥

## పాట - 246

ప॥ నేనునూ నా ఇంటివారును యెహోవాను సేవించెదం
ఆయనను గూర్చి ఒక
క్రొత్త కీర్తన పాడెదమ్ - పాడెదమ్
పరిశుద్ధుడు - పరిశుద్ధుడు
పరిశుద్ధుడని నిత్యం పొగడెదము

1. ప్రతిరోజు మేము ఆనందించెదమ్
మా చింత యావత్తు
ఆయనే చూచుకొనును
దేవుని యెదుట సాగిలపడెదన్ సర్వాధికారి
సర్వాంతర్యామియని గొప్ప చేసెదము

2. క్రీస్తునందున్న వారు నూతన సృష్టి
సర్వమును చూచుచున్నది ఆయన దృష్టి
దేవుని రాకడ సమీపమాయెనని అనేకులకు
ప్రభు-యేసు క్రీస్తును ప్రకటించెదమ్

## పాట - 247

ప॥ ఘన భవ దుపకృతు - లను మాటికి నే
వినుతింతును దే - నిజసుత= యొనరగ నాపై
ననుక్రోశము దగ -నునుపవే క్రైస్తవ
జన విహిత ॥ ఘన॥

1. ధోరణిగా నా - దోసము లెంచకు - సారెకు నాశ్రిత
జనవరదా = పారము దప్పిన - పాతకు నగు
నే - నారడివడ నీ - కది బిరుదా ॥ఘన॥

2. జలబుద్బుదముతో - సమ మని నాస్థితి
తెలియద నీకది - దేహధరా = ఖలమయ మగు
నీ - కర్మిని బ్రోవను
సిలువను బొందిన - శ్రేయ్ణకరా ॥ ఘన॥

3. మందమతిని నా - యందు నలక్ష్యము - నొందకు దేవ
సు - నందనా = యందముగా నా
డెందము కడు దెలి
వొందుగ నీ దయ - నందు మా ॥ఘన॥

## పాట - 248

ప॥ గాఢాంధకారములో నేను తిరిగిననూ
నేనేల భయపడుదూ నా తోడు నీవుండగా

1. ఎన్నెన్నో ఆపదలు - నన్ను చుట్టిననూ
నిన్ను తలచినచో - అన్ని విడనాడు
అన్ని కాలముల - నిన్నే స్మరియింతు
ఎన్నరానివయా - నీకున్న సుగుణములు ॥గాఢాంధ॥

2. నాకున్న మనుజులెల్ల - నన్ను విడచిననూ
నా దేవ ఎపుడైనా - నన్ను విడచితివా
నా హృదయ కలశమున - నిను నేను నిలిపెదను
నీ పాద కమలముల - నా దేవ కొలిచెదను ॥గాఢాంధ॥

3. నా బ్రతుకు దినములలో - నిన్నేల మరచెదను
నీ ఘనకార్యముల - నేనెపుడు స్మరియింతు
నీ ఉపకారముల - నేనెపుడు తలచెదను
నా యేసుపాదముల - నేనెపుడు కొలిచెదను ॥గాఢాంధ॥

## పాట - 249

ప॥ రాజులకు రారాజు మన యేసుప్రభువు
త్వరలోనే రానై యున్నాడు
సిద్ధపడుమా - ఓ సోదరా - ఎత్తబడుమా - ప్రియ సోదరి

1. వధువు సంఘము కొరకై - వరుడు క్రీస్తు త్వరలో
మేఘాల మీద వచ్చు వేలాయెను
జాగు చేయక వెనుకాడక (నీవు
రారాజు యేసును - చేరుకొనుమా

2. పరలోకము నీకు స్థిరమైన రాజ్యము
అది నీకు నిత్యము – మహానందము
జాగు చేయక వెనుకాడక
రారాజు యేసును – చేరుకొనుమా

**పాట - 250**

ప॥ స్తుతి స్తోత్రముల్ నీకే యేసయ్యా
ఘనత మహిమ – నీకే మెస్సయ్యా
నా ఆలాపన నీవేనయ్యా నా ఆరాధన నీకే మెస్సయ్యా

1. నిత్యము స్తుతి – పాత్రుడవు నీవే దేవా
యుగయుగములకు – రాజువు నీవే ప్రభువా
ఆశ్రయ దుర్గమై – యున్నవాడా
ప్రేమా కృపయు – చూపు దేవుడా – 2

2. మార్గము సత్యము – నీవే రాజా (నీవేనయ్యా)
జీవాహారము – నీవే యేసయ్యా
ఆది అంతమునై యున్నవాడా
ఎన్నటికి మారని – మంచి కాపరి

**పాట - 251**

ప॥ మేలుకో నేస్తమా – శాశ్వతం కాదు జీవితం
యేసుని పిలుపును – త్రోసివేయకు
సమయం స్వల్పము – జాగు చేయకు

1. లోకాశలకు గురియై – కుములుచున్నావా (ఓ)
గమ్యం తెలియక – తిరుగులాడుచున్నావా
ఆ ప్రేమ గల యేసు నిను రక్షించును
రమ్ము ప్రియుడా యేసుని చెంతకు

2. పాపానికి జీతం మరణమని (ఓ)
దేవుని వాక్యం సెలవిచ్చుచున్నది
ఆ ప్రే..... రమ్ము.....

3. ఆ యేసు నాధుడు నీ కోసమే (ఓ)
కల్వరి గిరిలో బలియాగమాయెను
ఆ ప్రే.....రమ్ము.....

## పాట - 252

ప॥ బ్రతుకు బాటలో - నీ గమ్యమేమిటో
తెలుసుకో మానవా - మలచుకో బ్రతుకును
జీవిత పయనం - సాగుచున్నది
ఆయుషుకాలం - తరుగుచున్నది
నీ నావలో యేసు వుంటేచాలు
ఆయనే - నిన్ను నడిపించును
2. ప్రవచనాల కూర్పు - జరుగుచున్నది
క్రీస్తు రాకడ సమీపించుచున్నది
నీ నావలో యేసు వుంటే చాలు
ఆ యేసే - నిన్ను నడిపించును

## పాట - 253

ప॥ నీ రాజ్యం శాశ్వత రాజ్యం
పరిపాలన తరతరములు నిలుచును
అదే యేసు రాజ్యం - పరలోక రాజ్యం
నిత్యజీవం దొరుకును - అదే మోక్షమార్గం
1. ఆత్మ విషయమై - దీనులైన వారు
ధన్యులు ధన్యులు ధన్యులు
నీతి నిమిత్తం హింసింపబడువారు ధన్యులు ధన్యులు
పరలోక రాజ్యం వారిది - పరిశుద్ధ రాజ్యం వారిది
2. ఆకలి లేదు - దాహము లేదు
పరలోక మన్నాను - యేసు మనకు దయచేయును
దు:ఖములేదు - ఇక మరణము లేదు
నిత్య జీవాన్ని మనకు ఇచ్చును
ఇక చింత ఏల మానవా - ప్రభు యేసునే చేరుమా

## పాట - 254

ప॥ మన మధ్యనే ఉన్నది పరలోక రాజ్యం
మనమధ్యనే ఉన్నది దేవుని రాజ్యం
పాపము లేదు పరలోకంలో
వ్యాధులు బాధలు లేమి లేదు (అసలే లేవు)
నీ రాజ్యం మాకు వచ్చును గాక
నీ చిత్తం భువిపై జరుగును గాక
పరలోక రాజ్యాన్ని ఈ భూవిపై మేము
ఇప్పుడే అనుభవిస్తాము (2)
ఇక్కడే అనుభవిస్తాము

1. సిలువలో మన శాపం తొలగిపోయెను
ఆశీర్వాదముకు మనము వారసులం
దారిద్ర్యముతో లేదు మాకు సంబంధం
ఆత్మలో ఫలించి వర్ధిల్లెదము
అన్నిటిలో సౌఖ్యముగా మేముందుము
కృపా క్షేమములే మాకిక సొంతము (మా సొంతము)

2. ఆలుమగలు ఒకరికి ఒకరు త్యాగమూర్తులై
కలిసి జీవించుటయే పరలోక రాజ్యం
కలతలు లేవు మాకు కన్నీరు తెలియదు
సంతోషముతో మేము సాగిపోతాము
ఈ తరానికి మాదిరిగా మేముంటాము
పరలోక ప్రేమతో కలిసి జీవిస్తాం

## పాట - 255

ప॥ కాలము లేదిక – ఖాయము రాకడ
కనురెప్ప పాటులో వచ్చును
క్రీస్తేసుని రాకడ – కాలము లేదిక (2)

1. దేవుని వాక్యపు నెరవేర్పు దగ్గర పడెనని గ్రహియించు
దాగుట నీకు అసాధ్యము యేసుని చేరుము వేగమే ॥కాల॥
2. రక్షణ నీకు ఉన్నదా ? రయమున క్రీస్తు రానుండె
రమ్యమైన ఆ రాజ్యములో రారాజు క్రీస్తుతో నుందువు ॥కాల॥
3. పాపపు బ్రతుకును విడనాడి పరిశుద్ధాత్మను పొందెదవా
పావన యేసుని మార్గమున పయనించి చేరుము దేవుని॥కాల॥

**పాట - 256**

ప॥ కొనియాడెదను కృపగల దేవా
కీర్తింతు నీ కృపాతిశయమును
కృపతో రక్షించిన నా యేసయ్యా
సర్వ కృపానిధి స్తోత్రించెదను
అ.ప. : కృపా సత్య సంపూర్ణుడా – దయా దాక్షిణ్యపూర్ణుడా
కృపాక్షేమములే నా కిరీటం
నా ప్రభు యేసుని స్తుతియింతును
1. నా దోషములను క్షమించువాడవు
నా రోగములను కుదుర్చువాడవు
నా ప్రాణమును విమోచించి
మేలుతో నా హృదిని తృప్తి పరచిన ॥కృపా॥
2. నీ వాత్సల్యత సదా నిలుచునది
కరుణాకటాక్షం నాపై చూపునది
నీ భక్తులను విధేయులను
తరతరములకు దీవించెవాడవు ॥కృపా॥

**పాట - 257**

ప॥ మేఘాలపైన మన యేసు–త్వరలోనే మనకై వచ్చుచున్నడు
సిద్ధపడుమా ఉల్లసించుమా నీ ప్రియుని రాకకై

1. ఏ ఘడియో ఏ వేళయో తెలియదు మనకు
బుద్ధి కలిగిన కన్యకల వలె సిద్ధపడి యుండు
ఘూర శబ్దం మ్రోగగా ప్రభుని రాకడ వచ్చును
రెప్పపాటులో పరిశుద్దులు కొనిపోబడుదురు ప్రభువుతో
2. పాపం వలన వచ్చు జీతం మరణమేకాదా
దేవుని కృపయే క్రీస్తుయేసులో నిత్యజీవమే
వినుట వలన విశ్వాసం కలుగును సోదరా
దేవుని ఆజ్ఞకు లోబడితే పొందెదవు పరలోకం
3. స్తుతియు మహిమ ఘనత ప్రభావం యేసుకే చెల్లుగాక
తరతరములకు యుగయుగములకు యేసే మారని దైవం
నిత్యము ఆనందమే ప్రభువా నీతినుండుట
నూతన యెరూషలేమ్ చేరుకొనుటే నిరీక్షణ

## పాట - 258

ప॥ జై జై యేసయ్యా పూజ్యుడవు నీవయ్యా
ఈలోకానికొచ్చావయ్యా
సంతోషం తెచ్చావయ్యా – మాకు సంతోషం తెచ్చావయ్యా
1. కన్య గర్భమందు నీవు పుట్టావయ్యా
పరిశుద్ధునిగా నీవు మా కొరకు వచ్చావయ్యా
పశులపాకలో పశుల తొట్టెలో పసిబాలుడుగ – ఉన్నావయా
Happy Happy Christamas
Merry Merry Christamas
2. దివి నుండి దూత తెచ్చెను ఈ శుభవార్తను
నిశీధి రాత్రి యందు ఆ గొల్లలకు
లోక రక్షకుడు జన్మించెనని – సంతోషముతో ఆనందంతో
Happy Happy Christamas
Merry Merry Christamas

## పాట - 259

ప॥ ప్రతిక్షణం – ప్రతిదినం
నిన్నే స్మరియింతును నా యేసయ్యా
దినదినం – నిరంతరం
నీకై నిరీక్షింతు నా మెస్సయ్యా–నే బ్రతుకు
కాలమంతయు – కృపా క్షేమములు
నా వెంట నిలుచును – నీకే వందనయ్యా
మా దినములన్నియు – ఉత్సహించెదం
సంతోషించెదం–హల్లెలూయ

1. నా మెళుకువలో నీ ముఖదర్శనం అనుగ్రహించుము
నా ప్రార్ధనతో నీ సన్నిధిని సిద్దము చేసి వేచియుందును
నీ సన్నిధిలో ఎల్లప్పుడు పరిశుద్ధాత్మను అనుభవింతును
నీ కీర్తి ప్రభావ వర్ణను – దినమెల్ల నా స్వరము వివరించుము

2. ప్రతి సమయమున నీ వాక్యముతో
నా నడతను శుద్ధపరచుము
దివారాత్రము నీ ధర్మశాస్త్రమును
ధ్యానించుచు ఆనందిందెదను
నీదు ఆదరణ నా ప్రాణమునకు నెమ్మదిని కలుగజేయును
నీ కృపా దినమంతయు సమాధానము కలుగజేయును

## పాట - 260

ప॥ నీతి సత్యము బోధించువాడా–కృపా కనికరం చూపించువాడా
నీతికి ఆధారం నీవే దేవా–నీ వాక్యాసారాంశం సత్యమో ప్రభువా

1. అబ్రహాము నిన్ను నమ్మెను అది అతనికి నీతి ఆయెను
నిన్ను నమ్మిన వారందరూ నీతిమంతులుగా తీర్చబడెదరు
నీతి స్థాపనకై న్యాయ తీర్పు జరుగును
యదార్థ హృదయులు దానిననుసరించెదరు

2. నీతిమంతుల మార్గము యెహోవా అది నీకు తెలియును
దుష్టుల మార్గము నాశనమునకు నడుపును అది ఘోరమైనది
నీతిని ప్రేమించి దుర్నీతి ద్వేషించు
నీదు బాటలో నడుపుము యేసయ్యా

## పాట - 261

ప॥ నీవే నా దేవుడవు నీవే నా రాజువు
నీవే నా అధికారి నీవే నా ఉపకారి
నీవే నా ప్రాణం యేసూ నీవే నా గానం క్రీస్తు
నీవే నా సర్వం యేసూ నీలోనే ఆనందం క్రీస్తు
హల్లేలూయా హల్లెలూయా హల్లెలూయా

1. చంటి బిడ్డవలె నన్ను కంటికి రెప్పలా
కాయుచున్న మా తండ్రి కృతజ్ఞత స్తోత్రము
నీ ప్రేమ కరుణ నిత్యము నాపైనుంచుము
కడవరకూ నీ సాక్షిగా నన్ను నిలుపుము యేసయ్యా

2 నీ వాక్యమే నాకు జీవము మార్గము
నీ సన్నిధే నాకు శరణము అభయము
నీతి సమాధానం నిత్యము నాలో ఉంచును
నీ కీర్తి ప్రభావం ఈ లోకమంతటా వెదజల్లెన్

## పాట - 262

ప॥ నీ దయలో నేనున్న ఇంతకాలం
నీ కృపలో దాచినావు గతకాలం
నీ దయలేనిదే నేనేమౌదునో
నీ దయలేనిదే నేనేమౌదునో తెలియదయ్యా

1. తల్లి దండ్రులు చూపిస్తారు ఎనలేని ప్రేమను ఇలలో
చేయాలని ఆశిస్తారు అందనంత గొప్పవారిగా
నీ దయ ఉంటే వారు కాగలరు అధిపతులుగా
నీ దయ లేకపోతే యిలలో బ్రతుకుట జరుగునా

నీ సిలువన నీడలోనే నను దాచివుంచావనిఈ
నా శేష జీవితాన్నే నీతోనే గడపాలనీ

2. నేలరాలె నా ప్రాణాన్ని లేపి నన్ను నిలిపావు
అపవాది కోరలకు అంటకుండ దాచావు
నీ రెక్కల నీడలే నాకాశ్రయ దుర్గము
ఏ కీడు నా దరికి రాకుండా నీ కృపను తోడుంచుమా
నీ పాదాల చెంతనే నే పరవశించాలని
నా ఆయువున్నంత వరకు నీ ప్రేమ పొందాలని

**పాట - 263**

ప॥ మార్గమై యున్న యేసు – నీ మార్గములో నను నడుపు
జీవమై యున్న క్రీస్తు నీ జీవముతో నను నింపు
సత్యమా నాలో వసియించుమా – నీ రూపమును మార్చుమా

1. గమ్యం లేని ప్రయాణం– నీ నుండి చేసెను దూరం
నా జీవితములో పాపం – హరించి వేసెను జీవం
సత్య స్వరూప మా కనిపించవా
నేనిన్ను చూడగా కనులీయవా నీ చెంతకే చేర్చుమా....

2. అంతేలేని ఈ లోకం – పాపం శాపముకు మూలం
లోకం దానివైభోగం – గాఢాంధకారం విశాలం
జీవన దాయకా కృప చూపవా
నీ నిత్యజీవమే వరమీయవా – నీ కాంతిలో నిలుపవా

**పాట - 264**

ప॥ ఊహకు అందని కార్యముల్ ఊహించని రీతిలో
నాకై చేసిన దేవా
ఊహకు అందని వేళలో ఊహించని మేలులన్ నాకై చూపిన దేవా
ఉత్సహించి పాడెదన్ ఉల్లసించి చాటెదన్
నీదు నామ గీతము నాదు జీవితాంతము
కొనియాడెదన్ కీర్తించెదన్ స్తోత్రించెన్

1. కనబడవు మా కళ్లకు మరి వినబడవు మా చెవులకు
ఊహలకే అసలందవు ప్రభు నీ కార్యాలు
2. అడుగు వాటికంటెను ఊహించువాటికంటెను
అద్భుతాలు చేయగా వేరెవరికింత సాధ్యము
అసాధ్యమైనదేదీ నీకు లేనే లేదు
ఇల నీకు మించి నాకు దైవమెవరున్నారు
3. బండ నుండి నీళ్ళను ఉబికింపజేసినావుగా
ఎడారిలో జలధారను ప్రవహింపజేసి నావుగా
కానుపాపలాగ నన్ను కాచె దైవం నీవు
నడి సంద్రమైన నన్ను నడుపు తోడే నీవు...

## పాట - 265

ప॥ నీలో నిలవాలని నీతో నడవాలని
నీకై బ్రతకాలని నీ ప్రేమే పొందాలని
నీలో నిలుచువారికి నిరతరం ఆనందమే
1. నీ ప్రేమయందు నిలువారికై నిత్యజీవము తెచ్చావు
నీ వారసత్వము నిచ్చుటకు స్వరక్తమిచ్చెననుకొన్నావు
హల్లెలూయ యేసు
2. నీ నామములో ఏమడిగిననూ ఇచ్చెదనని నాతో అన్నావు
నీలాంటి దైవం లేనే లేదన ఋజువు చేసినదేవుడవు
3. నీ ఆజ్ఞలను గైకొనువారికై స్నేహబంధమే తెచ్చావు
చిరకాలము నీ సన్నిధిలో చిరునవ్వునే నాకు ఇచ్చావు...

## పాట - 266

ప॥ ఎదలో మెదిలే అది నీ రూపమో
కనులే మెరిసే అది అపురూపమో
నా మందిలో నా ఎదలో నిలిచియుండనీ
నా గుండె గుడిలో తరగని చెరగని స్వామిగ నీవే
నిలిచి పొమ్మని...

1. మెల్లని చల్లని స్వరము నీదని
సృష్టినే మలచిన మాట నీదని
నా కృప చాలనే మాట నీదని
శక్తితో నింపిన స్వరము నీదని
లాజరూ లేచిరా అన్న మాటే అది
ఊపిరి పోసినా నోట మాటే అది

2. కరుణతో నిండిన కనులు నీవని
నే పిండమై యుండగా చూచే నీ కనులని
రేపటి దినమునే చూచినానని
కను సైగతో కలతనే కూల్చినావని
అడవిలో నే ఉన్న దావీదును చూచిన
కనులే నీవని నిన్ను నే పొగడనీ

## పాట - 267

ప॥ నా తుది శ్వాస వరకూ యెహోవా నిన్నే కీర్తించెదన్
నీ ఆశ్చర్య క్రియలను గూర్చి నేను పాడెదన్
ఆహా... ఆహాహా హల్లెలూయా...

1. శత్రు సమూహము నను తరిమినా
మరణ ఉరులు నన్ను బంధించినా...
ఇహలోక ఆశలే నన్ను వెంటాడినా
అవమాన భారమే నన్ను వేధించినా
నీ ఘన క్రియలను వర్ణించెదన్
నీ సాక్షిగా నేను జీవించెదన్ (యేసు)

2. అలలకు నీవే ఆజ్ఞాపించి
ఆరిన నేలగ చేసి నడిపావుగా
మధురమైన మన్నాను పంపి మా ఆకలినే తీర్చావిలగా
మార్గమును విశాలపరచి
మాకు తోడు నీడ నీవేనయ్యా ॥ఆహా...॥

## పాట - 268

ప॥ ఏ పాట పాడను ఏ మాట చెప్పను
ఏ పదము చాలును ఏ భాష చాలును
ఏ విధము చాటను నా హృదయనాధుడే
నీ ప్రేమను చాటను నా ప్రేమ పూర్ణుడా
ప్రియుడా యేసయ్యా ప్రేమ రూపి నీవయ్యా

1. నిన్నెంగానో బాధించినా
నిను వీడి దూరంగా నే పోయినా
నేనెంతగానో చెలిపోయినా
నను వీడలేదే విలువైన ప్రేమ
వివరించనా తరమౌనా
దేవా నా ప్రియ దేవా నీ దరి చేరి
స్తుతులను తెలుపు
నీకై నన్నెల నిలిపి లోకములో నీ ప్రేమను తెలుప
నాపై నీవే చూపిన కృపలన్ని తలచి

2. ఎత్తైన కొండకు ఎక్కించను
వింతైన ప్రేమను చూపించను
మెండైన దీవెన నాకీయను
నా చెంత చేరిన నీ ప్రేమను
వివరించ నా తరమౌనా
రాజా యేసు రాజా నిన్నే కొలువ మహిమను తెలుప
నాపై నీ దయ చూపి లోకములో నీ ప్రేమను తెలుప
నాపై నీవే చూపిన కృపలన్ని తలచి